
మళ్ళీ మళ్ళీ తిరిగి చూస్తారు జనం
సూపర్ రిన్ తో తళతళలాడే
ఆ తెల్లదనం
SUPER
RIN
STRIKES WHITER
సూపర్ రిన్ తో తళతళలాడే తెలుపు
మరే ఇతర డిటర్జంట్ బిళ్ళ లేదా బార్ కంటే తెలుపు.
హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

ముఖచిత్రం

31 మే, 6 జూన్ జయసుధ ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్ర సచిత్ర వారపత్రిక అందాలను వెదజల్లింది

జిట్టా రమణమోహన్, కడప

* * *

మా అభిమాన నటీనటులు 'సుమన్, భానుప్రియ ముఖచిత్రం చాలా అందంగా ఉన్నది

అర్వపల్లి ఆంజనేయులు, ఖమ్మం

* * *

నవ్వులరాణి, నవరస నటనామణి సుహాసిని ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక నయనానందకరంగా ఉన్నది

కుమార్ గంటా ఉమాశంకర్ రెడ్డి, బరంపురం


కథలు

"ముఖచిత్రం హిందీ నటి –మినాక్షి శేషాద్రితో వెలువడిన సంచికలో 'గోరంత పొరపాటు' చాలా బాగుంది

టి వి మురళి, ఖరగ్‌పూర్

* * *

12–18 ఏప్రిల్ 85 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురింపబడ్డ ముచ్చటైన మూడు కథలూ చదివి ముగ్ధులమయ్యేము వాటిలో మమ్ముల నమితముగా ఆకర్షించినది కమలగారి 'బాధ్యత' మధ్యతరగతి కుటుంబంలోని మిట్టపల్లాలను భూతద్దములో ప్రదర్శించేరు రచయిత్రి రామం భార్య ,సుశీల పాత్ర చిత్రణ గొప్పగా వుంది' ఒక



జీవిని ,సుఖపెట్టగల స్థోమత వున్నప్పుడే జన్మనియ్యాల జన్మనిచ్చిన జీవిని అష్టకష్టాల పాలు చేసి బాధ్యతల బరువులను మోపి నిర్వీర్యున్ని చేసే హక్కు ఎవ్వరికీ లేదు' అని చాటి చెప్పిన కథ ఇది కథలో కొత్తదనం లేదు. కాని రచన సరళముగా వుంది మూఢనమ్మకాలను కాదంటూనే వాటినే ప్రోత్సహించడం కొంచం వింతగా వుంది ముందు చూపులేక అధిక సంతానాన్ని కన్న వారికి చెంపపెట్టులా వుంది

సినీజీవుల జీవితాలలోని సాధకబాధకాలకు 'దర్పణం' రమ్యకథ నిర్మాత వైకుంఠం వంటి స్వార్థపరులకు గుణపాఠం చెప్పిన 'రమ్యకథ' రమ్యముగా వుంది

ప్రతాప రవిశంకర్ గారి 'కృతజ్ఞత' కథ బాగుంది కాని కథకు తీసికున్న ఇతివృత్తం పాతదే

స్వరాజ్యలక్ష్మి, ఆనందగజపతిరావు, బడ్డుమానింగి ☐

గమనిక

10-16 మే, 85 సంచికలోని 21వ పేజీలో బయోగ్యాస్ పరిచయం' వ్యాసంలో వేసిన పనిచేస్తున్న ఖాదీ నమోనా ప్లాంటు ఫోటో పొరపాటున తలకిందులుగా పడింది పాఠకులు గమనించ కోరుతున్నాము

–సం

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు

దేశోద్ధారక కాశీనాధుని

నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం 1908

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు

(1938-1972)

శుక్రవారం 5-11 జూలై, 1985

శ్రీ క్రోధన నామ సం ఆషాడ బ తదియ

సంపుటము 77 : సంచిక 44

సంపాదకుడు

శివలెంక రాధాకృష్ణ

విడి ప్రతి వెల	రు. 2-00
ఆరు మాసాల చందా	రు 55-90
పోస్టులో ఏడాది చందా	రు. 111-80

ఆంధ్రపత్రిక కార్యాలయము,

గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం .

నటి జయప్రద

(ఫోటో కాజాస్)

కథలు .

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :

పై వారమే ప్రారంభం !

సరికొత్త శీర్షిక

"నాకు నచ్చిన నా కార్టూన్"

ప్రముఖ కార్టూనిస్టులు తాము ఇంతవరకూ వేసిన కార్టూన్‌లలో తమకి బాగా నచ్చిన కార్టూన్‌ని ఈ శీర్షిక కింద ప్రతివారం పాఠకులకి అందజేస్తారు. తమకి ఆ కార్టూన్ అంత బాగా ఎందుకు నచ్చిందో వారు వివరిస్తారు.

నచ్చిన కార్టూన్, కార్టూనిస్టు వివరణ, ఫోటోలతో సహా ప్రచురింపబడే ఈ సరికొత్త శీర్షిక పైవారంనించీ పాఠకులకి ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది.

–సం

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

1985 దీపావళి కథల పోటీ

మొత్తం బహుమతులు రు. 6,600/-

ఎప్పటిమాదిరే ఈ సంవత్సరం కూడా దీపావళికి కథల పోటీ నిర్వహిస్తున్నాము గత సంవత్సరంలాగే ఈసారి కూడా సంపాదకుని ఎన్నికలో ఉత్తమంగా వచ్చిన ఆరు కథలని ఆంధ్ర సచిత్ర వార పత్రిక దీపావళి సంచికలోనూ, ఆ తర్వాతి సంచికలోనూ ప్రచురిస్తాము అటు తరువాత ఆ కథలపై పాఠకుల బాలట్ నిర్వహిస్తాము

ముగింపు తేది : 24 ఆగస్టు 1985

పోటీలో ఎన్నికైన ఆరు కథలకు ఒకొక్క దానికీ రు 650 – చొప్పున బహుమతి లభిస్తుంది ఆ తరువాత పాఠకుల బాలట్‌లో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో వచ్చిన కథలకి వరుసగా రు 700/-, రు 600/-, రు 500/-లు వంతున అదనపు బహుమతులు అందజేస్తాము మిగతా మూడు కథలకీ ఒక్కొక్క దానికీ రు 300/-లు చొప్పున ప్రత్యేక బహుమతిగా ఇస్తాము

నిబంధనలు

1 కథా వస్తువు తెలుగువారి సామాజిక జీవితానికి సంబంధించినదై ఉండాలి

2 కథ పన్నెండు అరఠావులకి మించి ఉండరాదు (అరఠావు అంటే ఎక్సర్‌సైజు పుస్తకం పేజీకి రెట్టింపు) కాగితానికి ఒక వైపే సిరాతో లేదా బాల్‌పెన్‌తో రాయాలి కథ వ్రాతప్రతిపైన 1985 దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి

3 అనువాదాలు, అనుసరణలు, కాపీ కథలు పంపరాదు గతంలో ప్రచురింపబడిన, రేడియోలో ప్రసారం అయిన కథలని, ఇతర పత్రికల పరిశీలనలో ఉన్న వాటిని పంపకూడదు ఈ మేరకి తమ కథల వ్రాత ప్రతులతో పాటు రచయిత(త్రు)లు హామీ రాసి సంతకం చేసి పంపాలి హామీ పత్రంలేని రచనలు పరిశీలింపబడవు

4 రచయిత(త్రు)లు కలం పేరు వాడినా తమ అసలు పేరు, పూర్తి చిరునామా స్పష్టంగా రాయాలి

5 సంపాదకుని ఎన్నికలో బహుమతి పొందిన ఆరు కథలని ఆయా రచయిత(త్రు)ల పేర్లు లేకుండా ప్రచురిస్తాము బాలట్ ఫలితాలతో పాటు వారి పరిచయాలు ఫోటోలతో సహా తరువాత ప్రచురిస్తాము

6 పోటీలో గెలుపొందిన కథా రచయిత(త్రు)లు తమ ఫోటో, జీవిత విశేషాల ప్రచురణకి అంగీకరించాల్సి ఉంటుంది

7 రచనలపై వచ్చే ఎటువంటి పేచీలకైనా ఆయా రచయిత(త్రు)లే బాధ్యత వహించవలసి ఉంటుంది

8 పోటీకి పంపే కథలు 24 ఆగస్టు 1985 నాటికి కాని, ఆలోగా కానీ మా కార్యాలయానికి చేరాలి ఆ తేదీ తరువాత అందిన కథలని సాధారణ ప్రచురణకి వీలు వెంబడి పరిశీలించడం జరుగుతుంది

9 పోటీకి పంపిన కథలని ఎటువంటి పరిస్థితులలోనూ తిప్పి పంపడం జరగదు కాబట్టి రచయిత(త్రు)లు వాటితో పాటు తగినన్ని తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామా కల కవర్లని జత పరచి పంపనవసరంలేదు

10 పోటీలో బహుమతి పొందని కథలలో కొన్నిటిని సాధారణ ప్రచురణకి స్వీకరించి వీలు వెంబడి వాటిని ప్రచురించడం జరుగుతుంది ఆ విషయాన్ని ఉత్తరాల ద్వారా ఆయా రచయిత(త్రు)లకి తెలియజేస్తాము

11 పోటీకి పంపే కథలని సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వార పత్రిక, గాంధీనగరం, విజయవాడ-520 003 అన్న చిరునామాకి పంపాలి వ్యక్తుల పేర పంపరాదు కవరు పైభాగంలో '1985 దీపావళి కథల పోటీకి అని స్పష్టంగా రాయాలి

రచయిత(త్రు)లందరూ ఉత్సాహంగా ఈ పోటీలో పాల్గొని దీనిని జయప్రదం చేయగలరని ఆశిస్తున్నాము

–సంపాదకుడు

గణన యంత్రాలు సమస్యలని పరిష్కరించవు!

కంప్యూటర్లపై ఇంత మోజు ఎందుకో నాకు అర్థం కావడం లేదు ఈ గణన యంత్రాలు కూడా మిగతా యంత్రాల లాంటివే గత 40 ఏళ్ల నించీ మనం విపరీతంగా ఉపయోగిస్తున్న మిగిలిన యంత్రాలు తీర్చలేనటువంటి సమస్యలని కంప్యూటర్‌లు పరిష్కరించగలవని నేను భావించడం లేదు గణన యంత్రాలు సచివాలయంలోని బాబులందరి కన్నా వేగంగా కూడికలు, తీసివేతలు, హెచ్చవేతలు, భాగహారాలు చెయ్యగలవేమో కానీ అవి మనకి ఉన్న సమస్యలతో పోలిస్తే అత్యల్పమైనటువంటివి మనకి సంపదని ఎలా సృష్టించాలో తెలుసు, ఆ సంపదని సృష్టించడానికి యంత్రాలని ఎలా ఉపయోగించాలో కూడా మనకి బాగా తెలుసు, కానీ దానిని సక్రమంగా ఎలా పంపిణీ చెయ్యాలో మాత్రం మనకి తెలియదు అందుకే అది ఏ కొందరి చేతులలోనో, ఏ కొన్ని ప్రదేశాలలోనో పేరుకుపోతున్నది నాకు తెలిసినంతవరకు అది సరైన వ్యక్తుల చేతికి, అవసరమైన ప్రదేశాలలోకి వెళ్లడంలేదు మనం కష్టాలపాలు కావడానికి అదే కారణం

శివసేననే తీసుకోండి బాలాసాహెబ్ ఠాకరేని విమర్శించడం, ఆయన అనుచరులని నిందించడం కొన్ని వర్గాలకి ఇప్పుడొక ఫాషన్‌గా తయారైంది కానీ ఆయన చెప్పదలుచుకున్న దేమిటో గమనించండి బొంబాయి నగరం స్వాతంత్ర్యానికి ముందు ఒక మహారాష్ట్ర నగరం, ఆ నగరంలో సాధారణంగా అంతా మరాఠీ బాషే మాట్లాడేవారని ఆయన అంటున్నారు మరాఠీ బాష మాట్లాడే వారికి తగినంత చొరవ, ఉత్సాహం లేదని, వారు కష్టపడి పని చేయరన్న సాకుతో వెనక్కి నెట్టివేసి మురళీదేవ్‌రా వంటి సంపన్నులు ఆ నగరాన్ని చేజిక్కించుకున్నారు ఠాకరే దీన్ని తప్పంటున్నారు సూక్ష్మంగా చెప్పాలంటే బ్రిటిష్‌వారు బలవంతంగా మనదేశాన్ని ఆక్రమించడానికి చెప్పిన కారణం లాంటిదే ఇది కూడా భారతీయులు, అంటే హిందువులు తగినంత చొరవ, ఉత్సాహం లేని బద్ధకస్తులని బ్రిటిష్‌వారు అన్నారు బద్ధకస్తులకి ఈ ప్రపంచంలో ఎక్కడా స్థానం లేదన్న భావం దీనిలో ఇమిడి ఉంది మురళీదేవ్‌రా వంటి వారు చెపుతున్నది కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు ఆ నగరం దానిని కొనగల స్తోమత ఉన్నవారికే చెందుతుందని ఆయన, ఆయన మద్దతుదారులు అంటున్నారు డబ్బు లేనివారు, పని చేయని మిగతా వారు ఆ నగరాన్ని వదిలి వెళ్లాలని చెబుతున్నారు బ్రిటిష్ వారిది పొరపాటే అయిన పక్షంలో మురళీదేవ్‌రా లాంటి కాంగ్రెసు వారిది కూడా పొరపాటే అవుతుంది బ్రిటిష్‌వారు మన దృష్టిలో విదేశీయులు కావచ్చు కానీ మురళీదేవ్‌రా వంటి వారు ఠాకరే లాంటి వారి దృష్టిలో అలాంటి వారే ఈ వాదం అంత తేలిక అయినది కాదు కానీ ఠాకరే చెప్పిన ఒక అంశాన్ని గమనించాల్సి ఉంది

మహారాష్ట్రులు బద్ధకస్తులు, తగినంత చొరవ, ఉత్సాహం లేనివారు అయితే దాని విషయం వారే చూసుకోవాల్సి ఉంటుంది నాకు తెలిసినంతవరకూ వారు బద్ధకస్తులని నేను అనుకోవడం లేదు దేవ్‌రా వంటి వారి దృష్టిలో డబ్బుకి ఉన్న ప్రాధాన్యత వారికి లేదు ఒక్కొక్కరి మనస్తత్వాన్ని బట్టి వారు డబ్బుకి ఇచ్చే విలువ, ప్రాధాన్యత మారుతూ ఉంటుంది అందరికీ డబ్బే ప్రధానం కాదు కాబట్టి అలాంటి వాటిని నిర్ణయించేటప్పుడు డబ్బునే ప్రమాణంగా తీసుకోకూడదు పేదలపై ధనికుల దురాక్రమణే సామ్రాజ్య వాదానికి ప్రదమ సోపానం అవుతుంది స్థానికులని–బొంబాయిలో మహారాష్ట్రులని, బెంగాలీలని కలకత్తాలో తొలగించడం అన్నది భారతదేశంలో బ్రిటిష్‌వారు ప్రయత్నించిన సంస్కృతిని తక్కువ చెయ్యడం లాంటి ప్రమాదకరమైన పని దానిని మనం పూర్తిగా ఆపగలగడమో, లేదా ఒక పరిమితిని నిర్ణయించడమో చేయకపోతే ఈ దేశం [illegible]గానే కష్టాల పాలవక తప్పదు

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి

భారతదేశంలో ఎన్నో ఉపసంస్కృతులు ఉన్నాయి దాదాపు అవన్నీ జాతీయ స్థాయిలో తమ ప్రభావాన్ని చూపగలిగేటంత పెద్దవి ఇంగ్లీషు వారు ఎంత మంది ఉన్నారో అందరు మహారాష్ట్రులు, డచ్చి, స్వీడిష్ జాతి వారి కంటే రెండు లేదా మూడు రెట్లు సిక్కులు ఉన్నారు ఆ ఉపసంస్కృతి జాగృతం అయి, జాతీయత వృద్ధి చెందటానికి వ్యతిరేక దిశలో పయనించడానికి కారణం దానిని నిర్లక్ష్యం చేసి అనాదరణకి గురి చేయడమే అలాంటి నిర్లక్ష్యపూరితమైన అనాదరణే శివాజీని తన స్వంత సామ్రాజ్యాన్ని స్థాపించుకోడానికి పురికొల్పింది రాజీవ్‌గాంధీ దుందుడుకుతనంగా వ్యవహరించి వసంత రావ్‌పాటిల్‌ని ఢిల్లీ రప్పించి కనీసం ఇంటర్‌వ్యూ అయినా ఇవ్వకుండా ఆయనని బర్తరఫ్ చెయ్యడం క్షమార్హం కాని విషయం అలాంటివే అటువంటి పరిణామాలకి దారి తీయవచ్చు మహారాష్ట్ర వంటి రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన వ్యక్తికి రెండు రోజులున్నా తనని కలుసుకోడానికి అవకాశం ఇవ్వనంత తీరిక లేకుండా ఉన్నారా ఆయన? శ్రీకాంత్‌శర్మ లాంటి వారు అది పార్టీ అంతర్గత విషయం అని కొట్టిపారేయడానికి ప్రయత్నం చెయ్యవచ్చు కానీ అదికాదు వసంతరావ్ దాదాపాటిల్ కాంగ్రెసు వాడే కావచ్చు కానీ ఆయన తమ రాష్ట్రానికి అధినేత కూడా తమ స్వంత పార్టీకి చెందిన పెద్దలనే ప్రధానమంత్రి ఈ విధంగా అవమానిస్తుంటే ఇక ఆయన తమ వద్ద

మంత్రులుగా ఉన్న వి ఎ ఎంగ్‌లు, నరసింహారావులు, బూటాసింగ్‌లు వీరల్‌గాడ్గిల్‌లని సమావేశాలకి ఎలిచి వసంతరావ్‌దాదా పాటిల్ ముఖానే తలుపు మూసినట్లుగానే ప్రవర్తిస్తారని ఎవరికైనా అనిపిస్తుంది వసంతరావ్‌దాదా పట్ల రాజీవ్‌గాంధీ వ్యవహరించిన తీరుకీ, రాకరేల పట్ల మురళీదేవ్‌రా మొదలైన వారు ప్రదర్శించిన ధోరణికీ తేడా ఏమీ లేదు రాకరేలు ఎదురు తిరిగి దేవ్‌రాలని తిప్పి కొట్టినట్లే ఏదో ఒక రోజున రాజీవ్‌గాంధీ పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ టి ఆర్ చేతిలో తిన్నట్లే దెబ్బతింటే ఆశ్చర్యం ఏమీ లేదు

ఇంతకీ నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే, ఉపసంస్కృతులకి సంబంధించినంతవరకు రాజకీయ అంచనాలన్నిటిలోనూ తగినంత ప్రతిపత్తి ఇవ్వకపోతే మనం ఒకరికొకరం విరోధులమవుతాము బింద్రన్‌వాలె చెప్పింది కూడా అదే సిక్కులకి తగినంత గౌరవం లభించడం లేదని, వారి పట్ల విచక్షణ చూపుతున్నారని ఆయన అన్నది పొరపాటే కావచ్చు ఇక్కడ ఇంకెవరికీ సిక్కుల కన్నా ఎక్కువ సౌకర్యాలని కల్పించలేదు అయినా, భింద్రన్‌వాలె అనుచరులు అలా భావించలేదు జాతీయతకీ, ఉపసంస్కృతికి మధ్యగల సన్నని రేఖ ఎప్పుడు పైకి వచ్చి ఖలిస్తాన్‌ని అడుగుతుందో మనకి తెలియనంతగా ఉంటుంది వందలాది సంవత్సరాలు కలిసి పని చేసిన స్కాట్‌లు, వెల్ష్‌లు ఇటీవలి దాకా తమకి స్వయం నిర్ణయాధికారం ఉండాలని, అంటే ఇంగ్లీషు వారి నించి స్వేచ్ఛ కావాలని అన్నారు ప్రజాభిప్రాయ సేకరణ వారికి అనుకూలంగా ఉండి ఉంటే అది లభించి ఉండేది కేంద్రంలో దుందుడుకు కుర్రకారు ఉన్నప్పుడు ఒక రాష్ట్రం ప్రజాభిప్రాయ సేకరణని కోరితే ఏమవుతుంది? బహుశ మనం ఆ రాష్ట్రానికి సైన్యాన్ని పంపిస్తాము కానీ అలా ఎంత కాలం?

ఆర్థికాభివృద్ధి ఫలితంగా దేశం యావత్తూ మధనానికి గురవుతున్న దశలో ఉన్న ఇటువంటి పరిస్థితిలో స్థిరమైన, తెలివైన వ్యక్తి అధికారంలో ఉండి అంతర్గతంగా ఉండే వత్తిడులు పైకి తేలకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది కానీ మనకి కొద్దిపాటి వ్యక్తులే ముఖ్యమైన స్థానాలలో ఉన్నారు చరిత్ర తెలియని కొత్తవారు, రాబోయే ఎన్నికలకి మించి దూరం ఆలోచించలేనివారు అధికారంలో ఉన్నారు అలాంటి వారికి కంప్యూటర్లు తమాషాగానే ఉంటాయి, ఇందిరాగాంధీకి గరీబీ హటావో లాగా దేశాన్ని సమైక్యంగా ఉంచడానికి మనకి కంప్యూటర్లు మాత్రమే సరిపోవు వాస్తవానికి ఎక్కువ కంప్యూటర్లు, ఉన్నత సాంకేతిక పరిజ్ఞానం అనేవి వినాశనాన్ని త్వరితం చేస్తాయి □

సీరియల్

సుశ్రుత నర్సింగ్ హోమ్

డాక్టర్ కె. రవీంద్రబాబు

(గత సంచిక తరువాయి)

ముప్పై నాలుగో నంబరు గదిలో వున్న రోగికి బాగుండకపోతే చూచివస్తూ అప్రయత్నంగా వాచి వంక చూసుకున్నాడు డాక్టర్ రవి నాలుగయింది! రెండింటివరకు రాసుకుంటూ కూర్చున్నాడు కాసేపు పడుకున్నాడో లేదో ముప్పై నాలుగో నంబరు రూములో పేషెంట్‌కు బాగా లేదని ఫోను వచ్చింది బద్ధకంగా లేచి వచ్చాడు పేషెంటుకు ఏమి ఇంజక్షన్లు చేయాలో నర్సుకు చెప్పి వస్తూ ముప్పై ఆరో నంబరు దగ్గర ఆగాడు

కంట్లు నులుముకు మరీ చూసాడు ఏమిటి ఇందు ఇక్కడ యీ గదిలో మంచం మీద తల ఆన్చి పడుకుని నిద్రపోతుంది? రెండడుగులు వేసి మంచం దగ్గరకు వెళ్ళాడు రవి

సందేహం లేదు! ఇందునే! ఇందు చేయి చంద్రహాస్ చేతిలో చిక్కుకుని వుంది ఇద్దరూ గాఢ నిద్రలో వున్నారు!

ఈమె ఎవరో రాత్రి పొద్దుపోయాక వచ్చింది! రాత్రంతా పేషెంటు యీమెతో కబుర్లు చెబుతూనే వున్నాడు మధ్యలో ఒకసారి నేను వచ్చి మందలించి వెళ్ళాను ఎపాలెజిటిక్‌గా అంది నర్సు

మాట్లాడకుండా తిరిగి ఇంటికి వెళ్ళాడు రవి మంచం మీద పడుకున్నాడే గాని ఇక ఆ తర్వాత నిద్ర పట్టలేదతనికి

ఇందు అతని రూమ్‌లో ఎందుకున్నది? రాత్రి మేడమీద గదిలో పడుకోమని చెప్పి వెళ్ళాక ఇలా అర్థాంతరంగా హాస్పటల్‌కు ఎందుకు వెళ్ళింది? అతనామెకు బంధువేమో? సమాధానం తెలియని ప్రశ్నల పరంపరతో అతని మనసు వేడెక్కిపోయింది వాచివంక చూచుకున్నాడు ఆరు గంట లయింది! అరె అప్పుడే తెల్లవారిందే అనుకుంటూ మంచం మీద నుండి లేచాడు

సావిత్రమ్మగారూ! బాత్రూమ్‌లో యీ తడిబట్ట లెవరియ్యండీ పని మనిషి అమ్మమ్మను అడుగుతుంటే–

అవా! ఎవరో పేషెంటు తాలూకు మనిషివి అమ్మమ్మ సమాధానానికి రవి మనసు గిలగిల లాడింది

ఇందు పేషెంటు తాలూకు మనిషని అంటూంది అమ్మమ్మ! ఆ మాట వింటానికేఎంతో బాధగా వుంది!

కొంత మంది కొద్దికాలం పరిచయంతోనే ఎంతో దగ్గరవుతారు! ఇందు తనూ రెండు రోజులు హైద్రాబాద్‌లో గడిపిన కాలం నిజంగా అమూల్యమైనది అప్పుడు ప్రతిక్షణం తన మనసు సంతోషంతో గంతులు వేసింది

చదువు, సంస్కారం, అభిరుచి, అందం, ఆకర్షణ అన్నీ వున్న ఇందు తన మనసును ఎంతో ఆకట్టుకున్నది! ఇంతవరకు తన జీవితంలో అటువంటి అమ్మాయి తారస పడలేదు పైగా ఇందు మంచి రచయిత్రి ఆమె రచనలు తాను కొంత కాలంగా చదువుతున్నాడు! రాత్రి తన యింటి దగ్గర రిక్షా దిగుతుంటే క్షణకాలం తన మనసు పరవశంతో పరవళ్ళు తొక్కింది! కాని తెల్లవారు జామున పేషెంటును చూడటానికి నర్సింగ్‌హోమ్‌కు వెళ్ళినప్పుడు ఇందు ముప్పై ఆరో నంబరు గదిలో పేషెంట్ మంచంపై తల ఆనించి పడుకుని వుండటం చూచిన దగ్గర నుండి మనసులో ఏదో ఆరాటం బయల్దేరింది! అమ్మమ్మ ఇందు గూర్చి పని మనిషితో పేషెంటు తాలూకు మనిషి అంటం విన్న దగ్గర్నుంచి ఆ ఆరాటం ఎక్కువయింది

కాఫీ తీసుకువచ్చిన గీత అంకుల్! ఇందుగారికి తెలిసిన వాళ్ళెవరో నర్సింగ్‌హోమ్‌లో వున్నారట! రాత్రి వెళ్ళారు నీకు చెప్పమని అన్నారు! అంది

అప్పటికిగాని రవి మనసు కొంత కుదుటబడలేదు ఇంతలో ఇందు వచ్చింది నలిగిన దుస్తులు, ముఖం పీక్కుపోయి వుంది

సారీ డాక్టర్ రవీ! నేను నిన్న రాత్రి మీకు చెప్పి వుండవలసింది ఆస్పత్రికి

జరిగిన కథ–2 . రచయిత, సర్జన్ అయిన రవితో రచయిత్రి, లెక్చరర్ అయిన ఇందువదనకు హైదరాబాదులో పరిచయం అయ్యింది విజయవాడలో తన ఇంటికి వచ్చిన ఇందూకి చంద్రహాస్ నుంచి వచ్చిన ఉత్తరం సాక్షాత్కరించింది తనకి కడుపు నెప్పి ఎక్కువగా ఉందని, అందు మూలంగా గుంటూరులోని రవి గారి శుశ్రుతా నర్సింగ్ హోమ్‌లో చేరానని రాసాడు ఇందుకి చంద్ర మొదట తనని ఎలా అల్లరి పెట్టిందీ, తుదకు ఏ విధంగా ఆప్త మిత్రుడైనది గుర్తుకు వస్తుంది చంద్రను చూడటానికి గుంటూరు వస్తుంది ఇందువదన రవి ఇంట్లో దిగుతుంది అక్కడి నుండి ఆ రాత్రే చంద్రను చూడను నర్సింగ్‌హోమ్ వెళుతుంది చంద్ర ఆమెను చూసి ధైర్యం తెచ్చుకుంటాడు



తీసుకు వెళ్ళమంటె చెవిటి రిక్షావాడు మీ యింటికి తీసుకు వచ్చాడు' అంటూ చంద్ర విషయమూ, చంద్రతో తన స్నేహం ఆత్మీయత గూర్చి చెప్పింది ఇందు

అతనలా వుత్తరం వ్రాయగానే నా మనసు ద్రవించి పోయింది' వెంటనే ప్రిన్సిపాల్ గారిని పర్మిషన్ అడిగి వచ్చాను అంది

అలాగా' ఇన్నాళ్ళు అతన్ని వాళ్ళ కంపెనీలో పనిచేసే కో వర్కర్లు చూస్తూ వచ్చారు తగని బయస్తుడు ఆపరేషన్ చేస్తానంటే ఒప్పుకోలేదో పట్నాన' అదృష్టవశాత్తూ రక్తం ఎక్కించి సిమిటడిన్ అనే మందు వాడాక రక్తస్రావం తగ్గింది మిల్క్ డ్రిప్ ఎక్కించి అల్సర్ మానాక ఆపరేషన్ చేస్తే బాగుంటుంది అన్నాడు రవి

చంద్రకు బాగయినదాకా అతన్ని కనిపెట్టుకుని రూమ్‌లోనే వుంటాను మీ ఆతిథ్యం స్వీకరించలేక పోయినందుకు మన్నించండి ఇప్పుడు నేను మీ యింట్లో వుండటం బాధ్యంగా వుండదు

అలాగే ఇందూ' చంద్ర రూమ్‌లోనే వుండు కాని ఇక్కడ వున్నన్ని రోజులూ భోజనానికి మాత్రం మా యింటికి రావాలి' మీకు వీలయినప్పుడు వస్తే సాహిత్యపరమైన విషయాలు మనం చర్చించుకోటానికి వీలవుతుంది

అలాగేనన్నట్లు తలూపింది ఇందు ఆమె స్నానం చేసి వచ్చేసరికి గీత టిఫిన్ కాఫీ పట్టుకు వెళ్ళింది గదిలోకి అవి తీసుకుని సూట్‌కేస్ సర్దుకుని బయటకు వస్తున్న ఇందును–

"**అదేంటమ్మా**' ఆడపిల్లవు ఒంటరిగా ఆస్పత్రిలో ఎలా వుంటావు? ఇక్కడ **వున్నన్నాళ్ళు** మా యింట్లో వుండాల్సిందే' అవసరమైనప్పుడు ఆస్పత్రికి వెళ్ళి ఆ **రో**గి సంగతి చూచి వస్తుండువు గాని అంటూ ఆమె చేతిలో సూట్‌కేస్ లాక్కుంది సావిత్రమ్మ

ఇందు రవితో చెప్పిన మాటలన్నీ విన్నదామె ఆమె వచ్చింది తన మనవడి కోసం కాదనీ ఎవరో ఆస్పత్రిలో రోగిని చూడటానికని తెలియగానే ఆమె మనసు కుదుటపడింది ఎప్పుడైతే ఆమె మనసులో ఇందు గురించిన అనుమానం తొలగి పోయిందో అప్పుడామెకు ఇంటికి వచ్చిన ఆడపిల్లను మర్యాదగా చూడాలని అనిపించింది' అమ్మమ్మ మాటలకు రవి సంతోషపడ్డాడు అమ్మమ్మ మాట పెళుసు మనసు వెన్న అనుకోసాగాడతను

అవును ఇందూ' ఈ యింట్లో అమ్మమ్మ మాటకు తిరుగు లేదు అంటూ వంతపాడాడు

చేసేదేమీలేక చిరునవ్వుతో అలాగే నండీ అంటూ సమాధానం ఇచ్చింది ఇందు

శుశ్రుత నర్సింగ్ హోమ్

ఇందు సూట్‌కేస్ తీసి లోపలపెట్టి వచ్చింది గీత చంద్ర దగ్గరకు వెళ్ళి అతని కేమైనా కావాలేమో చూచి వస్తాను అంటూ నర్సింగ్‌హోమ్‌కు బయల్దేరింది ఇందు

నర్సింగ్‌హోమ్‌కు వెళ్ళే టైమ్ అయింది' నేనూ వస్తున్నా' అంటూ బయల్దేరి వచ్చాడు రవి మనసుల్లో కలిగిన అనుమానాలు నివృత్తి కావడంతో ఇద్దరూ సంతోషంగా వున్నారు ఇద్దరూ కబుర్లు చెప్పుకుంటూ శుశ్రుత నర్సింగ్‌హోమ్ కు జేరేసరికి నర్సు పరిగెత్తుకుంటూ ఎదురుగా వొచ్చింది

సార్' ముప్పై ఆరో నంబరు గదిలో రోగి మళ్ళీ రక్తం కక్కుకుంటున్నాడు పల్స్ వీక్‌గా వుంది బి ఎ సెవెంటీయే వున్నది అంది

అలాగా' అంటూ పరుగులాట నడకతో రవి, అతని వెనక ఇందు వెళ్ళారు

చంద్ర మంచం మీద అటూ ఇటూ కొట్టుకుంటూ ఆరాటపడసాగాడు అతని బట్టలూ పక్క దుప్పట్లూ రక్తంతో తడిసి వున్నాయి ముఖం సున్నం కొట్టిన గోడలా తెల్లగా వున్నది అరకన్నుల నుండి తేజోవిహీనమైన చూపు చూస్తున్నాడు

డాక్టర్' నా ఇందుని చూసాను' ఇక చచ్చిపోయినా పరవాలేదు' ఆపరేషన్ చేయండి అన్నాడు చంద్ర

క్షణంసేపు వులిక్కిపడ్డాడు రవి' చంద్ర అలా నా ఇందు అనగానే అతని మనసు చివుక్కుమన్నది ఇందు చంద్ర చేతిని తన చేతిలోకి తీసుకుని ధైర్యం చెప్పటానికన్నట్లు ఆప్యాయంగా నిమురుతున్నది' ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి

సెలైన్‌లో ఎంటోసెనాన్ ఏంపుల్స్ వేసి డ్రిప్ పెట్టండి మార్ఫిన్ ఇంజక్షన్ ఇవ్వండి బ్లడ్ ట్రాన్స్ఫ్యూషన్‌కు ఏర్పాటు చేయండి అంటూ నర్సుకు చెప్పాడు క్షణాలలో అతను చెప్పినవి చేసారు అతను కదులుతాడేమోననే భయంతో ఇందు సెలైన్ పెట్టిన చేతిని పుచ్చుకుని కూర్చుంది చంద్ర కొంచం ప్రశాంతంగా వుండటంతో రవి అతని జీర్ణకోశం నుండి రైల్సు ట్యూబ్ ద్వారా సిరింజితో ద్రవం లాగి చూశాడు ద్రవం తెల్లగానే వున్నది'

అంటే అప్పుడే లోపల రక్తస్రావం ఆగిపోయింది' ట్యాప్ తిప్పినట్లు ఆకస్మికంగా రక్తస్రావం జరిగి అప్పుడే ఆగిపోయింది

తమాషాగా వుందే' అప్పుడే రక్తం కారడం ఆగిపోయింది

ఏమోసార్' ఉదయం లేవగానే 'సిస్టర్ రాత్రి ఇక్కడ నా గదిలో వున్నామె ఏమయారు? అని అడిగాడు నేను చూడలేదు అని చెప్పాను అంతే ఏదో ఎట్ వచ్చినట్లు 'ఇందూ' 'ఇందూ' అంటూ కేకలు పెట్టాడు తర్వాత పెద్ద వాంతి అయింది వాంతిలో రక్తం బాగా పోయింది

నర్స్ చెబుతున్న మాటలు వింటూనే రవి, ఇందూ ఇద్దరూ కలవరపడి **పోయారు తను కనపడక పోయినందువల్ల** చంద్ర ఆందోళన చెంది రక్తస్రావం జరిగిందని తెలిసిన దగ్గర్నుండీ ఇందు మనసు పశ్చాత్తాపంతో కుంగిపోయింది

ఇందుకోసం చంద్ర అలా తపించిపోయాడని విన్న క్షణం రవి మనసు బాదపడింది ఇదేమిటి ఇలా ఆలోచిస్తున్నాను? పాపం చంద్రకు ఎవరూ లేరు ఒక మంచి స్నేహితురాలిగా ఆపదలో అతన్ని ఆదుకోటానికి ఇందు వచ్చింది దానికి నేను బాధపడవలసిన పని ఏముంది? అనుకుని మనసును సమాదానపరుచుకో జూచాడు కాని చంద్ర ఇందుని నా ఇందు అనటం, ఇందు అతన్ని చూడగానే కళ్ళ నీళ్ళు పెట్టుకోవటం జ్ఞాపకం రాగానే మళ్ళీ మనసు ఏదోలా అయిపోయింది

కొద్ది రోజులలోనే ఇందు ఎంత సన్నిహితురాలయింది' నా మనసు నిండా ఆమె ఆలోచనలే' చంద్రను చూడటానికి రావడంతో ఆమె హృదయౌన్నత్యం బయటపడింది గాని మరేమీకాదు' అలాంటప్పుడు నేనిలా బాదపడటం ఎందుకు? అనుకుంటూ కన్సల్టింగ్ రూమ్‌కు వెళ్ళాడు రవి

మార్ఫిన్ ప్రభావం వలన చంద్ర కదలకుండా పడుకుని నిద్రపోసాగాడు నర్స్ రక్తం సీసా తెచ్చి సెట్‌కి తగిలించింది చంద్రకు ఎప్పుడు ఏ నిముషాన రక్తస్రావం అవుతుందోనని రెండు రక్తం సీసాలు రెడీగా వుంచారు అవి ఇప్పుడు అవసరానికి వుపయోగపడ్డాయి' రక్తం సీసాలు ఎక్కించాక పాలిపోయిన చంద్ర ముఖంలో కొంత మార్పు వచ్చింది ఇక చంద్రకు బాగా నయమయిందాకా ఇక్కడ్నుంచీ వెళ్ళను అనుకుంటూ కూర్చున్నది ఇందు టొబాకో కంపెనీలో పని చేసే గుమాస్తా రామారావు వచ్చి ఎలా వుందో కనుక్కుని వెళ్ళిపోయాడు అంతకు మించి అతని కోసం వచ్చిన వాళ్ళే లేరు'

చంద్ర విషయాలు ఒక్కొక్కటీ గుర్తు తెచ్చుకోసాగింది ఇందు అతని చిన్నతనంలోనే తల్లి తండ్రి పోయారు బాబాయి వొకాయన పెంచి పెద్ద చేసాడు కాలేజి చదువులో వుండగా ఆయనా పోయాడు ఎలాగో చదువు పూర్తి చేసుకుని వుద్యోగంలో చేరాడు వుద్యోగంలో చేరాక వివాహం చేసుకుని వున్నట్లయితే యీ పాటికి భార్యా పిల్లలతో సంసారం చేస్తూ జీవితంలో సెటిలయి వుండేవాడు' కాని అతను తన చుట్టూ తిరుగుతూ వివాహం చేసుకోకుండా వుండిపోయాడు అతనిలా ఏకాకిగా వుండటానికి కారణం తాను'

ఆలోచనలలో పడి ఇందు టైమ్ చూచుకో లేదు

టైమ్ రెండు దాటింది ఇంటికి వెళ్ళి భోంచేద్దాంరా ఇందూ అంటూ వచ్చాడు రవి

సారీ డాక్టర్ రవీ!! ఈ పరిస్థితిలో చంద్రను వదిలి రాలేను అయినా నాకాకలిగా లేదు పొద్దున తిన్న టిఫినే ఇంకా అరగలేదు

భోంచేసి తిరిగి వచ్చిందాకా నర్సు కనిపెట్టుకు వుంటుంది ఆహారం లేకపోతే వోపికగా రోగిని కనిపెట్టుకుని వుండలేవు

ఇందు తల అడ్డంగా తిప్పడంతో రవి వెళ్ళిపోయాడు పది నిముషాలలో నర్స్ కారియర్ తీసుకు వచ్చింది సావిత్రమ్మగారు పంపించారు మీరు భోంచేయండి అందాకా నేను పేషెంటును చూస్తుంటాను అందామె

పెద్ద కరియర్ తీసుకుని రూమ్‌లో వోపక్కన కూర్చుంది ఇందు పై అరనిండా మైసూర్‌పాకలు స్వచ్ఛమైన నేతివాసన కొడుతున్నాయి రెండు అరల నిండుకూ కూరలు, వేరే అరల్లో పులుసు, పప్పు, నెయ్యి, అన్నం' సావిత్రమ్మగారు పంపిన కారియర్‌తో నలుగురు భోంచేయవచ్చు

రవి ఆమెను గూర్చి మాట పెళుసు మనసు మెత్తన' అన్న విషయం గుర్తుకొచ్చి నవ్వుకుంది ఇందు త్వరగా నాలుగు మెతుకులు తిని వచ్చింది కారియర్ తీసుకుని నర్స్ వెళ్ళిపోయింది

★ ★ ★ ★ ★

హాస్పిటల్ ఆవరణ ముందు కలకలం బయల్దేరింది గేటుముందు వరుసగా కార్లు ఆగివున్నాయి అందులో వొక కారునుండి రక్తంతో తడిసి ముద్ద అయిన వ్యక్తిని లోపలకు తీసుకురావడం కిటికీలో నుంచి చూచింది ఇందు పక్కరూమ్‌లలో వున్న వాళ్ళెవరో చూచివచ్చి-

పాపం వయసెక్కువ లేదు' బాగా తాగి కారు నడుపుతూ చెట్టుకు గుద్దేసాడు తల చిట్లి రక్తంతో వళ్ళంతా తడిచిపోయింది డాక్టర్ గారు థియేటర్‌లోకి తీసుకు వెళ్ళారు అని చెప్పారు

అయ్యో' రవి యింకా ఇంటిదగ్గర భోంచేసాడో లేదో? అప్పుడే ఎమర్జన్సీ కేసు వచ్చి ఆస్పత్రికి పరిగెత్తుకు వచ్చాడు' అయినా నా పిచ్చి గాని డాక్టర్ల జీవితంలో ఇవి మామూలే గదా' అనుకుంటూ కూర్చుంది ఇందు

పాతిక సంవత్సరాల యువకుడ్ని ఆపరేషన్ బల్ల మీద పడుకో బెటారు అతని నిశ్వాసాల నుండి వస్తున్న విస్కీ వాసనలు ఆపరేషన్ గదిని నింపుతున్నాయి తల మీద జుట్టంతా తీసి వేశారు చర్మం చిట్లి రక్తం కారుతున్నది' పగిలిన పుచ్చకాయలా పుర్రె మీద చర్మం గాయాలతో నిండివున్నది

ముందుగా కంటిపాపలు రెండూ పరీక్షించి చూచాడు రవి రెండూ మామూలు సైజులో సమానంగా వున్నాయి' టార్చ్ లైట్ వెలుగుకు కనుపాపలు ముడుచుకుంటున్నాయి' ఏక్రిఫ్లేవిన్ స్పిరిట్‌తో తల అంతా శుభ్రంచేసి ఒక్కొ



గాయాన్ని పరీక్షగా చూడసాగాడు రవి

రోగి స్పృహ కోల్పోయి వుండడంతో పూర్తి మత్తు ఇవ్వకుండా గాయాల వద్ద లోకల్ ఎనెస్థెటిక్ ఇచ్చాడు కుడి వైపు కణత పైభాగంలో గాయం లోతుగా వుండడం, టెంపొరల్ బోన్ లోపలకు వంగి వుండడం చూచి మిడిల్ మెనింజియల్ ఆర్టరీ చిట్లి వుండొచ్చు అనుకుంటూ అక్కడకు కిందుగా ట్రెఫైన్‌తో ఎముకకు అరంగుళం వ్యాసం గల చిల్లు పెట్టాడు మెదడు పైని పొరలలో వున్న రక్తనాళం చిట్లి రక్తం గూడు కట్టి మెదడుపై నొక్కడంతో రోగి స్పృహ కోల్పోయాడు రక్తస్రావం ఆపటానికి పొరామెన్ స్పినోసమ్‌లోకి అగ్గిపుల్లను గుచ్చి ఆ తర్వాత పుర్రెలోపల జేరిన రక్తం తీసివేసి తలపైన చర్మం కుట్టివేసాడు తలపైన వున్న మిగిలిన గాయాలను కడిగి శుభ్రం చేసి కుట్టి వేసాడు ఏక్సిడెంట్ అయిన వెంటనే మిడిల్ మెనిన్‌జియల్ హెమరేజ్‌ని అరికట్టాను ఇతనికి ఇక ప్రమాదం వుండకపోవచ్చు అనుకుంటూ చేతులకున్న గ్లవ్సు తీసి వేస్తున్న రవి షాక్ తిన్నట్లు నిశ్చేష్టుడయాడు

ఇందూ! వస్తున్నా! నీకోసమే వస్తున్నా! అంటూ పలవరిస్తున్నాడు ఆపరేషన్ బల్ల మీద రోగి

ఈ రాకేష్ మనసు చీల్చి చూడు! ఇందు రూపమే నిండివుంటుంది'ఇందూ' పెద్దగా మూల్గుతున్నాడు రోగి

తను చేసిన ఆపరేషన్ వల్ల రోగి ఇంతత్వరగా కోలుకుంటున్నాడన్న సంతోషాన్ని అతని మాటలు మింగేసాయి మళ్ళీ అంతలోనే 'అతను ఇందు అంటున్న దెవరినో? ప్రపంచంలో ఇందులు ఎంతమంది లేరు?' అనుకుని మనసు కుదుట పరచుకోజూచాడు!

'రోగిని రూమ్‌కు మార్చండి' అన్నాడు రవి

సార్! ముప్పై ఏడో నంబరు రూమ్ తప్ప ఖాళీల్లేవు

సరే! అక్కడికే మార్చండి!

వార్డు బోయ్స్‌లు స్ట్రెచర్ మీద పడుకోబెట్టి రాకేష్‌ను గది దగ్గరకు తీసుకు వెళ్ళసాగారు స్ట్రెచర్ వెంట డాక్టరు రవి కూడా వెళ్ళేడు

ముప్పై ఆరో నంబరు గది ముందు నుల్చున్న ఇందు స్ట్రెచెర్ మీద వున్న రాకేష్‌ను చూచి అరే! రాకేష్! అంటం రవి గమనించాడు

రాకేష్‌ను గదిలో మంచం మీద జేర్చారు వెంట వచ్చిన ఇందు నర్సును 'ఏమయింది' అని అడిగింది

నర్సు సమాదానం చెప్పే లోపలే 'ఇందూ! ఇందూ!' అంటూ రాకేష్ పలవరించడం వినగానే ఇందు ముఖం నల్లగా మాడిపోయింది! రాకేష్ పలవరింతలు విని రవి ఏమనుకుంటాడో? అనే ఆలోచన రాగానే సిగ్గుతో తలదించుకున్నది పొద్దున చంద్ర, ఇప్పుడు రాకేష్ ఇలా కలవరించడం రవి విన్నాడు! ఇక అక్కడ వుండలేక చంద్ర రూమ్‌లోకి వెళ్ళిపోయింది ఇందు

అంతా గమనిస్తున్న రవి మనసులో కల్లోల పడిపోసాగాడు రాకేష్ ఎవరో ఇందుకు తెలుసు! అతను కలువరిస్తున్నది తన ఇందునే! ఈరోజు వుదయం నుండి ఇందు పేరు ఇద్దరు పేషెంట్లు కలవరించడం విన్నాడు! ఇద్దరూ ఒకరి పేరునే కలవరించడం – అదీ తన ఇందు పేరు కలవరించడం ఏదో అపశకునంలా తోచి బయపడ్డాడు!

రవి యం బి బి యస్ ఆ తర్వాత ఎం ఎస్ చదువుతున్నన్నాళ్ళూ చదువు మీద తప్ప వేరే ధ్యాస వుండేదికాదు తీరిక వున్నప్పుడు మూడ్ బాగా వున్నప్పుడు రచనలు చేస్తుండేవాడు ఎం ఎస్. అయాక గుంటూరులోనే శుశ్రుత నర్సింగ్ హోమ్ పేరిట సర్జికల్ నర్సింగ్‌హోమ్ వోపెన్ చేసాడు వోపెన్ చేసిన దగ్గర్నుండీ తీరిక లేకుండా వైద్యవృత్తిలో మునిగిపోయి స్వవిషయం ఏమీ ఆలోచించలేక పోయాడు ఇంట్లో అమ్మమ్మ గీతను వివాహం చేసుకోమని పదేపదే చెప్పినా తన చేతుల్లో ఎత్తుకు పెంచిన మేనగోడలు మీద ఆ విధమైన అబిప్రాయం కలుగలేదు గీత కూడా 'అంకుల్' అంటూ తనను గౌరవ భావంతో చూడటమే గాని వేరువిధంగా వుండేదిగాదు

నర్సింగ్ హోమ్ వోపెన్ చేసి రెండేళ్ళయింది హైద్రాబాద్‌లో రచయితల మహాసబ నుండి ఆహ్వానం వస్తే పోనీ కొంచెం మనసుకు తెరిపిగా వుంటుంది విశ్రాంతి తీసుకున్నట్లు వుంటుంది అనుకొని హైద్రాబాద్ వెళ్ళాడు హోటల్‌లో పక్క రూమ్‌లో వున్న రచయిత్రి ఇందుతో అనుకోకుండా పరిచయం అవటం ఆమెతో కలసి హైద్రాబాద్‌లో చూడ వలసిన ప్రదేశాలన్నీ చూడడం, రెండు రోజులలోనే ఇద్దరి హృదయాలు దగ్గరవడం అప్పుడే మన్మదుని శరాలు రెండు హృదయాలను తాకడం రెండు యువ హృదయాలు పరస్పరాకర్షణలకు లోనవడం జరిగి పోయాయి

పగలు నర్సింగ్ హోమ్‌లో మానవ శరీరంలోని వివిద బాగాలను కోసి చెడు బాగాలను తొలగించడం, రాత్రి మానవుని ప్రవర్తనలోని చెడును ఎత్తి చూపుతూ రచనలు చేయడం – తీరిక లేని నిరంతర పరిశ్రమలో మునిగివున్న రవి ఇందు ఆకర్షణలో పడ్డాడు అది వరకు ముక్కు మొహం తెలియదు! ఆమె ఎవరో ఎక్కడ నుండి వచ్చిందో, గత చరిత్ర ఏమిటో తెలియదు! ప్రేమ వొక వున్మాదం వంటిది! తర్కానికి నిలిచేదికాదు! హైద్రాబాద్ నుండి గుంటూరు తిరిగి వచ్చిన దగ్గర్నుండీ ఇందు రూపమే మనసులో మెదులుతూ ఏదో అనిర్వచనీయమైన అలౌకికానుబూతితో అతన్ని నింపివేస్తూ వచ్చింది ఆ రాత్రి ఇందు రిక్షాదిగి తన యింటిముందు కనపడగానే అతని మనస్సు పొంగి పొరలే ఆనందార్ణవంలా మారిపోయింది! అమెను చూడగానే తనువు మనసూ ప్రేమ బావనలతో మునిగి పరవశించి పోయాయి ఇంత వరకు అతని ఇరవై ఎనిమిదేళ్ళ జీవితంలో ఇటువంటి అనుబవాన్ని పొంది ఎరుగడు! ప్రేమాకర్షణ గూర్చి తన రచనలలో వివరించినా 'తన దాకా వస్తేనే గాని' అన్నట్లు స్వానుబవంతో వుక్కిరిబిక్కిరి అయిపోతూ రాత్రి నిద్ర పోలేక పోయాడు!

తెల్లవారి లేచిన దగ్గర నుండి ఎదురుదెబ్బలూ, చేదు అనుబవాలు

మార్గం!

చవాలనుకున్న చదువు కాక
ఏదో ఒక చదువు చదువుతారు   కొందరు
యువకులు
కోరిన వానితో కాక ఎలాగో ఒకలాగ
వేరొకనితో పెండ్లి జరిపించుకుంటారు
కొందరు యువతులు
తార్కికంగా పరిశీలిస్తే -
జీవితంలో చాలా వర్గాలవారు
అనుసరించేది సర్దుబాటు మార్గం!

– ఎన్. వి. ఆర్ సత్యనారాయణమూర్తి

శుశ్రుత నర్సింగ్ హోమ్

ఎదురయాయి తనకోసం వచ్చిందనుకోన్న ఇందు చంద్రగదిలో కనపడడం, చంద్ర 'ఇందూ' అంటూ కలవరించడం, సాయంత్రం తలకు దెబ్బ తగిలిన రాకేష్ మృత్యుగహ్వరం వద్ద ఇందు కోసం చేసన ఆక్రందనలను విన్న దగ్గర్నుండి మనసు అదోలా అయిపోయింది' ఇందు గత చరిత్ర ఏమిటో? చంద్ర రాకేష్‌లు ఆమెను అలా ఎందుకు కలవరిస్తున్నారో? ఆమె విషయాలేమీ తెలిసికోకుండా తన హృదయాన్ని ఆమెకు అప్పగించి వేసాడు' ఇప్పుడు అడుగడుగునా ఎదురవుతున్న చిక్కు ప్రశ్నలు అతన్ని వుక్కిరిబిక్కిరి చేస్తున్నాయి' చదువు సంస్కారం ఆలోచించగల శక్తివున్న తనకే యీ పరిస్థితిని ఎదుర్కోవాలంటే బెరుకు కలుగుతుంది' అందుకే కాబోలు ప్రేమ గుడ్డిదన్నారు'

సార్' పోయిజన్ కేసు వచ్చింది' నర్సు సరోజ అనడంతో వులిక్కిపడి లేచాడురవి పక్క రూమ్‌లో పాతిక సంవత్సరాల యువతిని బల్లమీద పడుకోబెట్టారు ఆమె చేతులు కాళ్ళూ విపరీతంగా కొట్టుకుంటున్నది నోటి నుండి నురగ వస్తున్నది వమనంతో వళ్ళు, బట్టలు పూర్తిగా తడసి పోయాయి నాగు పాము బుసలా నోటి నుండి బుస వస్తున్నది

'పేరామార్ పోయిజన్ కేసు' గవర్నమెంటు హాస్పటల్‌కు పంపి వేద్దాం అన్నాడు రవి

సార్' ఈ అమ్మాయి మల్లిక మా పినతల్లి కూతురు' దయచేస ఎడ్మిట్ చేసుకోండి చేతులు జోడించి సరోజ అనడంతో రవి రోగి నాడి పరీక్షగా చూడసాగాడు అప్పటికి చేతులు కాళ్ళు కొట్టుకోవడం ఆగిపోవడంతో రోగి నాడి మామూలు స్థితికి వచ్చింది

స్టమక్ ట్యూబ్ వేయించి సక్షన్ ఏపరేటస్‌తో జీర్ణకోశం లోని ద్రవాలను పూర్తిగా తీఁవేయించాడు మనిషిని ఏటవాలుగావున్న మంచం మీద బోర్లగా పడుకోబెట్టగానే వూపిరి తిత్తుల నుండి నురగ, ద్రవం వెలికి రాసాగింది సెలైన్ డ్రిప్ పెట్టించి నురగ తగ్గటానికి ఎట్రొపిన్ ఇంజక్షన్లు, విషానికి విరుగుడుగా పామ్ ఇంజక్షన్లు, నీరు జారీ అవటానికి లాసిక్స్ ఇంజక్షన్లు ఇప్పించాడు

పావు గంట సేపట్లో రోగిస్థితి మామూలు అయింది 'మరలా తెరలు రాకుండా వుంటే గట్టెక్కినట్లే' అన్నాడు రవి సరోజతో

కండ్లు తుడుచుకుంటూ బంగారం లాంటి పిల్లను తీసుకెళ్ళి కిరాతకుడికి కట్టబెట్టారు నేను వద్దని చెప్పినా వినలేదు బోలెడు ఆస్తివుంది, పిల్ల సుఖపడుతుంది అన్నారు అంది

ఆశ్చర్యంగా చూస్తున్న రవితో మళ్ళీ ఇలా అంది

మా పిన్ని వాళ్ళది లేని సంసారం రెక్కాడితే గాని డొక్కాడదు అరడజను మంది ఆడపిల్లలు ఈడొచ్చిన పిల్లలకు పెళ్ళి చేయ లేక బాధపడుతుంటే మా వూరి షావుకారు వీరయ్య కబురెట్టాడు తనకిచ్చి పెళ్ళి చేయమని వీరయ్య మొదటి బార్య బావిలో దూకి చచ్చిపోయింది అప్పట్నుంచి ఆబోతులా వీదుల వెంట గస్తీ తిరుగుతుండేవాడు

అతనికి పిల్లనివ్వాలంటే ముందు సందేహించింది పిన్ని కాని తనాకట్నం యిచ్చి పిల్లకు పెళ్ళి చేయలేదు వెనక జింజాకానా పెద్దది వీరయ్యకు పిల్లనిస్తే మిగిలిన పిల్లలకు అతను అండగా వుంటాడనే ఆశతో మల్లికకు నచ్చజెప్పి పెళ్ళి చేసింది

మరి మీ పిన్ని అనుకున్నట్లు మల్లిక చెల్లెళ్ళనీ తమ్ముళ్ళనీ బాగా చూసాడా అతను

వాడి పిండాకూడు' మరదళ్ళను మరదులనేం ఖర్మ' కట్టుకున్న బార్యనే నిలువునా కాల్చుకు తిన్నాడు

రవి వెళ్ళి మరల మల్లికను పరీక్ష చేసి ఆమె పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని గమనించి మరలా కన్సల్టింగ్ రూమ్ దగ్గరకు వచ్చాడు

సార్' ప్రమాదం తప్పినట్లేనా? సరోజ దీనంగా అడిగితే-

ఇప్పటికి పరిస్థితి విషమించకుండా అలా నిలబడివుంది' రెండు రోజులు జాగ్రత్తగా గమనించాలి'

అలాగే సార్' డ్యూటీ అయిన తర్వాత నేను మల్లిక దగ్గరే వుంటాను' ఈ రాత్రి డ్యూటీ వేరే ఎవరికయినా వేయండి

అలాగేనమ్మా'

పెద్దగా ఏడుస్తూ వొక నడి వయసామె వచ్చి అయ్యో నా బంగారమే' నీకెంత కష్టమొచ్చిందే' వామిదగ్గర కెళ్ళొద్దంటే వెళ్ళావు' పురుగు ముట్టుకు ప్రాణం మిదకు వచ్చింది అంటూ మల్లిక పక్కన నుల్చుని ఏడవడం మొదలెట్టింది

చూసారాసార్' ఎలా దీర్ఘాలు తీస్తుందో' అంది సరోజ రవితో

ఎవరామె? మల్లికకు ఏమవుతుంది?

ఏమీ కాదు'' పేరు సుబ్బులు వీరయ్య కొన్నాళ్ళు దాన్ని వుంచుకున్నాడు ఇద్దరూ వయసులో వుండగా వొక రకంగా వుపయోగ పడింది వయసుడిగి దాని అందం వాడి శక్తి పోయాక మల్లికను కాపలా కాయటానికి వుప యోగపడుతున్నది

కాపలా ఏమిటి?

వీరయ్య పని మీద పొలం వెళ్ళినప్పుడు మగ పురుగు లెవరైనా మల్లిక కోసం వస్తున్నారేమో నని కాపలా కాస్తుంది తను చెప్పినట్లు వినకపోతే వీరయ్య రాగానే చూసావా' నువ్వటు వెళ్ళగానే ఎవడో వచ్చి వీది తలుపు తట్టాడు నేను వెళ్ళి తలుపు తీసి 'షావుకారు గారు ఇంట్లో లేరు' అన్నా

'షావుకారు గారు లేపోతే ఇంట్లోకెవరూ రాగూడదా? అన్నాడు

'రౌడీ వెధవా' మళ్ళీ ఆ మాట అన్నావంటే చెప్పుచ్చుక్కొడతా అని తలుపేసు కున్నాను అనేది

అంతే ఇక వీరయ్య వారాంగం వేసుకుని మల్లికను చావబాది పారేసేవాడు మల్లికను అలా హింసించి అతను రొప్పుతూ కుర్చీలో కూర్చోగానే వెళ్ళి చేతులు సవిరిస్తూ-

ఎందుకు అలా హైరానా పడ్డావు' కుక్కను దెచ్చి సింహాసనం మీద కూర్చొబెట్టావు' ఇప్పుడు బాదపడి ప్రయోజనం ఏముంది? అంటూ గ్లాసులో బ్రాందీ పోసి సోడాకలిపి ఇచ్చేది

అగ్గిలో ఆజ్యం పోసి వీరయ్య మల్లికను ఇంకా బాధించేట్లు చేసేది సరోజ చెప్పడం ఆపింది

(ఇంకా ఉంది)

వారఫలం

5–7–1985 శుక్రవారం మొదలు 11–7–1985 గురువారం వరకు

★ **మేషం** రాశి చక్రమందలి మార్పులు గమనింపతగియున్నవి మీ రాశికి అనుకూల దినాలు ప్రవేశించాయి మీ వ్యాపారం మూడు పూవులు ఆరుకాయలుగా విస్తరించగలదు అయినా ధనలబ్ధి తక్కువే స్త్రీలకు - వృత్తియందు, మీరు చేయు ఉద్యోగమందు ప్రగతి ఆరోగ్యమందు అభివృద్ధి

★ **వృషభం** నూతనాంశాలు గ్రహిస్తారు క్రొత్త స్నేహితులు చేరుతారు ఆరోగ్యమందు, ఆదాయమందు, పెద్దల ఆదరణమందు బంధు ఆప్యాయతలందు ప్రగతి కనిపిస్తుంది నూతనోద్యోగం కొరకు మీరు చేసిన యత్నాలు ఫలిస్తాయి చాలమంది యిండ్లలో శుభం జరిగే అవకాశ మున్నది స్త్రీలకు - కళారంగాన, వృత్తియందు ప్రగతి కనిపిస్తుంది

★ **మిథునం** సభా గౌరవం కొందరకు, పత్రికా గౌరవం కొందరకు, దేవతోత్సవాల సందర్శన కొందరకు, ముఖ్య బంధువుల కలిసికొనుట కొందరకు, దూరప్రయాణం చేయవలసి రావటం కొందరకు చెప్పదగిన అంశాలు స్త్రీలకు - ఉద్యోగరీత్యా మేలు, వాహనయోగం లభ్యం

★ **కర్కాటకం** అధికారుల మెప్పును పొందగలరు ఆరోగ్యమందు మేలు కనిపిస్తుంది రాజకీయంగా మేలు చేకూరగలదు నటకులకు, గాయకులకు, చిత్ర నిర్మాతలకు అధిక విలువైన రోజులుగా గ్రహించాలి చాల మందికి అత్యవసర ప్రయాణాలు చెప్పదగిన అంశాలు స్త్రీలకు - స్థితియందు పెంపు, ఉద్యోగమందు ప్రమోషన్ లభ్యం కాగలదు ఆరోగ్యమందు పెంపు కనిపిస్తుంది, గ్రహించండి

★ **సింహం** అప్రయత్నాదాయ మున్నది శని గ్రహానుకూల్యత వలన వ్యాపారంలో సుగుణం కనిపిస్తుంది అన్నివిధాలా ఉత్తమ ఫలాలను చూరగొననున్నారు వైజ్ఞానికంగా అనుకూలం ప్రతిభ రాణించనున్నది కృషి చేయండి మాటకు విలువ పెరుగుతుంది అయినా ఉద్రేకపూరితులయ్యే సన్నివేశాలుంటాయి స్త్రీలకు - అప్రయత్న ధనలబ్ధి, ఉత్సాహజనకమైన వారం శనివారం మరీ యోగదాయకం

★ **కన్య** . అనవసరంగా ఒకటి రెండు వ్యవహారాలు నెత్తికి రానున్నవి జాగ్రత్తగా భరించండి ఓర్మితో సంచరించండి మంచిగా కృషి చేస్తే మీకు రావలసిన డబ్బు వసూలు కానున్నది ప్రయాణాలుంటాయి విలువైన వస్తువులు సేకరించుకో గలరు స్త్రీలకు - అఖండ విజయం అన్ని రంగాలందు చెప్పదగిన అంశం

★ **తుల** ఆలోచనతో వ్యవహరించండి మేలు పొందుతారు ఉదాసీనంగా ఉంటే కష్టాలపాలవుతారు శారీరకంగా యిబ్బందులకు లోనుకాగలరు నగలు నాణ్యాలు సంతరించుకో గలుగుతారు ధనలబ్ధి, సభాగౌరవం రాజ్య సంబంధ వ్యక్తుల పరిచయం స్త్రీలకు - ఉద్యోగాభివృద్ధి, ధనలబ్ధి

★ **వృశ్చికం** ఏదో చేయబోయి ఏదో చేసి చివర పశ్చాత్తాప పడగలరు మీ యింట శుభం జరిగే అవకాశ మున్నది మీతో భాగస్వాములుగా ఉన్నవారితో తగాదాలు రావచ్చు అనవసర వ్యవహారాలలో జోక్యం ఏర్పడవచ్చు దూర దూరంగా సంచరించటం న్యాయం స్త్రీలకు - కళాసాహితీరంగాన మేలు కథకులు విలేఖరులు, రంగస్థల నటీమణులకు మేలైనదినం

★ **ధనుస్సు** ఆలోచనతో వ్యవహరించండి మీలో ఉద్రేకత అధికం కానున్నది జాగ్రత్త! నూతనాధ్యాయంమీ రాబడియందు అధికం కానున్నది వ్యాపారరీత్యా దూర ప్రాంతాలకు పోగల అగత్య మున్నది, గ్రహించండి స్త్రీలకు - రాజకీయరంగాన తెగతెంపులు చేసుకో గలరు ప్రశాంతతో సమానమేమున్నది?


★ **మకరం** . మీరు సాహిత్యరీత్యా గావించిన కృషికి పారితోషికం లభించ గలదు ఒకవేళ గౌరవ బిరుదం లభ్యం కాగలదు మిత్రుల ఆదరాభిమానాలు చూరగొన గలరు దూర ప్రయాణాలు కూడ మీకు చెప్పదగిన ముఖ్యాంశం జాయింటుగా మీరు వ్యాపారం చేసేలాగైతే భాగస్థులతో జాగ్రత్తగా సంచరించాలి స్త్రీలకు - చక్కటి గ్రహబలం గల కాలం

★ **కుంభం** ఏ వ్యవహారం ఎలా ఉన్నా, కుటుంబ వ్యవహారాలు ఎలా ఉన్నా, మీకు చక్కటి ఆదాయ మున్నది స్థిరాస్థియందు అభివృద్ధి వృత్తిరీత్యా అభివృద్ధి, ఉద్యోగరీత్యా మేలు, రాజకీయ మిత్రుల వల్ల సహాయంచేకూరగల వారం శుభ వ్యయం అధికం గమనించండి స్త్రీలకు - కుటుంబ సమస్యలు ఎదురుకావటం, వాని పరిష్కారానికి శ్రమించవలసి రావచ్చు

★ **మీనం** ధర్మ కార్యాచరణమునకు, వ్యాపారం చేసేలాగైతే ఒక అంతస్థు పైకి ఎక్కుటకు, మర్యాదస్థులతో ఒకానొక వ్యవహారంపై మంతనాలు సాగించుటకు అనుకూలం ఎంతో కాలంగా ఆశించిన ఒకానొక పదవి కొందరకు లభ్యం కాగలదు గృహమార్పు కొందరకు చెప్పదగ్గ ముఖ్యాంశం స్త్రీలకు - ఇంట శుభ ప్రస్తావనలు కొందరకు, నూతనోద్యోగ ప్రాప్తి కొందరకు లభ్యం కాగల సమయం గుర్తించండి

—విద్వాన్ కోట సత్యరంగయ్య శాస్త్రి

వ్యక్తిగతం



ఝాత్‌కింబర్(92) అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని పాసో రోబెల్స్ (కాలిఫోర్ని యా)కి చెందిన మహిళ ఇటీవల ఈమె కేవిన్ (28) అనే ఒక నవ యువకుడిని వివాహం చేసుకున్నది అంతకి మూడు నెలలకుముందు ఒక రగ్గుని బాగు చెయ్యడానికీమె కేవిన్‌ని పనికి కుదుర్చుకున్నది వివాహానికి దారి తీసిన వారి తొలి పరిచయం అదే □



మెహమెట్ అలీ అగ్ కా (27) టర్కీ దేశానికి చెందిన తీవ్రవాది! రెండవ పోప్‌జాన్ పాల్‌పై 1981లో కాల్పులు జరిపిన ముఠాలో ఈయన కూడా ఒకరు! ఈ హత్యా ప్రయత్నం వెనుక బల్గేరియా గూఢచారుల హస్తం ఉన్నట్లు ప్రాసిక్యూషన్‌లో వెల్లడయింది కాల్పులు జరిపిన ముఠాలో ముగ్గురు బల్గేరియా దేశస్థులు, ఐదుగురు టర్కీ దేశస్థులూ ఉన్నారు

రోమ్‌లోని రిబిబియా కారాగారం నుంచి అగ్ కాని కోర్టుకి తీసుకువచ్చినప్పుడు ఆయన పెద్ద సంచలనాన్నే సృష్టించాడు ఏసు క్రీస్తుని నేనే! నేను అన్నిచోట్లా ఉంటాను ఈ జగత్తుకి అఖరి ఘడియని నిర్ణయించేది నేనే! అందరూ సర్వ నాశనమైపోతారు! అని విచిత్రంగా కేకలు వేశాడు మేరీమాత అనతి మేరకు ఆయన ఆ హత్యా ప్రయత్నం చేసినట్లు చెప్పాడు .. □




అమెరికన్ ఎక్స్‌ప్రెస్ జూనియర్ గోల్ఫ్ పోటీలలో గెలిచిన చిరంజీవ్ త్వరలో అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని కాలిఫోర్నియాలో జరిగే అంతర్జాతీయ పోటీలలో పాల్గొనడానికి వెళ్ళపోతున్నాడు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన పరుగు పందేల విజేత 'ఫ్లయింగ్ సిఖ్' మిల్కాసింగ్ కుమారుడు ఈ చిరంజీవ్ □

అసలు మనిషి

కొచ్చెర్లకోట వెంకటసుబ్బారావు

"ఎందుకండీ మళ్ళీ రెండు రూపాయలు ఖర్చు అసలే ఖర్చు రోజుల్లో అంటూ ఆఫీసు నుండి యింటికి రాగానే నా భార్యామణి అరిగిపోయిన పాత రికార్డే ఆలపించింది

పోనీలేవే, రెండు రూపాయిలేగా నచ్చచెప్పటానికి ప్రయత్నించాను



నేను అంతగా ఆమె మాటలు పట్టించుకోను భర్తలో లోపాలు వెతికి దెప్పి పొడవటం భార్యకు ఆనంద మేమో!

నాకు పెద్ద వ్యసనాలంటూ ఏమీలేవు బీడి, సిగరెట్లు, తాగను మద్యపానం చేయటంమంటే ఏమిటో యింతవరకు తెలియదు ఇతర అలవాట్లు కూడా ఏమీ లేవు

అయితే మార్కెట్లోకి వార పత్రిక రాగానే కొని చదువుతాను కొనకుండా చదివే మార్గాలువున్నా నాకు అవి అంతగా నచ్చవు అంతసేపు నేను పత్రిక చదవకుండా వుండలేను రాత్రి భోజనం చేసిన తర్వాత విశ్రాంతిగా పడుకొని పత్రిక చదువుతుంటే నాకు అమిత ఆనందం కలుగుతూంది ఇది నాభార్య దృషిలో వ్యసనం కానీ పత్రిక చదవందే నాకు నిద్ర పట్టదు

నాకు చాలాకాలంగా ఓ కోరికవుంది రచయితలను చూడాలనీ, వారితో యిష్టాగోష్ఠిగా మాట్లాడాలనీ, వారి జీవన విధానంచూసి ప్రేరణ పొందాలని ఏదో పొరుగువూరులో వున్న రచయితను కల్సుకోవాలంటే డబ్బు కావాలి డబ్బు ఖర్చు అవుతుందంటే నాశ్రీమతి ససేమిరా వద్దంటుంది

అదృష్టవశాత్తు నేను వుండే వూళ్లోనే ఓ రచయిత ఉన్నట్టు తెలుసుకున్నాను ఈమధ్య ప్రతి పత్రికలోనూ అతని కథలు పడుతూ వున్నాయి అతని కథలు చదవి నేను ముగ్ధుడనయ్యాను సమాజంలోని దళితవర్గమంటే అతనికి ఒక ప్రత్యేకమ్మైన శ్రద్ధ ఎంతో చిత్తశుద్ధితో రాస్తాడు మనం సమాజంలో అట్టడుగున వున్నవాళ్లపట్ల ఎంత అమానుషంగా ప్రవర్తిస్తున్నామో అని ఆలోచిస్తాను అతని రచనే నన్ను ఆలోచింపచేస్తుంది

నిన్ననే అతని మరో కద చదివాను తాలింపు శనగలమ్ముకునే ఓ కుర్రాడు కథ స్కూలుకు వెళ్లవల్సిన వయస్సు ఇంటి పరిస్థితులు బాగుండక యిల్లు యిల్లూ తిరిగి రోజుకో రూపాయో రెండు రూపాయిలో సంపాదిస్తూ వుంటాడు ఓరోజు అతను ఓ వీధిలో శనగలమ్ముతూ వుంటాడు కొందరు పిల్లలు ఆడుతూ వుండటం చూసి అతనికీ ఆడాలనిపిస్తుంది

అతడు ఆట ధ్యాసలో పడతాడు ఇంతలో కొంతమంది తుంటరి పిల్లలు అతని శనగలు తినివేస్తారు వాళ్ల అమ్మా నాన్న కొడతారని ఆ శనగలమ్ముకొనే పసివాడు ఏడుస్తూ వుంటాడు ఆ తుంటరి పిల్లలు తల్లి తండ్రులకు మొరపెట్టుకుంటాడు 'మా పిల్లలతో ఆడి మా వాళ్లకు దొంగతనం నేర్పుతున్నావు' అంటూ వాళ్ళు ఆ పసివాణ్ణే కొడతారు రచయిత ఆ దృశ్యాన్ని కళ్లకు కట్టినట్టు వర్ణిస్తాడు అది చదివిన తర్వాత నా మనస్సు చలించిపోయింది ఈరోజు మా ఆఫీసు 'లంచ్ అవర్‌లో ఈ కథ గురించి ప్రస్తావన వచ్చింది అతన్ని కలవాలని అనుకున్నాను ఎలాగో అడ్రసు సంపాదించాను

చాలామంది కథలు చదువుతారు 'కామెంట్సు' పాస్ చేస్తారు కొందరు రచయిత పేరు చదువుతారు అతడ్ని గురించి అంచనా వేస్తారు అంచనా ఎప్పుడూ వూహకు సంబంధించినదే ఊహ నిజం కాకపోవచ్చు ఊహ నిజమ్మైతే తాను ఏదో సాధించానన్నంతగా పాఠకుడు ఫీలవుతాడు.

ఉదయమే అడ్రసు వెతుక్కుంటూ నేన రచయిత యింటికి వెళ్లాను

నేన వెళ్ళేసరికి నాకంటే ముందుగానే ఒక విజిటరు వరండాలో వున్నాడు ఆ విజిటర్ని గురించి నేను అంతగా చెప్పక్కర్లేదనుకుంటాను అలాంటివాళ్ళు మన దేశంలో చాలామంది వున్నారు చింకి గుడ్డలు, మాసిన గెడ్డం, అస్థిపంజరంవంటి అతని శరీరం,

అతడ్నిచూస్తే వుదయమే వచ్చినట్టు లేదు రాత్రి వరండాలో బస చేసినట్టున్నాడు ఇంత చలిలో రాత్రంతా ఎలా గడిపాడో' అని ఒక్క క్షణం ఆలోచించాను అతడ్ని నిశితంగా చూసాను అతడు ఏమి అనుకున్నాడో ఏమో, వెంటనే తన చింకి చాప సర్దాడు త్వరగా వెళ్ళటానికి వుద్యుక్తుడయ్యాడు

ఇంతలో తలుపు తెరచుకుంది రచయిత బయట కొచ్చాడు రాత్రంతా కథలు రాసి వుంటాడు వాటి ఛాయలు అతని కళ్లలో లోతుగా కనబడుతున్నాయి

రచయిత చూసిన మొదటి వ్యక్తిని నేను రెండవ వ్యక్తి నా ప్రక్కనున్న మనిషి అతని రెండు కళ్లల్లో రెండు భావాలు. ఇలా చెప్పటం తప్పయితే అతని రెండు కళ్లల్లో వేరు వేరు భావాలు నా గురించి తెల్సుకోవాల్సిన తొందర అతనికి కనబడలేదు. అందుకే అతడ్నే మొదట అడిగాడు

ఇది యిల్లా? మున్సిపాలిటీ మరుగు దొడ్డా? ఫుట్ పాత్‌లు లేవూ? ఏ బ్రిడ్జి క్రిందో పడి చావక యిక్కడ తగలపడ్డావేం? ఇది సంసారం చేసే కొంపనుకున్నావా బికారీల లాడ్జి అనుకున్నావా?"

రచయిత ప్రశ్నలకు అతను సమాధానం చెప్పలేదు. గుడ్లప్పగించి చూస్తూ వుండిపోయాడు

తాను అడిగిన ప్రశ్నలకు స్వీకారంగా కానీ తిరస్కారంగా కానీ సమాధానం లభించకపోవటంతో రచయిత సహనం కోల్పోయాడు నా వునికి అతన్ని మరింత రెచ్చగొట్టింది

నీకు చెవుడా? చెప్పేది వినబడటం లేదూ? నీకు నోరు కూడా లేదా? మాటలు రావా?" అంటూ రచయిత తన ఆక్రోశాన్ని గుమ్మరిస్తున్నాడు

రచయిత అరుపులు అతని భార్యను నిద్రలేపినట్టున్నాయి ఆమె బయటకు వచ్చింది భర్త మనఃస్థితి అర్థం చేసుకున్నట్టుంది

పోనీ లెండి! నేను వసారా కడుగుతాను ఎందుకు బిచ్చగాడి మీద అంత కోపం" అంటూ భర్తకు నచ్చ చెప్పబోయింది

ఆమె మాటలు అతడ్ని శమన పరచలేదు

నేను యిందాకట్నుంచీ నెత్తీ నోరూ కొట్టుకుంటూ వుంటే వీడికి ఎంత నిర్లక్ష్యం? మూగ ముండా కొడుకు లాగా మాట్లాడడు! ' అంటూ అతడిపై లంఘించబోయాడు

నేను రచయితను వారించబోయాను ఇంతలో ఆమే ఆ పని చేసింది బిచ్చగాడు బిక్కమొహం పెట్టి మాటలు రావన్నట్టూ వినబడవన్నట్టూ సైగ చేస్తూ అక్కడనుంచి వెళ్లిపోయాడు ఇదంతా క్షణంలో జరిగిపోయింది నేను స్థాణువులా నిలబడి వుండిపోయాను

రచయిత మూడ్" మార్చుకొని సాదరంగా నన్ను లోనికి ఆహ్వానించాడు

'మరోసారి కలుస్తాను' అని చెప్పి బయటకు వచ్చేసాను

శతాబ్దాలుగా మానవుడు ప్రగతి సాధిస్తూ వచ్చాడు ఆ ప్రగతి ఫలితాన్ని అనుభవిస్తున్నది ఎవరు?' అనే ప్రశ్నకు నాకు సమాధానం దొరికింది

నా చూపులు ఆ బిచ్చగాణ్ణి వెతుకుతున్నాయి అల్లంత దూరాన అతడు కనబడ్డాడు చరచర అడుగులు వేస్తున్నాను. కేక వేసి అపుదామనుకున్నా కాని ఏమని సంబోదించాలో అర్థం కావటం లేదు అతడి పేరేమిటో తల్లితండ్రులతోనే పోయింటుంది ప్రపంచానికి అతడు బిచ్చగాడు మాత్రమే

అతడు అప్పటికి మరో స్థావరం వెదుక్కున్నాడు అక్కడ కూర్చుని తన పని తాను చేసుకుపోతున్నాడు అది చూసి నేను చలించిపోయాను గుండెల్లో కెలికినట్టుంది

అతను చేస్తున్న పని సర్వ సాధారణంగా ప్రతి మనిషీ ఎప్పుడో ఒకప్పుడు చూసే వుంటాడు అలా చూసినప్పుడు కొందరు స్పందిస్తారు మరి కొందరు అతి మామూలుగా ఏమీ పట్టనట్టే వుండిపోతారు రాత్రి ఎవరో పారేసిన ఎంగిలి ఆకులు చెత్తకుండి లోంచి పెళ్లగించి తీస్తున్నాడు అతని చుట్టూ నాలుగైదు కుక్కలు చేరాయి

నేను సాటి మనిషిగా నా పని చేశాను అతడు చేస్తున్న పని ఒక క్షణం ఆపి నా వంక చూశాడు చూపులో ఏదో ఓ మెరుపు మెరిసినట్టయింది దాని పేరు కృతజ్ఞత కావచ్చు

నేనిచ్చిన కండువా, కాస్తంత చిల్లర ఓ పెన్నిధి లాగా అతనికి అనిపించినట్టుంది తన రెండు చేతుల్లో జాగ్రత్తగా అతడు పొదివి పట్టుకున్నాడు

ఇది జరిగి చాలా రోజులయింది కాని, ఆ బిచ్చగాడి కళ్లలో ఆ క్షణంలో మెరిసిన కృతజ్ఞతా భావం ఇప్పటికీ నన్ను వెన్నాడుతున్నట్టే అనిపిస్తుంటుంది □

జ్ఞాపకాలు

జ్ఞాపకాల గాయాలను కెలక్కు
మానని పుండ్లయి బాద పెడతాయి
సుప్త భుజంగాల ముందు
నాదస్వరం ఊదకు
పడగ లెత్తిన కలలు
నా మనసునే కాటేస్తాయి
కలల్ని మనసు
అరలలో దాచి
జ్ఞాపకాలపై మరుపును
లేపనంగా పూసి
బ్రతుకుతున్నా యాంత్రికంగా
చీకటి ముసుగులో
వేదన ఒడిలో

—నందం రామారావు

సీరియల్:

జిగి-బిగి

ఎమ్. హరా

(గత సంచిక తరువాయి)

ఆ రోజు సాయంకాలం నలుగురు ప్రేమికులు సత్రకాయ సమేతంగా హోటల్లోకి దూరారు ఫామిలీ రూంలో చతికిల బడ్డారు బారీగా టిఫెన్లకి ఆర్డర్ యిచ్చారు ఆ రూంలో వొక టేబుల్, అయిదు కుర్చీలున్నాయి అందుకే వారి గళాలు బిగ్గరగా మ్రోగుతున్నాయి

నేనిక కూలి పనులు చేయవలసిన పనిలేదు అతి త్వరలో నాకు కమ్మటి ఉద్యోగం రాబోతున్నది అంటూ వూరించింది అమ్మడు

నీకా? ఉద్యోగమా? నల్లులు కుట్టకపోయినా అనీజీగా ఛైర్లో కదిలాడు అబ్బాయి

అవును నాకే ఉద్యోగం రాబోతున్నది రెండు నెలల జీతం వదులుకుంటే జాబ్ యిస్తారుట కుటుంబరావుగారు

ఎవరా కుటుంబరావు? ఏమా కద ప్రశ్నార్థకంగా సౌబాగ్యవతి బుట్టలో లాకులు కదిలాయి

కద కాదు నిజం శ్రీ కుటుంబరావు ఉబయానందంగారికి స్వయానా స్నేహితుడు ఆయన హైదరాబాద్‌లో ౩ డి ఆఫీసులో మేనేజర్‌గా పని చేస్తున్నాడు ఆ ఆఫీసుకి వచ్చే మహాలయ అమావాస్య నాటికి కొత్తగా నాలుగు క్లర్క్స్ పోస్టులు వస్తున్నాయిట మేనేజర్ వాటాకి వొక పోస్టు వస్తుందిట రెండు నెలల జీతం వదులుకుంటే ఆయన ఉద్యోగ మిస్తారని ఉబయంగారు చెప్పారు రికమండేషన్ లెటర్ తీసుకుని వచ్చే దశమినాడు నేను హైదరాబాద్ వెళ్తున్నాను అంటూ మంచి నీళ్లు తాగింది అమ్మడు

సెంట్రల్, స్టేట్, స్థానిక నాయకులకీ, ఆఫీసర్స్‌కి పలనా నిష్పత్తిలో ఖాళీగా వున్న పోస్టులు పంచేశాం యితర వివరాలకి వారిని సంప్రదించమని పత్రికా ముఖంగా ప్రకటిస్తే నిరుద్యోగులకి అప్లై చేసే ఖర్చులు తప్పుతాయి కసుస్రమన్నాడు అబ్బాయి బాహాటంగా దోపిడీ చేయడం ఆటవికం అనాగరికం అందుకే నాగరికుడు వెర్రి ప్రజల కన్నుగప్పి దోచుకుంటాడు సౌబాగ్యం సమర్థన

మనం కళ్లు అప్పగించి చూస్తున్నంతకాలం ఈ దోపిడీ సజావుగా సాగిపోతూనే వుంటుంది మన ఆలోచనల్లో యవ్వనపు వేడీ, సమసమాజ సౌందర్యపు లాలస వుంది క్రియలో మాత్రం వార్ధక్యం వుంది కర్మవుంది అబ్బాయి ఈసడింపు అది సరేలే నీ ప్రేమ పరీక్షించడానికి వచ్చే సప్తమినాడు మి నాన్నగారు వస్తున్నారుట అమ్మాయి బయం

కావాలని మా బాబయ్య నిన్ను హైదరాబాద్ పంపిస్తున్నాడా? సౌబాగ్యం అనుమానం నేనూ హైదరాబాద్ వెళ్లాలి జూనియర్ కాలేజీలో ఇంటర్వ్యూ వుంది సన్నగా గొణికాడు చిరంజీవి అయితే మనం నలుగురం కలిసి హైదరాబాద్ చెకేద్దాం యిక్కడ మా బాబయ్య ఆట కట్టు అంటూ చప్పట్లు చరిచింది సౌబాగ్యం

ఆగండి మీ అందరికన్నా ముందుగా నేనీ రాత్రికే హైదరాబాద్ వెళ్తున్నాను రేపు పెళ్లి చూపులకి అటెండ్ కావాలి అంటూ మధ్యలో అందుకున్నాడు సత్రకాయ

నువ్వు హైదరాబాద్ వెళ్తున్నావా అయితే మాకో మంచి యిల్లు కిరాయికి చూడరా ఏ క్షణంలోనైనా మేం హైదరాబాద్‌కి రావచ్చును సాలోచనగా అభ్యర్థించాడు చిరంజీవి

నేను చూడవలసిన పనిలేదు మలక్‌పేటలో మా అక్కయ్యగారిల్లు ఖాళీగానే వుంది రేపే ఆ యింటిని మీకోసం బుక్ చేస్తాను అబయమిచ్చాడు సత్రకాయ

శుభం హైదరాబాద్‌లో విడిది ఏర్పాటయింది యిక యిక్కడ నాటకం రక్తి కట్టించాలి మనం వెంటనే నాటకం ప్రారంభించాలి మీ పోర్షన్స్ యిస్తాను బాగా బట్టీ పెట్టండి అంటూ అంతవరకూ వొళ్ళో పెట్టుకున్న ఫైలుని టేబుల్‌పై పెట్టాడు చిరంజీవి ముందు జాగ్రత్తకోసం నాలుగు దిక్కులా చూసిన అతని నోటి మాట రాలేదు మిగతా నలుగురి చేతుల్లోవున్న మైసూరుపాక్ ముక్కలు నోటి దగ్గరే ఆగాయి

ఆ ఫామిలీ రూంలో నాలుగు దిక్కుల్లో చూడ ముచ్చటగా నిల్చున్న పది పన్నెండు జంటలు అతికష్టంగా కాఫీ చప్పరిస్తూ టిఫెన్లు మింగుతున్నాయి కొంతమంది తలలపై మంచినీళ్ళ గ్లాసు లుంచుకున్నారు బుజాలపై సాంబారు, చట్నీల గిన్నెలుంచుకుని, ఎడమచేత్తో వడల ప్లేటుని పట్టుకుని చాలా కష్టపడి తింటున్నారు చాలామంది గోడ కుర్చీలువేసి, వొంగుని రక రకాల బంగిమల్లో బహుకొద్దిమంది కాఫీ తాగుతున్నారు మరికొందరు హాయిగా నేలపై కూర్చుని పలహారాలు తింటున్నారు

అయిదు కుర్చీల సంభాషణ ఫాలో అవుతున్న ఓ అత్తచాటు కోడలి మొగుడు బాబులూ అమ్మలూ నాటకం యిక్కడే ప్రారంబిస్తారా? నాకూ, మా ఆవిడకి నాటకానుబవం వుంది మీరు లేచి ఆక్టింగ్‌కి రెడీ కండి నేనూ, మా ఆవిడా యించక్కా కుర్చీల్లో కూర్చుని 'పరా బ్రహ్మ పరమేశ్వర' గీతం ఆలపిస్తూ కాఫీ తాగుతాం అంటూ పరిహాసం చేస్తూనే సాంబారుతో తడిసిన షర్ట్‌ని పిండుకోసాగాడు

మేకప్ రూంలో వైట్ కోటింగ్ యిచ్చినట్లు తెల్ల ముఖాలు వేశారు అబ్బాయి అండ్ కో వాళ్ళు లేవగానే కుర్చీలు ఆక్రమించడానికి పోటీ పడుతున్నాయి పొంచి వున్న జంటలు

బాబులూ అమ్మలు నా మొరాలకించండి యిప్పటికే చాలా ఆలశ్యమయింది చేపల మార్కెట్లో నాలుగు చేపలు తేడానికి యింత ఆలిశ్యమా? నువు బరితెగించావే మొగుణ్ణి కొంగుకి ముడేసుకుని ఎక్కడెక్కడ కులికావే తైతక్కలాడావే అంటూ నన్ను రాచి రంపాన్న పెడుతుంది మా అత్త హోటల్లో నేనూ, మావారు ఎదురెదురుగా కూర్చుని కాఫీ తాగాలనే ముచ్చటతో,

జరిగిన కథ–4 : సీనియర్ క్లర్క్స్ పరీక్ష రాయడానికి వెళుతున్న అమ్మాయికి అదే పరీక్ష రాయడానికి వెళుతున్న అబ్బాయి పరిచయం అవుతాడు 'ప్రజాసేవ కంపెనీ' నడుపుతూంటాడు ఉభయానందం నాలుగు పుష్కరాలు దాటినా బ్రహ్మచారిగానే ఉన్న ఉబయం తన పినతల్లి మనుమరాలు సౌబాగ్యవతిని చేరతీసాడు సౌబాగ్యానికి పెళ్లి చేసి ఆమె బర్తని దత్తత చేసుకోవాలని ఉభయం కోరిక సూర్యనారాయణ మనుమరాలు అమ్మాయి బి ఎ పాసై ఉద్యోగాన్వేషణలో ఉంది సౌబాగ్యం చిరంజీవి ప్రేమించుకున్నారు అమ్మాయిఅబ్బాయి ప్రేమించుకున్నారు సౌభాగ్యవతి పేరుతో అబ్బాయి రూముకి వెళ్లిన అమ్మాయి అతనికి ఉభయానందం పథకం వివరించింది అంతా విన్న అబ్బాయి ఇదంతా తన నాన్న ఆడుతున్న నాటకమేనని తన కదంతా చెప్పసాగాడు అబ్బాయి తండ్రి ప్రజాపతి దగ్గరకి . వెళ్లి అబ్బాయి తన కోడలు సౌభాగ్యవతిని ప్రేమిస్తున్నాడని చెప్పాడు ఉబయం ఉబయం పెద్ద ఎత్తులో వ్యూహం పన్నుతున్నాడని పసిగట్టిన ప్రజాపతి తను వచ్చి అబ్బాయి ప్రేమను పరీక్ష చేసి పెళ్లి చేస్తానని చెప్పాడు

చేపల మార్కెట్ పేరుతో మా అత్తని మస్కాకొట్టి యింటినుంచి బయటపడ్డ, యిక్కడిలా ఏడుస్తున్నాం అంటూ జడని విదిలించింది అత్తచాటు కోడలు ఆవిడ జడలోంచి పావులీటరు కాఫీ జలజలా రాలింది

యిక ఎటువంటి ఆలశ్యం చేయకుండా నలుగురు ప్రేమికులు వ్లస్ సత్రకాయ బయటికి పరిగెత్తారు

'బిల్లు బిల్లు గొంతు చించుకున్నాడు ప్రొప్రైటర్

వాళ్ళని పిలవకండి ఆ బిల్లు నేనే యిస్తాను అంటూ ఏడ్చేశాడు ఓ మొగుడు

12

తిథులు మారుతున్నాయి అబ్బాయిని కలవాలంటూ ఉభయం కన్నుగప్పి చిరంజీవితో షికార్లు చేసేది సౌభాగ్యవతి నాలుగు గోడల మధ్య ప్రేమ వేడిక్కితే ప్రమాదమని, బహిరంగ ప్రదేశాల్లో ఆ ప్రేమ నలుగురి కళ్ళుల్లో పడితే చల్లగా కలకాలం బ్రతుకుతుందని సౌభాగ్యవతి రాకపోకలపై ఎటువంటి ఆంక్ష విధించలేదు ఉభయం అడపాదడపా ప్రజాసేవ కంపెనీకి వచ్చే అబ్బాయి ఉభయాన్ని వుబ్బేసి సౌభాగ్యం చేతి కాఫీ తాగేవాడు ఆమె వెంటరాగా అమ్మడు పోర్షన్‌లోకి దూరేవాడు ఉభయం తప్పుపట్టేవాడుకాదు ఏదో విధంగా ప్రేమ జంటలు రోజూ కలుస్తూ ప్రజాపతి రాకకోసం ఎదురు చూడసాగారు

ఆరోజు వుదయం తొమ్మిది గంటలకే అబ్బాయి రూంకి చేరుకుంది అమ్మడు

అబ్బీ మేలుకో నీ కోసం కాఫీ వేడి వేడిగా రెడీగా వుంది నీతో మార్నింగ్‌షో చూడాలని ముచ్చటపడి వచ్చింది అమ్మడు వేగంగా మేలుకో–" అంటూ రాగం తాళం లేకుండా అమ్మడు మొరటుగా తట్టి లేపేసరికి, ముఖానికున్న ముసుగు తొలిగించి కళ్ళు తెరిచాడు అబ్బాయి

ఉదయిస్తున్న సూర్యుడిలా నుదుట ఎర్రని తిలకం, పొగమంచులో తడిసిన కాటుక కన్నుల మిల మిలలు పసిడి రంగు చీరెలో ముద్దబంతి పువ్వులావున్న అమ్మడిని చూడగానే అమిత మోహంతో నువ్వా అమ్మీ యింత ప్రొద్దున్నే అంటూ దుప్పటిని పూర్తిగా తొలిగించి కూర్చున్నాడు అబ్బాయి

నీకో శుభవార్త చెప్పాలని ఆఘమేఘాలమీద వచ్చాను నువ్వేమో ముసుగుపెట్టి మొద్దు నిద్ర బోతున్నావు దొంగలొచ్చినా యింతేనా

దొంగలు దోచుకోవడానికి నా దగ్గరేముంది? నన్ను నిలువునా దోచేసి ఎక్కడో దాచేశావు ఎక్కడ దాచావు చెప్మా–' అంటున్న అబ్బాయి చేతులకి హుషారు హెచ్చింది 'దూరం దూరం ముందా జిడ్డు పాచి ముఖం కడుక్కో తలుపులు బార్లా తెరిచి పడుకున్నావు రాత్రి కల్లోకి ఏ పిల్ల వచ్చింది గడుసుపిల్లే నీ క్రాఫ్ అంతా చిక్కులు పడేట్టు గజిబిజిగా చెరి పేసింది – దూరం ఏమిటా దేవేంద్రుడి చూపులు –" అంటూ అతనికి అందకుండా రూం బయటికి గంతేసింది అతను బాత్‌రూంలోకి దూరాడు

దొంగలు దోచుకోవడానికేమున్నాయా? అప్పుడే మరిచి పోయానా? కరివేపాకు రెమ్మలు, అరిటి ఆకులు, ములగకొమ్మలు, జామ పిందెలు, [illegible]ది పూతని వొకటికి నాలుగుసార్లు లెక్కించి నీ కష్టించి కుటుంబ సమేతంగా కాశీయాత్రకి వెళ్లాడు పరంధాముడు ఆయన గంగలో మునిగి తిరిగి వచ్చేసరికి–

ఆమె వాగ్ధోరణికి అనకట్టకడుతూ వచ్చిన అబ్బాయి టవల్‌తో ముఖం తుడుచుకుంటూ అన్నాడు



జిగిబిగి

"పరగడుపున ఆ పరంధామ పురాణ పారాయణ చేయకు ఆయన కాశీ యాత్ర మన ప్రేమని పెంచింది యింతకీ ఏమిటా శుభవార్త. మా నాన్న ఈ రోజు వస్తున్నట్లు కాకి కబురు అందిందా

లేదు నన్ను నాలుగైదు రోజుల్లో హైదరాబాద్ పంపిస్తున్నాడు ఉబయం" అంటూ టిక్కుగా పిట్టగోడపై కూర్చుంది అమ్మడు

'నీకిది శుభవార్తా కర్మ కర్మ "

"అబ్బీ అబ్బీ ఆటోలోంచి దిగుతున్నది కొంప తీసి మీ నాన్నకాదు కదా" అందామె రోడ్డుకేసి చూస్తూ

"కొంపలుతీసే మా నాన్న ఆయనే మావా అల్లుళ్లంచు జరీ కండువా, చేనేత పాలిస్టర్ లాల్చీ, ముతక పంచి, గోల్డ్ ఫ్రేమ్ కళ్ళద్దాలు, నూనె కారుతున్న బట్టతలని కప్పేసిన శుద్ధ టర్కిన్ టోపీ ఎల్లవేళలా నోట్లో ఆడుతున్న టాబ్లెట్స్ అక్షరాలా ఆయన మా నాన్నే యిందులో ఎటువంటి అనమానం లేదు ఆయన కంట పడక మునుపే మనం రూంలోకి జారుకుంటే మంచిది నేనింతవరకు కాఫీ తాగలేదు యిప్పుడే రావాలా మా నాన్న అంటూ రూంలోకి పరిగెత్తాడు అబ్బాయి

'కష్టాలన్నీ యిలానే చెప్పీ చెప్పకుండా వస్తాయి కాఫీ ధ్యాసలోపడి నీ పోర్షన్ మరిచిపోకు స్టార్ట్ యాక్టింగ్" అంటూ అమ్మడు కూడా రూంలోకి వచ్చింది

అమ్మడు అపర సత్యభామలా నడుంపై చేతులుంచి, బుగ్గనున్న చుక్కంత పొగరుగా నిల్చుంది ఆమె కాళ్ళ దగ్గర, మోకాళ్ళపై కూర్చుని కాపీ చప్పరిస్తున్న అబ్బాయి భగ్న ప్రేమికుడి ఫోజు పెట్టాడు

చప్పుడు చేయకుండా మేడమెట్లెక్కి పెద్ద పులిలా వచ్చిన ప్రజాపతి, రూంలోకి అడుగుపెట్టకుండా గండుపిల్లిలా గుమ్మంల్లోంచి లోపలికి తొంగిచూస్తూ అబ్బాయీ అమ్మాయిల సంభాషణ ఆసక్తిగా వినసాగాడు

"నువ్వు కాళ్లా వేళ్లా పడి కడివెడు కన్నీరు కార్చినా నేను పంచదారలా కరగను నువ్వేదో నలకూబరుడంత అందగాడివని మోజుపడి ప్రేమించలేదు కుబేరుడి వారసుడవని ప్రేమించాను తండ్రిని కాలదన్ని వచ్చిన అఫ్టరాల్‌ని నిరుద్యోగ ప్రేమ బిచ్చగాడివని యిప్పుడే తెలిసింది మా బాబయ్య నన్నీ పెళ్లి వుచ్చులో బిగించినా నేను తప్పించుకుని పారిపోగలను ప్రేమా, పెళ్ళి లేకుండా బ్రతకగలను గానీ డబ్బూ, పదవీ లేకుండా వూపిరి కూడా పీల్చలేను అయామ్ సో సారీ అబ్బీ బై బై నా కాళ్ళు వదులు అర్జంటుగా బాగా డబ్బున్న రాజకీయ యువరాజుని ప్రేమించాలి నన్ను వెళ్ళనీ అంటూ రుస రుసలాడుతూ, కదం తొక్కుతూ అబ్బాయి చేతిలోని కాఫీ కప్పుని తన్నేసింది అమ్మడు

'నిక్షేపంలాంటి కమ్మటి చిక్కని కాఫీ నేలపాలయింది అమ్మీ గ్రామ దేవత పూనినట్లు కదంతొక్కుతూ చిందులు వేయకు జారిపడగలవు అయినా నీకిదేం పాడుబుద్ధి అమ్మీ కమ్మటి కాఫీ- అంటూ పిసరంత కోపంగా తలపై కెత్తాడు అబ్బాయి

నెప్పి లేకుండా అతని జుత్తుని కసికసిగా పీకుతూ నోర్మూయ్ నిన్నటి వరకు భాగ్యం భాగ్యం నా జీవన సౌభాగ్యం అంటూ ముద్దు ముద్దుగా అరిచి, యిప్పుడేమో కాపీ మైకంలో పని మనిషిని కేకేసినట్లు అమ్మీ అమ్మీ అంటూ రంకె వేస్తావేం కర్మ కర్మ యిదేనా తాగే సమయం అంత మతిమరుపైతే ఎలా అబ్బీ వొళ్ళు దగ్గరుంచుకుని గతాన్ని గుర్తుకుతెచ్చుకో మళ్ళీ అంటున్నాను నా కాళ్ళు వదులు నన్ను వెళ్ళని అంటూ కాళ్ళని విదిలించింది అమ్మడు

ప్రజాపతి ముందు ఆడవలసిన నాటకం రాసి అమ్మాయికీ అబ్బాయికిచ్చాడు చిరంజీవి యిద్దరూ పోర్షన్స్ బట్టీ పట్టి అప్పగించారు అబ్బాయి తన కాళ్ళని పట్టుకోకపోయేసరికి వొళ్ళుమండిన అమ్మడు కాపీ కప్పుని తన్నేసింది కాఫీ గతప్రాణమైన అబ్బి నేలపాలైన కాపీని చూస్తూ తన పోర్షన్ మరిచిపోయాడు

అందుకే అమ్మడు అతని జుట్టు పీకి సన్న సన్నగా చివాట్లు పెడుతూ తన డైలాగులు రిపీట్ చేసింది

బాగ్యం బాగ్యం నా సౌభాగ్యం నన్ను విడిచి వెళ్ళకు నువ్వు కాదంటే నీ కాళ్ళ దగ్గరే తల బ్రద్దలు కొట్టుకుంటాను నా రక్తంతో నీ పాదాలకి పారాణి పెడతాను ఆవేశపడకు బాగ్యం నా మొరటు చేతుల్లో నలుగుతున్న లేత తమలపాకులాంటి నీ పాదాలు కందిపోతున్నాయి కమిలిపోతున్నాయి నా మాట విను భాగ్యం నీతికి మారుపేరైన మా అమ్మ మాట వినలేదు మా నాన్న మా నాన్నలో మార్పుని తీసుకురాలేక కృంగి కృశించి కన్నుమూసింది మా అమ్మ మా నాన్న అక్రమంగా ఆర్జించిన ఆస్తి, వంశపారంపర్యపు జబ్బులాంటి సర్పంచ్ పదవి నాకు తృణప్రాయం అందుకేమా నాన్నకి దూరమైనాను మన ప్రేమే మనకి పెద్ద గడ్డివామి ఆ వామిలో హాయిగా పొర్లుదాం ప్రేమించుకుందాం కాపురం చేద్దాం మనకీ పెద్దలతో ప్రమేయంలేదు అంటూ ఆపసోపాలు పడుతూ తన పోర్షన్ అప్పగించాడు అబ్బాయి

గడ్డిలో పొర్లేవి పశువులు సెక్స్ సైన్స్‌ని అభ్యసించకుండానే అవి సహజంగా సెక్స్‌ని అనుభవించగలవు కష్టజీవికి ఎల్లవేళలా సెక్స్ కోరికలు జనించవు కానీ మనలాంటి ప్రేమికులకి సెక్స్ ఎడ్యుకేషన్ అవసరం?' బ్రాందీ బాటిల్స్, కేబరా డాన్స్‌లు, ప్లేబాయ్‌లు లేకుండా మన ప్రేమ బట్టవిప్పి బహిరంగపడదు ఏతావాతా నేను చెప్పేది ఏమిటంటే డబ్బు లేకపోతే ప్రేమ పొసగదు ఈ లోకంలో నీతిగా, నిక్కచ్చిగా కష్టపడి బ్రతకాలనే సత్యకాలపు ఆలోచనలు నీవి ఈ భూలోకంలో నీతిగా బ్రతికితే చచ్చిన తరువాత స్వర్గలోక సుఖాలు లభిస్తాయనే ఆశ నీకు లేకపోలేదు వుందో లేదో తెలియని స్వర్గలోకంకోసం ఈ లోకంలో ఆనందమయమైన అవినీతి జీవితం విడనాడడం అవివేకమంటారు మీ నాన్న నాకోసం అవినీతిగా బ్రతకలేవా? సత్యాన్నీ, ధర్మాన్ని వదలలేవా"

ప్రజాపతికి అనిజీగావుంది వాళ్ళ సంభాషణవల్లకాదు ఆయన బట్టతల బార్డర్‌లో కాపురం చేస్తున్న పేలు చికాకు పరుస్తున్నాయి పేలని కుక్కితే ఆ చప్పుడుకి తన వునికి బయటపడుతుందని భయపడుతున్నాడు చాటుగా ఆ ప్రేమికుల మనోభావాలు పసిగట్టాలని, పేలని హత్య చేయలేక చికాకు పడుతున్నాడు

ప్రాణ బయం లేనంతవరకు నీకోసం నేనే...ా చేస్తాను భాగ్యం ప్రేమకోసం, ఆస్తిని, అప్పుని, చివరికి భార్యాపిల్లల్ని కూడా త్యాగం చేసిన ప్రేమికులు కోకొల్లలుగా ఈ ప్రపంచంలో వున్నారు నేనూ వారి కోవలోకే వస్తున్నాను నీ ప్రేమకోసం, నీతీ, న్యాయం, ధర్మం, వగైరా పదాల్ని నల్లనువ్వుల సాక్షిగా వదిలేస్తున్నాను ఆత్మవంచన చేసుకుని నీ ప్రేమకై అవినీతిపరుడిగా బ్రతుకుతానని వాగ్దానం చేస్తున్నాను '

వెరీగుడ్ ఈ శతాబ్దపు లవర్ అంటే యిలా వుండాలి మా నాన్న దుర్మార్గుడు అరెస్టు చేస్తానని మారం చేయకూడదు అన్యాయాలు, అత్యాచారాలు విరివిగా చేస్తూ ఆస్తిని కూడబెట్టాలి ఎన్నికల్లో పోటీ చేసి బక్కపాలెన్ని ఏలాలి అంటూ తన పోర్షన్‌కి మంగళం పాడింది అమ్మడు

"ఆఫ్టరాల్ మా వూరికేకాదు నీ ప్రేమ అండతో, మా నాన్న పాపిష్టి డబ్బుతో ఈ ప్రపంచానికే ప్రసిడెంట్ నవుతాను" అంటూ ఛాతిని పెంచేసి వెనక్కి తిరిగి తండ్రికేసి దొంగ చూపులు చూశాడు అబ్బాయి

"శభాష్‌రా అబ్బీ శభాష్. నీలాంటి పుత్రుణ్ణి కన్నందుకు నా జీవితం ధన్యమైంది" అంటూ సుమతిశతకం పద్యంలో వున్న ఉత్సాహంతో పరిసరాలు మరిచి చప్పట్లు చరిచాడు ప్రజాపతి.

"మీరా నాన్నా ఎప్పుడొచ్చారు. చాటుగా మా మాటలన్నీ విన్నారా?" అన్నాడు అబ్బాయి యాంత్రికంగా

"పత్తేదారులా పొంచి వుండి అంతా విన్నారా ఉభయం చెప్పింది నిజం. శుభం" అంటూ ఆయన రూంలోకి వచ్చారు.

"నమస్కారం మావయ్యగారు. వెంటనే కాళ్ళు కడుక్కునిరండి. మీ పాదాలకి భక్తిపూర్వకంగా నమస్కరిస్తాను" అతి వినయ విధేయతలు వొలకపోసింది

జిగిబిగి

అమ్మడు

పాతకాలపు గౌరవాలకిప్పుడు తొందరేమొచ్చింది ముందు మా నాన్నని కాఫీ తాగనీ' అంటూ దీర్ఘాలుతీస్తూ కాఫీని కప్పులోకి వొంపసాగాడు అబ్బాయి

ఎండనపడి వచ్చిన వారికి ముందు మంచినీళ్ళు యివ్వాలంటాడు మా తాతయ్య మావగారిచేత నీళ్ళు తాగిస్తాను" గారాలుబోతూ ముద్దు ముద్దుగా అంది

ఎవరమ్మా మీ తాతయ్య" ప్రజాపతి సందేహం

సూర్యనారాయణగారు '

ఆయన మీ ఉభయం బాబయ్యకేమవుతారు "

ఉబయంగారు నాకు బాబయ్యకాదండి మామయ్య "

'మావయ్యా కళ్ళు చిట్లించాడు ప్రజాపతి

అవునండి మగపిల్లాడిని పెంచుకుంటే రేపు వచ్చే కోడలుపిల్ల అతగాడిని కొంగుకి ముడేసుకుని తనకి సరిగ్గా తద్దినాలు పెట్టనీయదనే భయంతో ముందుగానే జాగ్రత్తపడి నన్ను పెంచుకుంటున్నారు ఉభయంగారు నా మొగుడే ఆయనకి కొడుకు "

యిక చెప్పకు భాగ్యం విషయం అర్థమయింది తలకొరివికోసం తాపత్రయపడుతున్నాడు ఉభయం ఈ దేశంలో యిదో పిచ్చి "

'అవును నాన్నా మీకేమో అధికారపు ఉన్మాదం ఉభయంగారికి కర్మకాండల పిచ్చి శ్రీమతి సాధ్విగారికి సన్మానాల వెర్రి" కసికసిగా అంటూ కుతితీరా కాఫీ తాగుతున్నాడు అబ్బాయి.

మా బాబయ్యమీద ఏనుగు పడినా సహిస్తానుగాని మామయ్యగారిమీద దోమ వాలినా వూరుకోను రోకలితో చంపేస్తాను" అంటూ ప్రజాపతిని ఉబ్బేసింది అమ్మడు

రేపు మీ యింటికి వెళ్ళాలమ్మా ఉభయం వూళ్ళోనే వున్నాడా?"

ఆయన ప్రశ్నలకి జవాబులు చెబుతూనే కాఫీ గ్లాసులో నాలుగు నిద్ర మాత్రలు కలిపింది అమ్మడు

13

పాపా మీ మమ్మీ వున్నారా అంటూ డ్రాయింగ్‌రూంలోకి ప్రవేసిస్తూ సాక్షాత్ శ్రీమతి సాధ్వినే కొంటిగా ప్రశ్నించింది సౌభాగ్యవతి

సోఫాలో కూర్చుని ఇంగ్లీషు మాగ్జైన్‌లో బొమ్మలు మాత్రమే చూస్తున్న సాధ్వి పూరీలా పొంగి పెళ్ళికాని పిల్లలా సిగ్గుపడుతూ అంది

మీకెవరు కావాలి! అసలు మీరెవరు?

మీ మమ్మీ శ్రీమతి సాధ్విగారు నాపేరు సౌభాగ్యవతి

'కూర్చోండి నేనే శ్రీమతి సాధ్విని మీ కంటికి నేనింకా స్వీట్ సిక్స్‌టీన్‌లా కనబడుతున్నానా

ఓ మై గాడ్ మీరేనా ప్రమద మండలి స్థాపకాధ్యక్షులు మీరేనా అనాథ శరణాలయం శెకరెట్రీ మీరేనా విడోస్ హోమ్ ట్రెజరర్ మీరేనా లేడిస్ యూత్ లేడీస్ క్లబ్ డైరెక్టర్ మీ గురించి ఘనంగా చదివాను గిట్టనివాళ్ళు చెప్పగా మీ గురించి పిసరంత వెగటుగా విన్నాను యింతవరకు మిమ్మల్ని చూసేకాలం, కర్మ కలిసి రాలేదు నేడు నా కర్మ పరిపక్వమయింది మిమ్మల్ని చూశాను మిమ్మల్ని మూడు కాళ్ళ ముసలమ్మగా వూహించుకున్నాను నాకన్నా చిన్నవారే ఫెంటాస్టిక్" అంటూ కుప్పలా సోఫాలో కూలి కళ్ళు మూసుకుంది సౌభాగ్యం

ఆ చప్పుడుకి లోపల గదిలోంచి వచ్చిన చిరంజీవి "మమ్మీ ... ఎవరీ సౌభాగ్యవతి ఎందుకిలా మొదలు నరికిన చెట్టులా కూలిపోయింది వుమెన్ వెల్ఫేర్ పేరిట ప్రజాధనంతో నువ్వు చేయించుకున్న నగలుచూసి

మూర్ఛపోయిందా? లేక అయిదువేలు ఎదురిచ్చి నువ్వు చేయించుకున్న సన్మానాల ఫోటోలుచూసి నొమ్మసిల్లిందా? లేక నీ అందాన్ని చూడలేక కళ్ళు మూసుకుందా? అంటూ హడావిడిగా గాబరాపడుతూ సౌభాగ్యానికి చేరువైనాడు

ఔరా హత విధి నిన్నేమందును ఈ చిరంజీవి మీ అబ్బాయా? యింత పెద్ద యువకునికి మీరు మమ్మినా?' ఆశ్చర్యంగా కళ్ళు తెరిచింది సౌభాగ్యం

అంతవరకు పూరీలా పొంగిన సాధ్వి యిప్పుడు చపాతిలా అణిగి కోపంగా అంది

మా అబ్బాయి నీకెలా తెలుసు?'

'అదో పెద్ద జరిగిన కథ మిష్టర్ చిరంజీవి అయామ్ ఆల్‌రైట్ యిక్కడ వున్నట్టు నాకు కాఫీ తేగలరా' అందమైన పువ్వుల చూపులు అతనిపై రువ్వింది

విత్ ప్లజర్ మా భాగ్యం- హమ్మింగ్ చేస్తూ యింట్లోకి వెళ్ళాడు

ఎవరు నువ్వు? మా చిరంజీవి నీ కెలా తెలుసు? ఏమిటా దాష్టికం నా యింట్లో నా కళ్ళెదుటే ఏమిటీ జులాయి వేషాలు ' కళ్ళెర్రచేసి గొంతు పెంచింది సాధ్వి

'ప్రజాసేవ కంపెనీ ఓనర్ మా బాబయ్య

'నువ్వు ఉభయం తాలూకా మనిషివా'

అవును ప్రస్తుతం నేను యువరాణి సంయుక్తకి పర్సనల్ సెకరెట్రీని" అంటూ అతి టిక్కుగా చిరంజీవి తెచ్చిన కాఫీని అందుకుంది

"ఎవరా యువరాణి"

' సామర్లకోట మహారాజా వారి ఏకైక పుత్రిక"

ఎక్కడుందా కోట"

'సామర్లకోట చాలా చిన్నవూరని మహారాజా వారు బెజవాడలో పెద్ద భవంతి కట్టించారు శ్రీవారికి కోయంబత్తూరులో ప్రింటింగ్ ప్రెస్ వుంది స్విస్ బాంక్‌లో అప్పుంది వైజాగ్ రేవులో వజ్ర వైఢూర్యాల స్మగ్లింగ్ వ్యాపార ముంది."

ఇరుకు సందు గొందుల విజయవాడలో మీ రాజావారికి కోటలాంటి పెద్ద భవంతి వుందా? బాంక్‌లో అప్పుందా? స్మగ్లింగ్ వ్యాపారమా?"

నొసటితో వెక్కిరించి నోటితో ఈసడించింది సాధ్వి

బెజవాడ, విజయవాడై ఇరుకైపోయింది. పూర్వం రోజుల్లో బెజవాడ ఆంధ్ర దేశమంత విశాలంగా వుండేది అంత విశాలంగా వుండేది కాబట్టే పెద్దనది కృష్ణ అక్కడ ప్రవహించ గలుగుతోంది. పెద్ద పెద్ద కొండలు, గుట్టలు స్థిర నివాస మేర్పర్చుకో గలిగాయి యివి అబద్ధం కావు కాబట్టి శ్రీవారికి కోటంత భవంతి వున్న మాట నిజం ఆస్తి వున్నవాడికే అప్పు దొరుకుతుంది. అప్పులు అధికంగా వున్నవాడు సూపర్ ఆస్తిపరుడని అర్థం. యికపోతే అధికార, అనధికారుల గొడుగు నీడల్లో, కోటీశ్వరులైన శ్రీ రాజావారు స్మగ్లింగ్ వ్యాపారం చేయక చెట్టుక్రింద వేప పుల్లలు అమ్ముకుంటారా అంటూ సవాల్ విసిరింది సౌభాగ్యం.

ఆమె మాటలు కోతలుగా వున్నా కొంతలో కొంతైనా యాదార్థం వుండి తీరుతుందని అతి తెలిగ్గా నమ్మిన సాధ్వి రాజీ స్వరంతో అంది...

"యింతకీ నీకేం కావాలి "

మీ అబ్బాయి చిరంజీవి గారు

పైరు గాలిలా చల్లగా నవ్వింది సౌభాగ్యం

"ఎందుకు?


"యువరాణి సంయుక్తకిచ్చి పెళ్ళి చేస్తాను "

"సంయుక్తకి కోట వుందో లేదో తెలియదు గాని నీ మాటలు కోటలు దాటుతున్నాయి "

'తొందర పడకండి. తాపీగా అన్ని విషయాలు మీకే తెలుస్తాయి యువరాణి చిరంజీవిని ప్రేమించింది "

"నేను నమ్మను."

"మీ అబ్బాయిగారు మా యువరాణికి రాసిన ప్రేమ లేఖలు నాదగ్గరున్నాయి."



"నేను నమ్మను. ఫోర్జరీ వ్యవహారం."

ఆ ప్రేమికుల డైలాగుల కేసెట్ వినిపించనా"

"నేను నమ్మను. మిమిక్రీ ఆర్టిస్టుల ట్రిక్‌లు "

"హైదరాబాద్ బీచ్‌లో వాళ్ళిద్దరి ప్రేమాయణ ఫోటోలు నా దగ్గరున్నాయి '

"నేను నమ్మను అయినా హైదరాబాద్‌లో సముద్రం ఎక్కడుంది"

'హుస్సేన్ సాగర్ వుందా? లేదా? సాగర్ అంటే సముద్రమని అర్థం "

'నేను నమ్మను యువరాణి మా చిరంజీవిని ప్రేమించిందంటే నేను నమ్మను "

'తప్పుపని చేసిన వారిలా, మెడనరం నెప్పి పుట్టేలా తలని వొంచేసిన మీ అబ్బాయి గారిని చూడండి యిప్పుడేనా నమ్ముతారా లేదా?"

"మావాడు యువరాణిని ప్రేమించాడంటే నమ్ముతాను. కోటికి పడగెత్తిన సంయుక్త, చీకిరి బీకిరి సన్మానిత సాధ్వి పుత్రుణ్ణి వరించిందంటే నేను నమ్మను "

అదా మీ సందేహం నేను హడలి చస్తున్నాను అమ్మయ్య మీరు నా మాట నమ్ముతున్నారు అయితే కాసుకోండి ప్రేమకి కోట అడ్డురాదు. యువరాణి సంయుక్త మా బాబయ్యను కలుసుకోవాలని ప్రజాసేవ కంపెనీకి వచ్చింది. నేను ఆమెని ఆఫీసు గుమ్మం ముందే అటకాయించి అసలు విషయం కూపీ లాగాను మీ అబ్బాయిగారు యువరాణి ప్రేమని అతి నీచాతి నీచంగా తిరస్కరించారు "

వొక్క క్షణం ఆగి గాఢంగా గాలి పీల్చింది సౌభాగ్యం

"ఎంత అప్రదిష్ట. ప్రేమించడం, తిరస్కరించడం అంతా నీ యిష్టమేనా? నేను చచ్చాననుకున్నావా? మాట వరసకైనా నాకీ విషయం చెప్పలేదేం? నువ్విలాంటి తెలివి తక్కువ పని చేశావని నలుగురికీ తెలిస్తే నీకీ జన్మకి పెళ్ళవుతుందా?"

సాధ్వి కోపం ఆకాశమంత ఎత్తు ఎగరలేక భూమ్యాకర్షణ శక్తివల్ల రపీమని చిరంజీవి నెత్తిపై పడింది.

'గుంటూరులో నేనొక అమ్మాయిని ప్రేమించానని చెప్తే మందలించావు. ఆ అమ్మాయి శాఖా, మన శాఖా వొకటి కాదని, నా చెవి నులిమి చివాట్లు పెట్టావు. ఆ పిల్లని ప్రేమించవద్దని శాసించావు ఆ విషయా లన్నీ మరిచి పోయావా మమ్మీ" అంటూ రాగాలు తీస్తూ గారాలు బోయాడు చిరంజీవి.

అభ్యుదయ భావాలు గల మీ మమ్మీ ఈ శాఖల, గోత్రాల, కులాల, మతాల కుమ్ములాటని ప్రోత్సహించరు" అంటూ మధ్యలో అందుకుంది సౌభాగ్యం.

"యింటి తాళం ఎందుకు బద్దలు కొట్టావురా అంటే మీటర్ రీడింగ్ కోసమని దొంగ బొంకినట్టుగా వుంది నీ వ్యవహారం. జీతాలు సరిగ్గారాని బడిపంతులు కూతురు గుంటూరు అమ్మాయి అందుకే నేనా సంబంధానికి సమ్మతించ లేదు కులాలుపోయినా ఫరవాలేదు గానీ ఆర్థిక వ్యత్యాసాలు మాత్రం కలకాలం వుండాలని అందరూ కోరుకుంటారు బాగా డబ్బుతో మదించిన సంయుక్త ప్రేమని కాదనడానికి నీకెలా నోరొచ్చిందిరా. నీకేం దొబ్బుడాయి?"

కొడుక్కి చురకలు వేస్తూ చీదరించుకున్నది సాధ్వి. (ఇంకావుంది)

ఆల్ ఇన్ వన్

తిరుమలశ్రీ

"హౌ యు, మిస్టర్ వెంకట్!" అన్న పిలుపుతో అటు చూసాడు వెంకట్రావ్

మిస్ మార్గరెట్, ఫిలిప్స్ డిపార్ట్‌మెంటల్ స్టోర్ ఎదుట కనిపించారు

హాయ్!' అంటూ మార్గరెట్‌ని గ్రీట్ చేసాడు అతను 'హౌ డూ యూ డూ?"

"ఫైన్, థాంక్యూ!" అందామె

"హలో!' అన్నాడు ఫిలిప్స్ చేయి చాపుతూ

'హలో! అంటూ అతనికి షేక్ హ్యాండిచ్చాడు వెంకట్రావు

మిస్ మార్గరెట్, వెంకట్రావ్‌కి క్లాస్‌మేట్, కొలీగ్గూను ఇరవయ్యేళ్ళుంటాయి ఆ అమ్మాయికి తెల్లగా, పాలరాతి బొమ్మలా వుంటుంది

ఫిలిప్స్ ఆమె బాయ్‌ఫ్రెండ్ ఇంచు మించు ఆమె వయసే వుంటుంది అతనికి. ఏదో కంపెనీలో సేల్స్‌మాన్‌గా పని చేస్తున్నాడు తరచు ఆమెకోసం యూనివర్శిటీకి వస్తూంటాడు అందువల్లే అతనితో కూడా పరిచయమయింది వెంకట్రావుకి వెంకట్రావుతో చాలా స్నేహంగా, కలుపుగోలుగా వుంటాడతను ఒకరి అపార్ట్‌మెంట్‌కి ఒకరు అప్పుడప్పుడు వెళ్ళి వస్తూంటారు

త్వరలో నే మార్గరెట్, ఫిలిప్స్‌లు వివాహం చేసుకో బోతున్నట్లు వెంకట్రావుకు తెలుసు

వాట్స్ ద మాటర్ మాన్ ఆర్ యూ లాయిటరింగ్ వాయర్? అన్నాడు పిలిప్స్, వెంకట్రావుతో చనువుగా

పర్‌హాప్స్ సెర్చింగ్ పర్ గాళ్ ఫ్రండ్' అని నవ్వింది మార్గరెట్

వెంకట్రావు కూడా నవ్వాడు

గదిలో ఏం తోచక వాకింగ్‌క బయలుదేరాను' అన్నాడు

ఆ రోజు ఆదివారం యూనివర్శిటీకి సెలవు

మీరెక్కడికి బయలుదేరారు? ఫల్మకా? అని ప్రశ్నించాడు వారిని

కాదు వచ్చేవారం మా మారేజ్ కదూ? సంసారానికి కావలసిన వస్తువుల్ని కొనుక్కోవడానికి బయలుదేరాము' అంది మార్గరెట్

నీకేం పని లేదంటున్నావుగా నువ్వూ రాకూడదూ, ముగ్గురం కలిసి సెలెక్ట్ చెయ్యొచ్చు? అన్నాడు ఫిలిప్స్

"అయాం పూర్ ఇన్ సెలెక్షన్ అయినా, కాబోయే దంపతుల మధ్య నేనెందుకూ పానకంలో పుడకలా?" అన్నాడు వెంకట్రావు నవ్వుతూ.

మార్గరెట్ ఫక్కుమంది

"యూ ఆర్ సెన్సిబుల్ బాయ్" అంటూ అతని చెంపమీద మృదువుగా ఓ చిన్న దెబ్బ వేసింది

ముగ్గురూ హాయిగా నవ్వుకున్నారు

'ఆల్‌రైట్ సాయంత్రం నా అపార్ట్‌మెంట్‌కి రావాలి నువ్వు– మా సెలెక్షన్ ఎలా వున్నదో చెప్పడానికి ఓ కే?" అన్నాడు ఫిలిప్స్ చేయి చాపుతూ

"ఓ కే" అంటూ షేక్ హ్యాండిచ్చాడు వెంకట్రావ్

"బై–" అంది మార్గరెట్ చేయి వూపుతూ

ఆమెకు 'బై' చెప్పి ముందుకు సాగాడు వెంకట్రావ్

మార్గరెట్, ఫిలిప్స్‌లను చూస్తే ముచ్చటగా వుంటుంది అతనికి

ఆమె అందానికి తగినట్టే హ్యాండ్‌సమ్‌గా వుంటాడు ఫిలిప్స్ మేడ్ ఫర్ ఈచ్ అదర్' పేర్‌లా వుంటారు వాళ్ళు

పైగా ఫిలిప్స్ హృదయ వైశాల్యతను తలచుకుంటే ఆశ్చర్యం వేస్తూంటుంది వెంకట్రావ్‌కి ఎన్నోసార్లు అతని ఎదుటనే వెంకట్రావుతో అతి చనువును ప్రదర్శించేది మార్గరెట్ ఫిలిప్స్ నవ్వుతూ చూస్తాడేగాని, అతని ముఖంలో ఎన్నడూ ఆగ్రహం గాని, అసూయగాని సూచనప్రాయంగానైనా కనిపించేవే కావు వెంకట్రావుకు

అమెరికన్ పర్మిసివ్ సొసైటీలో ఆడపిల్లలూ, మగపిల్లలూ ఫ్రీగా తిరుగుతూంటే ఆశ్చర్యంగా అబ్జర్వ్ చేసేవాడు వెంకట్రావు మొదట్లో తన క్లాస్‌మేట్స్, కొలీగ్స్ అయిన ఆడపిల్లలు తనను తాకుతూ చనువుగా ప్రవర్తిస్తూంటే ఏదోలా వుండేది

తన మరదలు దుర్గ గుర్తుకొస్తూండేది

తరువాత్తరువాత వారి చనువు వెనుకనున్న స్నేహశీలత, స్వేచ్ఛా ప్రకృతి, సహకార ధోరణి గుర్తించేసరికి ఆనందం కలిగింది అతనికి

ఇండియాలో అన్నా, చెల్లెలూ కలిసి తిరిగినా– వాళ్ళెవరో తెలుసుకోకుండానే బుగ్గలు నొక్కుకునే, చెవులు కొరుక్కునే పద్ధతి అక్కడ లేనందువల్ల, అమ్మాయిలతో ఫ్రీగా మూవ్ అవడంలో అంతగా ఇబ్బంది అనిపించేది కాదు

వెంకట్రావు అమెరికా వచ్చి ఏడాది అయింది

ఆటో మొబైల్ ఇంజినీరింగ్‌లో పి హెచ్ డి చేసే నిమిత్తం అయిదేళ్ల ప్రోగ్రాం మీద అక్కడికి వచ్చాడతను

అసలు వెంకట్రావుది గోదావరి జిల్లాలోని ఓ కుగ్రామం

భూస్వామి అయిన తండ్రీ, తనను పెళ్ళాడడానికి కాచుకునివున్న ఓ మేన కోడలూ వున్నారు అతనికి ఆ గ్రామంలో

తనకు చదువు లేకపోయినా కొడుకు నైనా పెద్ద చదువులు చదివించాలనీ, గొప్ప ఇంజనీర్‌ని చేయాలనీ పట్టుదలతో వెంకట్రావుని ఎమ్ టెక్ వరకు చదివించాడు తండ్రి ఆ తరువాత అమెరికాలో స్కాలర్‌షిప్ సంపాదించి డాక్టరేట్ కోసమని వెళ్ళాడు వెంకట్రావు కేవలం స్కాలర్‌షిప్‌తో అమెరికాలో జీవించడం కష్టం కనుక, పార్ట్ టైమ్ లెక్చరర్ జాబ్‌ని కూడా యూనివర్శిటీయే ఏర్పాటు చేసింది అతనికి

కొడుకు అమెరికా బయలుదేరుతోంటే పెళ్ళి చేసుకుని దుర్గను కూడా తీసుకు పొమ్మన్నాడు తండ్రి కొన్నాళ్లపాటు అక్కడి స్థితిగతులు చూసాక చేసుకుంటానని చెప్పి వచ్చేసాడు వెంకట్రావు మేనగోడలు దుర్గ నుంచి నెలకో ఉత్తరమైనా వస్తూనే వుంటుంది అతనికి.

అప్పుడప్పుడు ఇంటి మీదకు ధ్యాస మళ్ళినా దుర్గ, తండ్రి రాసే వుత్తరాల వల్ల నైతేనేమి, మార్గరెట్, ఫిలిప్స్ వంటి మంచి మిత్రుల సాంగత్యంతో నైతేనేమి, స్టడీస్‌తో బిజీగా వుండడం వల్ల నైతేనేమి ఇంటిని కొంతవరకు మరిచి పోగలుగు తున్నాడు అతను

* * * * *

ఆ సాయంత్రం అనుకున్న ప్రకారం ఫిలిప్స్ అపార్ట్‌మెంట్‌కి వెళ్ళాడు వెంకట్రావు

మార్గరెట్ కూడా అక్కడే వున్నది

ఇద్దరూ పేకాడుకుంటున్నారు.

వెంకట్రావును సాదరంగా ఆహ్వానించారు ఆ కాబోయే దంపతులు

గదిలోని సామానంతా చూసి విస్తుపోయాడు వెంకట్రావు

'ఇదంతా ఇవాళ కొనుక్కొచ్చిందేనా?" అని ప్రశ్నించాడు ఆశ్చర్యంగా

"ఔను, ఏం?" అన్నాడు ఫిలిప్స్

మార్గరెట్ తయారు చేసిన చాక్లెట్ టీని సిప్ చేస్తూ ఒక్కో వస్తువునే పరీక్షగా చూడ సాగాడు వెంకట్రావు

ఎలెక్ట్రికల్ మిక్సర్, గ్రైండర్ కుకింగ్ రేంజ్ డిష్ క్లీనింగ్ మెషీన్ వాషింగ్ మెషీన్ ఐరనింగ్ మెషీన్. ఫ్లోర్ క్లీనింగ్ మెషీన్ డస్టింగ్ మెషీన్ పాలిషింగ్ మెషీన్

ఇలా ఎన్నో ఎన్నెన్నో !

అన్నీ ఎలెక్ట్రికల్ ఎలెక్ట్రానిక్ యంత్రాలే!

అమెరికాలో జీవనం యంత్రాల మీదే

నడుస్తుందని వెంకట్రావు అక్కడికి రాకముందు ఆలకించడమే కాక, కొన్ని యంత్రాలను అక్కడికి వచ్చాక కొందరు స్నేహితులు ఇళ్లలో చూసాడు కూడాను కాని, పెళ్ళవుతుందనగానే ముందే అన్ని రకాల మెషీన్లు ఒకే సారి కొని వుంచడాన్ని మొదటి సారిగా అదే చూడడం.

వాటన్నిటికీ ఎన్ని వేల డాలర్లు అయ్యాయో ఆలకించేసరికి గుండె ఆగినంత పనయింది అతనికి

ఖర్చంతా ‚ఎవరిది?' అని ప్రశ్నించాడు కుతూహలంతో

"నాదే' అన్నాడు ఫిలిప్స్ సగర్వంగా

"నీ సేవింగ్స్ అన్నీ ఈ దెబ్బతో షేవ్ అయిపోయి వుండాలే!" అన్నాడు వెంకట్రావు

"ఓ, దిసీజ్ నతింగ్ అంటూ తేలికగా నవ్వేడు ఫిలిప్స్

అవసరమైతే ఖర్చు ఇద్దరమూ భరించడానికి మేము సిద్ధమే' అంది మార్గరెట్

"పెళ్ళికి ముందు ఇవన్నీ అవసరమా?" అన్న వెంకట్రావు ప్రశ్నకు, అమాయకుణ్ణి చూసినట్లు చూసింది మార్గరెట్

"లేకుంటే ఆ పనులన్నీ ఎవరు చేస్తారనుకున్నావ్?' అంటూ నవ్విందామె

ఐసీ" అన్నాడు వెంకట్రావు ఏదో తెలిసినట్లు ఒక వేళ రాబోయే 'భర్త దగ్గర ఇవన్నీ కొనడానికి చాలినంత డబ్బు లేకపోతేనో?" తన సందేహాన్ని బయటపెట్టాడు

"ఓ, సిల్లీ! తగినంత సొమ్ము సంపాదిస్తే గాని తొందరపడి పెళ్ళి చేసుకోము మేము" అన్నాడు ఫిలిప్స్

"ఒకరిపైన మరొకరు ఆర్థికంగా అధారపడడం మాకు ఇష్టం వుండదు' అంది మార్గరెట్

వాళ్ళను చూసి మనవాళ్ళు నేర్చుకోవలసింది ఎంతైనా వుంది అనుకున్నాడు వెంకట్రావు

'నీ ప్రశ్నలు చూస్తుంటే నాకు సందేహం కలుగుతోంది మీ దేశంలో ఈ మెషీన్లు కొనరా? అయితే ఈ పనులన్నీ ఎవరు చేస్తారు?" అంటూ ప్రశ్నించింది మార్గరెట్

ఆమెను తమాషా చేయాలని పించింది వెంకట్రావుకు

"మా దేశంలో అపనులన్నిటికీ వేర్వేరు మెషీన్లు కొననవసరం లేదు. ఒకే మెషీన్ చేస్తుంది" అన్నాడు

ఆశ్చర్యంతో, నమ్మలేనట్టుగా ముఖాలు చూసుకున్నారు ఫిలిప్స్, మార్గరెట్‌లు.

"యూ ఆర్ జోకింగ్!' అన్నాడు ఫిలిప్స్

"ఐనో అబౌట్ ఇండియా"

"అయాం నాట్ జోకింగ్... అన్ని పనులకూ ఒకే యంత్రాన్ని వుపయోగిస్తాం మేము" అన్నాడు వెంకట్రావు దృఢంగా

"హౌ ఈజిట్ పాసిబుల్ మాన్?" అంది మార్గరెట్ అయోమయంగా చూస్తూ.

"అటువంటి యంత్ర మొకటి ప్రపంచంలో ఎక్కడా వున్నట్లు ఇంతవరకూ వినలేదు నేను" అన్నాడు ఫిలిప్స్.

"ఇప్పుడు వింటున్నావు గదా!" అన్నాడు వెంకట్రావు మందహాసంతో.

"యూ .. యూ రియల్లీ మీనిట్?!" నమ్మలేక పోతోంది మార్గరెట్.

"ఎస్ ఆయంత్రం పాడుతుంది, ఆడుతుంది కూడాను. మనం ఏం చెబితే అది చేస్తుంది "

"ఓ! ఇటీజ్ ఆల్ ఇన్ వన్!?" అంది మార్గరెట్.

"ఏదో స్ఫురించినట్లు , "ఓ, ఐనో గాటిట్ .. రబాట్ అయివుంటుందది" అన్నాడు ఫిలిప్స్.

"యూ ఆర్ రైట్ బట్, మనం ఇంతవరకు ఎరిగిన రబాట్స్ వంటిది కాదది దానికి ఆజ్ఞలు జారీ చేయడానికి కంప్యూటర్ అవసరం లేదు హ్యూమన్ బ్రెయిన్ చాలు!" అన్నాడు వెంకట్రావ్

"ఓహ్! ఇటీజ్ రియల్లీ మార్వలెస్!" అంది మార్గరెట్

"దాని వెల ఎంత వుంటుంది?" అడిగాడు ఫిలిప్స్

"ఇటీజ్ అబ్సల్యూట్ లీ ఫ్రీ"

"వాట్!?" అంది మార్గరెట్

'యూ ఆర్ జస్ట్ ఫూలింగ్ అజ్" అన్నాడు ఫిలిప్స్

"ఏం కాదు. ఐ మీన్ – మీ దేశంలో లాగ వరుడు తన సొంత డబ్బు తగలేసి ఆ యంత్రాన్ని కొన వలసిన పనిలేదు.. "

"దెన్ –?!'

–ఫిలిప్స్, మార్గరెట్‌లు ఇద్దరూ ఒకేసారి అరిచారు

"పెళ్ళి సందర్భంలో మామగారు వరుడికి కానుకగా ఇస్తాడు దాన్ని" అన్నాడు వెంకట్రావు


"బట్, ఇటీజ్ సింప్లీ అన్ బిలీవబుల్ !" అన్నారు ఇద్దరూ

"ఇందులో నమ్మరాని దేమీలేదు నెక్స్ట్ మంత్ నేను సెలవులో మా దేశానికి వెళుతున్నాను కదా? తిరిగి వచ్చేప్పుడు ఆ యంత్రాన్ని తీసుకొస్తాను, చూద్దురు గాని" అని వెంకట్రావు అనడంతో –

"వండర్‌ఫుల్! " అన్నారు వాళ్ళిద్దరూ సంతోషంతో.

పసిపిల్లల్లా కేరింతలు కొడుతున్న వారిద్దరినీ





చూసి నవ్వుకున్నారు వెంకట్రావు

* * * * *

ఓ నెల్నాళ్ళు సెలవు తీసుకుని భారత దేశానికి వచ్చాడు వెంకట్రావు

ఈసారి తిరిగి వెళ్ళేప్పుడు దుర్గను కూడా తీసుకు వెళ్ళ వలసిందేనని పట్టుబట్టింది అక్కగారు ఆలస్యం చేస్తే తమ్ముడు అమెరికాలో ఏ దొరసాని పిల్లను చేసేసు కుంటాడో నన్నది ఆమె భయం

తండ్రి కూడా ప్రతి వుత్తరంలోనూ తన పెళ్ళి విషయం ప్రస్తావిస్తూనే వున్నాడు– అక్కయ్య తొందర పడుతోంది దుర్గ పెళ్ళి గురించి అని ఎప్పటికప్పుడు పెళ్ళి వాయిదా వేస్తూనే వస్తున్నాడు వెంకట్రావు. ఈసారి వొత్తిడి చూస్తే తప్పించుకోవడం కష్టమనిపించింది పైగా, తనకూ దుర్గతో పాటు ఫారిన్ లైఫ్ ఎంజాయ్ చేయాలనే వుంది

ఫలితంగా హడావిడిగా ముహూర్తాలు పెట్టుకోవడ మేమిటి, పెళ్ళి అయిపోవడ మేమిటి – అన్నీ నెల్నాళ్ళలో పూర్తయి పోయాయి

భార్య దుర్గను తీసుకుని అమెరికాకు తిరుగు ప్రయాణం అయ్యాడు వెంకట్రావు

* * * * *

వెంకట్రావు చెప్పా పెట్టకుండా పెళ్ళి చేసుకుని భార్యతో తిరిగి వచ్చాడని తెలియగానే గిఫ్ట్స్ పట్టుకుని అతని అపార్ట్ మెంట్‌కి వెళ్ళారు ఫిలిప్స్, మార్గరెట్‌లు

దుర్గకు ఆ మనుషులు, వారి ప్రవర్తన, అక్కడి వాతావరణము అంతా కొత్తగా, వింతగా వున్నా– ఫిలిప్స్ దంపతుల స్నేహ శీలతకు, కలుపు గోరు తనానికీ ముగ్ధురాలయింది. కొద్ది సేపట్లోనే వారితో కలిసి పోయింది ఆమె ఎటువంటి రిజర్వేషన్సూ లేకుండా

టీ త్రాగుతూ ఇల్లంతా కలయ జూసారు

ఆల్ ఇన్ వన్

మార్గరెట్, ఫిలిప్స్‌లు.

"వాళ్ళు అలా ఎందుకు చూస్తున్నారో బోధపడలేదు దుర్గకు

కాని, వెంకట్రావుకు అర్థమయి పోయింది

"వెంకట్! రబాట్‌ని తీసుకు రాలేదా? అని ప్రశ్నించాడు ఫిలిప్స్ చివరకు ఆతృతను అణచుకోలేక

'తెచ్చాను' అన్నాడు వెంకట్రావు

"వేరీజిట్?' అంది మార్గరెట్ కుతూహలంతో ఎగిరి గంతేసి

మీ ఎదురుగానే వుంది, చూళ్ళేదా?" అన్నాడు వెంకట్రావు నవ్వుతూ

తెల్లబోయారు ఇద్దరూ

"ఎక్కడా?" అన్నారు

"అదిగో!"

దుర్గను చూపించాడు అతను

అయోమయంగా చూసారు ఆదంపతులు.

"వియార్ అస్కింగ్ అబౌట్ ద ఆల్ ఇన్ వన్ రబాట్, మాన్!" అన్నాడు ఫిలిప్స్.

"మా ఆల్ ఇన్ వన్ రబాట్ డిఫరెంట్‌గా వుంటుందని చెప్పానుగా? అదే హ్యూమన్ రబాట్... దటీజ్–మై వైఫ్!"

నిశ్శబ్దంగా ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు ఆ దంపతులు

విషయం అర్థం కాక ఆ ముగ్గురి వంకా చూస్తోంది దుర్గ!

ఆ దంపతుల అవస్థను గమనించిన వెంకట్రావు నవ్వాడు

'ఫిలిప్స్! ఈమె నా భార్య అంటే పెళ్ళిలో నా మావగారు నాకిచ్చిన గిఫ్ట్! ఈమె నాకు శారీరక సుఖాన్ని ఇవ్వడమే కాదు– ఇంట్లో పనంతా ఒక్కతే చేస్తుంది నాకు వండి పెడుతుంది తిన్న గిన్నెలన్నీ కడుగుతుంది ఇల్లంతా క్లీన్ చేస్తుంది అందంగా అలంకరిస్తుంది బట్టలు వుతుకుతుంది ఇస్త్రీ చేస్తుంది. ఆడుతుంది పాడుతుంది నాకోసం పిల్లల్ని కూడా కంటుంది నేను ఏది చెబితే అది చేస్తుంది... షీ ఈజ్ మెషీన్! ఎ హ్యూమన్ రబాట్!" చెప్పుకు పోయాడు అతను

"ఈ యంత్రాన్ని మెయింటెయిన్ చేయడం కూడా చాలా సులభం చాలీ చాలని తిండీ, ఒళ్ళు కప్పుకోవడానికి ఓ గుడ్డా ఇచ్చినా చాలు! జీవితాంతం మగవాడికి సేవచేస్తూ కృతజ్ఞతతో పడివుంటుంది ఊపిరి వున్నంత వరకు దానికి రిటైర్‌మెంట్ అన్నది వుండదు ఇలా అన్నీ అమర్చి పెట్టే భార్య అనే యంత్రం వుండగా– ఇంటి పనులూ, వంట పనులూ చేసేందుకు బోలెడు డబ్బు తగలేసి మెషీన్లు కొనవలసిన అగత్యం ఏముంది మాకు? అందుకే మా దేశంలో అటువంటి సాధనాలు కనిపెట్టం మేము ఒక వేళ ఎవరైనా కనిపెట్టినా వాటి అవసరం మాకు వుండదు పైగా, భార్య అనే ఈ హ్యూమన్ మెషీన్‌ని జీవితాంతం భరించి నందుకు 'కట్నం' అన్న పేరుతో వేలూ, లక్షలూ ఎదురు డబ్బు కూడా ముడుతూ వుంటుంది మాకు .'

ఆశ్చర్యంతో – బహుశా 'షాక్'తో– నోళ్ళు తెరుచుకుని ఆలకిస్తూ వుండిపోయారు ఆ అమెరికన్ దంపతులు

వారి చూపులు దుర్గ మీద పడ్డాయి

ఆ చూపులలో భారత దేశంలోని వ్యవస్థ పట్ల వెగటు, స్త్రీ పట్ల ఎనలేని జాలి, సానుభూతి ఇమిడి వున్నాయి. □

ఇండియానా వలస వెళ్లిన ఇథియోపియా కుటుంబం

1976 జూన్ నెలలో ఒక శుభోదయాన ఐదుగురు సభ్యులు గల ఒక ఇదియోపియన్ కుటుంబం ఇండియానా విమానాశ్రయంలో దిగింది ఈ కుటుంబం అంతకు పది నెలల పూర్వం మార్క్సిస్టులు తమ జన్మ భూమిలో తిరుగుబాటు జరిపిన తరువాత సైన్యం వచ్చి వీరిని అరెస్టు చేయడానికి కొన్ని గంటలముందు ఆడిస్ అబాబా నుంచి పారిపోయింది అష్ట కష్టాలు పడి అఖరికి అథెన్సులో కాందిశీకుల శిబిరాలలో తలదాచుకుంది,

1976 మేలో సౌత్‌వేన్ బాప్టిస్టు చర్చి అధికారులు వీరిని ఆదుకోవడానికి అంగీకరించారని తెలుపుతూ ఇథియోపియాలోని మాజీ అమెరికన్ రాయబారి రాసిన ఉత్తరం అందింది ఇది చూసుకొని ఇథియోపియాలో మొట్టమొదటి శాసన సభ్యురాలు మార్తేగేబర్ – సాదిక్, ఆమె భర్త ప్రముఖ ఎగుమతుల వ్యాపారి డెమ్‌కి టికిల్ – ఓల్డ్ వారి ముగ్గురు పిల్లలు (తతిమా ఇద్దరు కొడుకులు అప్పటికే అమెరికాలోని కళాశాలల్లో విద్య నభ్యసిస్తున్నారు) ఇండియానాకు వచ్చారు

అమెరికాలో ఈనాడు కాందిశీకులుగా ఉన్న 6 లక్షల మందిలో మార్తా కుటుంబం కూడా ఒకటి సౌత్ వేన్ బాప్టిస్టు చర్చివారు అపార్టుమెంటులో సకల వసతులు చేసినా మార్తా, డెమ్‌లు ఉద్యోగాన్వేషణలో పడ్డారు ఒక మిత్రుని సహాయంతో బ్యాంకులో ఋణం తీసుకొని చిన్న వస్తువులు, ఎలక్ట్రానిక్ పరికరాలు జారవిడచె గాలిగుమ్మటాలు తయారు చేయడం ప్రారంభించారు అవిరామ కృషి చేసి మొదటి సంవత్సరంలోనే వారు 10,000 గాలిగుమ్మటాలు తయారు చేసారు తర్వాత డెమ్ చేతో చేసే దానికి పదిరెట్లు త్వరతగతిన తయారు చేసేటటువంటి కంప్యూటరు మెషీనుని ఒకదానిని రూపొందించడంతో 1982లో ఫ్యాక్టరీ కోసం ఒక భవనాన్ని కొనుగోలు చేసారు గత సంవత్సరం వీరి కంపెనీ 50 మందికి ఉద్యోగాలు కల్పించి 2,50,000 గాలి గుమ్మటాలు తయారు చేసి ఎనిమిది లక్షల డాలర్లు ఆర్జించింది భార్య భర్తలు ఇద్దరూ కలిసి ఈ కంపెనీని అతి జాగ్రత్తగా చూసుకుంటున్నారు

మార్తా కుటుంబం లాటీ (19), డేవిడ్ (4), ఎమిస్ రేచ్ (27), కోరీ (6), శామీ (32), మార్తా, డేమ్, మిక్కీ (31), బెటి (24)



ఇండియానా వలస వెళ్లిన ఇథియోపియా కుటుంబం...

వీరు ఇదియోపియాలో రాజ్యభ్రష్టత పొందిన రాజు హైలీ సెలాసీకి మద్దతుదారులు అయిన కారణంగా ఇదియోపియాలోని వీరి బంధువర్గాన్ని కలుసుకొనే అవకాశం పోయింది వీరు అమెరికాలో స్థిరపడినా వారి మాతృ దేశంలోని వారికి సహాయపడటానికి ప్రయత్నం చేసారు ఒక సంవత్సరం ఫోర్టువేన్ చర్చి నాయకులతో కలసి ప్రాజెక్టు మెర్సీ అనే సంస్థను స్థాపించి అప్పుడు కెన్యా, సూడానులలో నివసిస్తున్న ఇథియోపియా కాందిశీకులకు సహాయపడడానికి పూనుకున్నారు ఇదియోపియా శరణార్థులకై లక్ష డాలర్లు ఖర్చు చేయడం ప్రాజెక్టు మెర్సీవారి ప్రస్తుత లక్ష్యం మార్తా, డెమ్ వరల్డ్ విజన్ అనే సంస్థ వారికి

బలహీనంగా ఉండే శరణార్థులు తినేందుకు వీలుగా తేలికగా జీర్ణమయే "అటిమిట్ అనే ఆహారాన్ని తయారు చేయడంలో సహాయపడుతున్నారు నిధుల సేకరణ కోసం మార్తా స్కూళ్లలో, చర్చిలలోనేగాక రేడియో, టిలివిజన్‌లలో కూడా ఉపన్యాసాలు ఇవ్వడం ప్రారంభించింది


మార్తా తొలి వివాహం!

1948లో రాజు హైలీ సెలాసి ఆడిస్ అబాబా ఆసుపత్రిని సందర్శించడానికి వచ్చినప్పుడు పేద మిషనరీ దంపతుల ఏకైక సంతానం మార్తాను చూడటం తటస్థించింది అప్పటి నుండి రాజు ఎప్పుడు ఆసుపత్రికి వచ్చినా ఆమెను పలుకరించేవాడు అది ఆ అమ్మాయికి గర్వకారణంగా ఉండేది ఇథియోపియన్ ఆచారానుసారం మార్తా తల్లి తండ్రులు 52 ఏళ్ల నార్వే విషనరీ పీటర్ మైర్‌తో 16 ఏళ్ల మార్తా వివాహం జరిపించారు వెరికి ఇద్దరు కుమారులు కలిగారు వారి పేర్లు శామీ, మిక్కీ మార్తాను ఆమె బర్త 19వ ఏట న్యూమెక్సికో లోని హైలాండ్స్ విశ్వ విద్యాలయానికి కళాశాల విద్యాభ్యాసానికై పంపించాడు ఆమె పట్టభద్రురాలై 1958లో తిరిగి వచ్చేటప్పటికి బర్త పీటర్ మైర్ అల్సరుతో బాదపడుతూ మృత్యుముఖంలో ఉన్నాడు భర్త మరణానంతరం 1959లో ఆమె స్నేహితుడు డెమ్‌కి టికిల్-ఓల్డ్‌ను పునర్వివాహం చేసుకుంది భర్త వ్యాపార నిమిత్తం తిరుగుతున్న సమయంలో ఆమె అనేక ప్రభుత్వోద్యోగాలు చేపట్టింది 1968లో రాజుహైలీ సెలాసి ఈమెను శాసన సభ్యురాలుగా నియమించాడు


కొత్త జీవితం!

ఒకప్పుడు రెండు పాత సూటుకేసులు, ఒక నీలి రంగు టీకప్పు, రాజుహైలి సెలాసి సంతకంతో ఉన్న అతని చిత్రపటంతో అమెరికాకు వచ్చిన మార్తా కుటుంబం ఈ రోజు ఊరికి పొలిమేరల్లో 14 ఎకరాల స్థలంలో మూడు పడక గదులు గలిగిన ఇంటిలో సకల సౌఖ్యాలు అనుభవిస్తున్నారు. మార్తా, డెమ్ హెల్- మార్స్ ప్రాడక్టును ఎంతో అబివృద్ధి చేసారు వారి పిల్లలు శామీ, మెమీ, బెటి, మిక్కీ ఎవరి ఉద్యోగాలలో వారు స్థిరపడ్డారు ఆఖరి కుమారుడు లాలి మాత్రం హైస్కూలులో సీనియర్ తరగతి చదువుతున్నాడు మార్తా కుటుంబం అమెరికాలోని మొట్టమొదటి ఇదియోపియన్ కుటుంబం అయినా ఈ రోజు ప్రాజెక్టు మెర్సీ సంస్థ సహాయంతో ఎందరో ఇదియోపియా కాందిశీకులు అమెరికాలో ఉన్నారు 1975లో ఆడిస్ అబాబాను అకస్మాత్తుగా వదిలి వచ్చే సమయంలో మార్తా తండ్రి కమ్యూనిస్టు తిరుగుబాటు దారులపై కోపంతో తన గదిలో తలుపులు బిగించుకొని కూర్చున్నందువల్ల మార్తా కుటుంబం ఆయనకు వీడ్కోలు చెప్పే అవకాశం లేకపోయింది దాదాపు తొమ్మిది సంవత్సరాలు ఆయనతో వీరికి సంబందాలు లేవు తానెన్నిటికైనా ఒకసారి ఇథియోపియాకు వెళ్లి రాకపోతే తను అసంతృప్తిగానే మరణిస్తానని మార్తా అంటుంది కానీ తమ భవిష్యత్తు అమెరికాలోనే ఉందని ఆమెకు తెలుసు □

(లైఫ్ ఆధారంగా)



అదే శాండక్‌లోని అందం!



టానియా 04
బెయిజ్/బ్రౌన్/గ్రే
సైజ్ 3-7
రూ 24 95

సగర్వంగా అడుగులెయ్యండి
శాండక్ ధరించి.
అనుభూతి చెందండి తేలికదనం.
చూసుకోండి నదురైన రంగుల్ని.
అవి కొత్త పి.వి.సి. కాంపౌండ్స్‌తో తయారైనాయి.
అన్నిటికన్నా—బాటా రూపొందించిన
రకరకాలలోంచి సందర్భానికి సరిపడిన వాటిని
ఎన్నుకోండి.

Bata/BSC దుకాణాల్లో మాత్రమే లభిస్తున్నాయి.

Sandak

అన్ని కాలాలలో వాడదగినది

నీతీ! నీ చిరునామా ఎక్కడ?

చందక రాజారామ మోహనరావు

"ఏమన్నావ్? గోపాల్రావ్ అన్నదేంటో తెలిసినప్పటికి సందేహం తీరక మళ్ళీ అడిగేడు పాపారావ్

"మా నాన్న చేసిన బాకీలు తీర్చేయాలనుకుంటున్నాను గోపాల్రావు రిపీట్ చేసేడు

"రాత్రి టూరింగ్ టాకీస్‌లో గాని కొంపతీసి సత్య హరిశ్చంద్ర' సినిమా చూశావా? లేదు

"పోనీ, పొరపాటున గుళ్లో శాస్త్రిగారి పురాణాని కెళు్తన్నావా?

'నాకు గుడికివెళ్ళే అలవాటు లేదు


మరైతే ఏ మంత్రిగారిదైనా ఉపన్యాసం గట్రా విన్నావా

నేను సభలకు వెళ్ళను" గోపాల్రావు సమాదానం తాపీగా వుంది

ఏవీ లేకపోతే యీ పాడు బుద్ధి ఎలా పుట్టిందిరా? నా కనుమానంగా వుందీ, గవర్నమెంటు ఆసుపత్రిలో ఇంజెక్షనేమీ తీసుకోలేదు గదా!

ఒరేయ్ పాపారావ్! సరదాగా తీసుకోకు నేను చాలా సీరియస్‌గా చెబు్తన్నాను ఆ బాకీలు నేనైనా తీర్చెయ్యాల్సిందే గోపాల్రావ్ కంఠం నిశ్చలంగా వుంది

'సీరియస్ తగలడా' కాస్సేపట్లో విమానం



కూలిపోతుంది, పేరాచూట్లు సిద్ధం చేసుకోండి" అని ఎవరైనా తాపీగా చెబుతారట్రా! ఇవేం పిదప కాలం బుద్ధుల్రా?

"అప్పులు తీర్చుకోవటం పిదప కాలం బుద్ధులట్రా?

కాక"? అవునూ, ఇదే కాలం,

చలికాలం'


'నీ పిండా కూడు, కలికాలం రా,

"మన దే దేశం"?

రాష్ట్రంలో ఐదు రోజుల పని

హైదరాబాద్, జూన్ 16 — రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో కూడా జులై ఒకటవ తేదీ నుంచి అయిదు రోజుల పని వారం ప్రారంభం కానున్నది. జులై ఒకటి నుంచి రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు అర్ధగంట భోజన విరామంతో ఉదయం పది గంటల నుంచి సాయంత్రం అయిదున్నర గంటల వరకు పనిచేస్తాయి.

— శేఖర్ —



"తెలుగు దేశం"

"ఓరి దరిద్రుడా; నేనడిగేది పార్టీ గురించి కాదురా; మనది భారతదేశం అవునా?

"అవును"

"ఇదే సంవత్సరం?

"పంథొమ్మిది వందల ఎనభై అయిదు; ఏంటిరా చచ్చు ప్రశ్నలు బడిపంతుల్లా; గోపాల్రావుకు చిరాకేసింది.

"ఒరేయ్ దద్దమ్మా! నోట్లు బాకీలు, కోర్టులో డిక్రీలు పొందిన బాకీలే యీ రోజుల్లో ఎగిరిపోతోంటే ఏనాడో పదిహేనేళ్ల నాటి – అదీ మీ నాన్న చేసిన అప్పులు – అవీ కోర్టులో రద్దయిపోయింతర్వాత ... నేను తీరుస్తాను అంటే జనం నీకు పూలమాలలు వేయరు. రాళ్లిచ్చు కొడతారు పిచ్చోడనుకొని. అందుకని నా మాట విని, ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు మర్చిపోయినట్లు, బాకీలు మర్చిపోయి హాయిగా నిద్రపో."

"నా బాధ నర్థం చేసుకో; ఆనాటి పరిస్థితుల్లో మా నాన్న బాకీలు తీర్చలేకపోయేడు. ఈ వేళ నా స్థితి ఫర్వాలేదు. అలాంటప్పుడు నేనైనా ఆ బాకీలు తీర్చేసి ఋణం తీర్చుకోవద్దా!

"కోర్టులో ఐ. పి. దాఖలు చేసి బాకీలు రద్దు చేయించేసుకున్న తర్వాత ... ఆ బాకీలు తీర్చడవేంటిరా; ఓట్లేసిన తర్వాత కూడా జనానికి దణ్ణంపెట్టినట్లు;

"కోర్టులో గెలవొచ్చు అది సాంకేతికపరమైన విషయం; కాని అప్పులు తీర్చడం అనేదే నైతిక సంబంధమైనది. యీ సోదంతా ఎందుకు, నాకు సాయం చేస్తావా? లేదా? గోపాల్రావు కంఠంలో చిరాకు వ్యక్తమైంది.

"ఉరేసుకు చస్తాను; తాడు తెచ్చిపెట్టు అంటే ఏం చేసేది; 'నీ ఖర్మ! నన్నేం చెయ్యమంటావో అఘో రించు"

నీతీ! నీ చిరునామా ఎక్కడ?

"నాతో బాటు మా వూరొచ్చి ఆ బాకీలు సెటిల్ చేసిపెట్టు" అంతే;

"సరే అలాగే వస్తాను. కానీ మళ్లీ ఆలోచించుకో. యీ వ్యవహారంలో కొన్ని చికాకులు రావొచ్చు. తర్వాత నీ ఇష్టం" గోపాల్రావు మనస్సు మార్చడానికి మళ్లీ ప్రయత్నం చేసాడు ... అయినా అది సాధ్యపడలేదు ప్రతిపక్షాల ఐక్యతలా.

"ఆలోచించిందేమి లేదు. ఎల్లుండే ప్రయాణం. సిద్ధంగా ఉండు." గోపాల్రావు బయల్దేరాడు.


"ఒక్క నిముషం ...."

"ఏంటి? అన్నట్లు వెనక్కు తిరిగేడు.


"నాకేదో అనుమానంగా వుంది; నీకేమైనా గాలి పట్టిందేమోనని. మీ మామ్మతో చెప్పి తాయెత్తు కట్టించుకో"

సమాధానంగా చిన్న నవ్వు నవ్వేడు గోపాలరావు ..."వస్తాను" అని చెప్పి బయల్దేరేడు. పాపారావు ఆలోచనలో పడ్డాడు గోపాలం వెళ్లిన తర్వాత. "ఏమిటీతని తత్వం! డబ్బు విషయంలో మొగుణ్ణి పెళ్లాం, తల్లిని కొడుకు నమ్మని యీ రోజుల్లో యింత నిజాయితీ ... అందులోనూ ఏమాత్రం ప్రాపంచిక విషయాలు తెలియనట్లు కనిపించే గోపాల్రావులో .... ఆశ్చర్యంగా వుంది.

అసలు గోపాల్రావుది యీ వూరు కాదు. విజయనగరం. అతని తండ్రికి ఈ వూర్లో బట్టల కొట్టుండేది. అతనిలో "వ్యాపారం" కంటే అమాయకత్వం పాలెక్కువ. "అరువు" అని అడగని వాడిది పాపం, అమ్మాయి పెళ్లనో, చెల్లెలు పెద్దమనిషయిందనో, పండుగనో, పబ్బమనో ఏదో ఒకటి చెప్పి అరువులు పట్టుకెళ్లేవారు. గవర్నమెంటోళ్లు "పాడి గేదెలు" పంచి పెట్టినట్లుగా అందరికీ యిచ్చేడు. అందులో చాలామంది ఎగ్గొట్టే ప్రయత్నాలే చేసేవారు. అయినా మళ్లీ ఒచ్చి అడిగేవాళ్లు తాము పాత బాకీ ఎందుకు తీర్చలేకపోయేమో వివరిస్తూ. గత ఎలక్షన్‌లలో తమ పార్టీ చేసిన వాగ్దానాలు ఎందుకు నెరవేర్చలేక పోయిందోనని వివరించే మహానాయకుల్లా .... అమాయకంగా మళ్లీ వాళ్లను నమ్మేవాడు ఓటరు మహాశయుడిలా. ఇతని పద్ధతి చూసి సాటి వ్యాపారస్తులు నవ్వుకొనేవాళ్లు. "అరువు రేపు" అని బోర్డు తీసేసి "అరువు యిప్పుడే" అని బోర్డు కూడా తగిలించమని సలహాలు కూడా యిచ్చారు. అందులో "వ్యంగం" అర్థమైనా పద్ధతులు మాత్రం అతను మార్చుకోలేక పోయేడు. క్రమంగా బాకీలు దిన దిన ప్రవర్ధమానమయ్యేయి. ప్రజాసేవకుల సంపదల్లా. మార్కెట్లో యితనికి అరువులు యిచ్చినవాళ్ల ఒత్తిడి ఎక్కువైంది. ఎన్నికల్లో మైకుల హోరుల్లా. కాని యితని దగ్గఱ అరువులు తీసుకున్న వాళ్లు తుపాకీ దెబ్బకు కూడా దొరకలేదు గెలిచిన యమ్మెల్యేలా. కట్టు బట్టలు మాత్రం మిగుల్చుకొని ఉన్నదంతా తెగనమ్మి బాకీలు తీర్చేసినా యింకా అప్పులవాళ్లు మిగిలిపోయేరు. వాళ్లకు చేతులెత్తి నమస్కరించి మరీ చెప్పేడు "నా వద్ద చిల్లి గవ్వ కూడా లేదని" "అది ఉంటే మాత్రం మాకెందుకు" అన్నారు బాకీలవాళ్లు. అని వూరుకోలేదు కోర్టుకెక్కేరు. తప్పని పరిస్థితిల్లో ఐ. పి. దాఖలు చేసాడు. కోర్టు యితని వాదన నమ్మింది, గెలిచేడు. అయినా అతను సంతోషించలేదు. "వోడిపోయినా పోలయిన ఓట్ల శాతం పెరిగిందని" ఎగిరి గంతేసే అభ్యర్థిలా. తన దుస్థితికి క్రుంగిపోతూ "జిలేబీలమ్మిన చోట్ల జంతికలమ్మ లేక" అక్కడి నుండి మకాం ఎత్తేసి "జగ్గయ్యపేట" వచ్చేసాడు. అప్పుడు గోపాల్రావు వయస్సు పదిహేనేళ్లు. ఆస్థి కట్టు బట్టలు, చేతిలో చిన్న మూట. మూటలో వంతెన పక్కన అడుక్కొనే వాళ్ల మూటల్లోలా ట్రాన్సిస్టర్లు, టేపు రికార్డర్లు, బ్యాంకు పాసు పుస్తకాలూ లేవు. కేవలం ఒక బొంత, రెండు దుప్పట్లు, అంజనేయస్వామి పటం. కాశీమజిలీ పుస్తకాలూ వున్నాయ్. యీ వూర్లో అతని దూరపు బంధువులూ – దగ్గరి మిత్రులూ కలిసి "బట్టల మూట" అప్పజెప్పేరు. యీ సారైనా జాగ్రత్తగా వ్యాపారం చేసుకొని నిలదొక్కుకోమని సలహా చెప్పేరు. "టిక్కెట్టు యిస్తూ హెచ్చరించే పార్టీ పెద్దల్లా". బట్టల మూట సైకిలుపై కట్టుకొని పల్లెటూళ్లలో అమ్ముకొనే వ్యాపారం అది. మూడేళ్లపాటు సైకిలు తొక్కేడు. యిక తొక్కలేక దిగిపోయి మంచం ఎక్కేడు. సైకిలు గోపాల్రావు చేతికొచ్చింది. వంశపారంపర్య పాలనలా. అప్పుడు గోపాల్రావుకు పద్దెనిమిదేళ్లు.



కొంతమంది ఎలాగైనా ఆల్విన్ రిఫ్రిజిరేటర్‌నే కొనుటకు వేచిఉంటారెందుకు?



ఎంత ఆలస్యమైనా ఆల్విన్ రిఫ్రిజిరేటర్‌నే కొనాలనుకోడానికి కారణం అందులోఉన్న జపాన్ సాంకేతిక పరిజ్ఞానమే

ఆల్విన్ మీరు కొన్న తరువాత నిశ్చింతగా ఉండవచ్చు. అది నిశ్శబ్దంగా,నిశ్చలంగా చక్కగా పనిచేస్తుంది. మీకు ఏ ఇబ్బందీ కలిగించదు. చిరకాలం నమ్మకంగా సమర్థవంతంగా మీకు ఉపయోగపడుతుంది. అందుకు కారణం జపాన్ సాంకేతిక పరిజ్ఞానమే,ఆ జపాన్ సాంకేతిక పరిజ్ఞానం ఆల్విన్‌కు ఒక విశిష్ట స్థానాన్ని కల్పిస్తుంది.

ఆల్విన్ రకరకాల సైజులలో లభిస్తుంది. సింగిల్‌డోర్ 85, 165, 300 లీటర్లు, డబుల్ డోర్ 165, 300, 380 లీటర్లు మీ ఇంటికి ఇందులో ఏదో ఒకటి తప్పక సరిపోతుంది. ఆల్విన్‌లో మీకు లభించేదేమిటో చూడండి.

హిటాచి మూలాధారం !
ఆల్విన్ కంప్రెస్సర్ హిటాచితో చేసుకున్న ఒప్పందం ప్రకారం తయారు చేయబడింది. సరళంగాను, నిబ్బరంగాను దక్షతతోను పనిచేస్తుంది.

వోల్టేజి స్టెబిలైజరు అవసరం అసలు ఏమిటి ?
విద్యుచ్ఛక్తిలో 150 నుంచి 260 వోల్ట్స్ వరకు జరిగే హెచ్చుతగ్గులను ఆల్విన్ తనంతట తానే సరిచేసుకుంటుంది. అందువలన వోల్టేజి స్టెబిలైజరు అసలు అవసరంలేదు.


చిటికెలో ఐస్ సిద్ధం
ఆల్విన్‌లో ఉన్నటువంటి రోల్‌బాండ్ ఫ్రీజర్ అతిస్వల్పకాలంలో ఐసును తయారు చేయడమే గాక అందులో నిలువ చేసుకునే ఆహార పదార్థాలు రోజుల తరబడి చెడిపోకుండా చేస్తుంది.


సాధారణంగా వచ్చే పెద్దమొత్తాల విద్యుచ్ఛక్తి బిల్లుకు విముక్తి
మహోన్నతమైన జపాన్ సాంకేతిక పరిజ్ఞానం కారణంగా ఆల్విన్ 10 శాతం తక్కువగా విద్యుచ్ఛక్తిని వినియోగించుకుంటుంది.

డీఫ్రాస్టింగ్ ఇంతతేలికగా ఎప్పుడూ లేదు.
సులభంగా డీఫ్రాస్టింగ్ చేయడం కోసం నీరు దానంతట తనే తోడి వేసుకునే ఏర్పాటు,లోపలి భాగాలు అతి నునుపుగా వుండటం కోసం దిట్టమైన పాలిస్టైరిన్ ఎ బి ఎస్ లైనింగ్స్ ఏర్పాటు చేయడం జరిగింది.

ఆల్విన్ అనీ అనకముందే సర్వీసు.
ఆల్విన్‌కు మిక్కిలి పెద్దదైన సర్వీసు కేంద్రాల వ్యవస్థ వున్నది. వాటితో మీకు పని ఉండక పోవచ్చు. అయినా అవసరమనుకుంటే ఫోను చేస్తే చాలు మీకు ఎలాంటి సహాయమైనా లభిస్తుంది.

ప్రపంచంలో దేనికీ తీసిపోని రిఫ్రిజిరేటర్
ఎప్పటి కప్పుడు మార్పు చెందుతూ వుండే సాంకేతిక పరిజ్ఞానాన్ని మీ ముందుంచడం కోసం కర్మాగారాన్ని యంత్ర పరికరాలను ఆధునీకరించడానికి రూ. 8 కోట్లను ఆల్విన్ వెచ్చించింది.





7 సంవత్సరాలు గ్యారంటీ

H ఆల్విన్
2000 ఎస్‌ఎల్ రిఫ్రిజిరేటర్లు



హిటాచి వారి లైసెన్సుతో రూపొందించబడినది
HITACHI

అన్ని సమయాలకు ఆల్విన్

MAA (S) ALN 4A TEL 85

అయితేనేం వ్యాపారంలో మెలుకువలన్నీ వంట బట్టించుకున్నాడు తండ్రి చేసిన తప్పులు గాని చేయని తప్పులు గాని అతను చెయ్యలేదు దృష్టంతా వ్యాపారం మీదే నిలిపేడు ఎక్కిన సైకిలు దిగలేదు ఆపలేదు గ్రామ గ్రామాలు ఊపేసాడు ప్రాంతీయ పార్టీల ప్రచారంలా ఇరవయ్యేళ్ళొచ్చేసరికి అతను బాగా పుంజుకున్నాడు రిక్షా వాళ్ళకు అప్పులిచ్చే అరవ సోదరుడిలా యీలోగా తండ్రి మంచం మీద నుంచి ఒకేసారి దిగేడు ఆపైన ఎక్కలేదు ఎక్కే అవసరం కూడా రాలేదు దీంతో వ్యాపారం కుటుంబ భారం మొత్తం గోపాల్రావు మీదే పడ్డది ఒకే నాయకుడిపై రెండు పదవుల భారంలా అయినా జంకలేదు రాకెట్టులా దూసుకుపోయేడు పెట్రోలులా మండిపోయేడు మతాబులా వెలిగిపోయేడు చెట్టు క్రింద నుండి హైకోర్టు దాకా పాకిపోయిన ప్లీడరులా పెరిగిపోయేడు పదేళ్ళు గడిచేసరికి 'గృహలక్ష్మి ని లక్ష్మి లాంటి గృహాన్ని, రెండెకరాల పొలాన్ని – సైకిలు స్థానంలో స్కూటర్ని సంపాదించుకున్నాడు అయినా విర్రవీగలేదు 'పళ్ళెం మోసిన పాత్ర నుంచి సూపర్ స్టార్ స్థితికి ఎదిగిన హీరోయిన్‌లా తన స్థితిని తన వాళ్ళను మర్చిపోలేదు మార్చు వేషం లో తప్పు "మనస్సు లో రాలేదు యీ పురొచ్చినప్పట్నించి పాపారావుతో స్నేహం అది అంచెలంచెలుగా పెరుగుతూ వొచ్చింది సినిమా హీరోయిన్ బంపుసొంపుల్లా ప్రతి పనికి పాపారావు సలహా తీసుకుంటాడు పాటిస్తాడు కూడా గోపాల్రావు వో రకమైన తరహా తన పని తప్ప యితర వ్యవహారాల జోలికి వెళ్ళడు ఎవరో చంద్రలోకంలో కాలెడితే యితను పొంగిపోడు కాలరెత్తడు ఎక్కడో డిల్లీలో క్రికెట్టు ఆడుతుంటే రేడియో చెవుల్లో దూర్చి గిలగిల్లాడి పోడు డిల్లీలో ఎవరో గెలిస్తే జుత్తు పీక్కోడు రాష్ట్రంలో ఓడిపోతే ఎవరి కోసమో బెంగెట్టుకొని మంచం పట్టడు ఎవరిదో సినిమా విడుదలైతే వెర్రెక్కిపోయి చాక్లెట్టు పంచడు ఇంకెవరి పిక్చరో మొదటి రోజునే రెండో ఆటకుకూడా నోచుకోకుండా తిరుగుటపా కట్టేస్తే భోజనం మానుకొని గెడ్డాలూ, గోళ్ళు వగైరాలు పెంచుకోడు ఏ విషయంలో ఎక్కడేం జరిగినా జరక్కపోయినా తనకేవీ పట్టనట్టు మౌనంగా వుంటాడు మరి యితనిలో యిలాంటి "మోరల్ బైండింగ్స్' వున్నాయంటే పాపారావుకు ఆశ్చర్యంగానే వుంది అతనితో అంతస్నేహమున్నప్పటికి

* * * * *

నే విన్నది నిజమేనా?" రాత్రి భోజనాల దగ్గర అడిగింది గోపాల్రావు భార్య అరవింద

"మీ నాన్నగారి బాకీలుతీరుస్తున్నా రటగా?అతను ఏం మాట్లాడక పోయేసరికి మళ్ళీ అంది

అవును" అతని సమాధానంలో హుషారు

నీతీ! నీ చిరునామా ఎక్కడ?

కనిపించింది తన ప్రయత్నాన్ని భార్యయినా మెచ్చుకుంటుందని

మీకేమైనా పిచెక్కిందా? చచ్చినోడికి షష్టిపూర్తి చేసినట్టుగా పోయిన బాకీలు తీరుస్తారా?

గోపాల్రావు చిన్నబోయేడు అసలే ఉదయం పాపారావు తనని మెచ్చుకోక పోగా తిట్టినందుకు మనసంతా అదోలా వుంది దానికితోడు యింట్లో కూడా వ్యతిరేకమే వచ్చేసరికి స్వంత పార్టీలోనే తిరుగుబాటు ఎదుర్కొంటున్న నాయకుడిలాగుంది అతని స్థితి

మిమ్మల్నే, మాట్లాడరేం ? అరవింద రెట్టించింది

అప్పులు తీరిస్తే తప్పా?' అతనిలో కాస్త చిరాకు ధ్వనించింది

"తప్పా! తప్పున్నరా! అసలా బాకీలకు మీకూ ఏం సంబంధం పెళ్ళానికి నగలు చేయించినవా? పిల్లలకు పెళ్ళిల్లూ – పబ్బాలూ చేసినవా? మీరా బాకీలెందుకు తీర్చాలి?

"మా నాన్న చేసాడు కాబట్టి నేనాయన కొడుకును కాబట్టి

ఓలబ్బో పుట్టేడండి పెద్ద శ్రీరామచంద్రుడు వెనకా ముందూ చూచుకోకుండా ఆయనేదో అప్పులు చేస్తే అవన్నీ మీరు తీరుస్తారా? పోతూ పోతూ మీకేమైనా లక్షలిచ్చేడా ఆయన ఉండటానికి కొంప కూడా మిగల్చలేదు ఏదో నేనడుగు పెట్టిన వేళా విశేషం 'మనం యీ రోజు యిలా వున్నాం ఇది మీకు యిష్టంలేదా? నన్నూ – నా పిల్లల్ని అడుక్కుతినబెట్టాలనేగా మీ ఉద్దేశ్యం? పౌరాణిక నాటకాల్లో విలన్ని పతివ్రత దులిపేసినట్టు దులిపేసింది అరవింద ఆవిడకు కొంచెం వారపత్రికలు చదివి వంటలు చెయ్యడం, సినిమాలు చూసి జడల్లుకోవడం – రేడియోలో అభిరుచి కార్యక్రమంలో పేరు చెప్పించుకోవడం యీ మధ్యనే అలవాటైంది దాంతో కాస్త గడుసుతనం ఒంటపట్టింది భర్త చేస్తున్న పనిని తను సమర్ధించలేక పోతోంది తన వాలకం చూస్తుంటే చివరికొచ్చేసరికి 'అక్షయ పాత్ర' మిగిల్చేలా వున్నాడనుకొని భయపడింది ఎలాగైనా ఆ పనిని ఆపాలని నిర్ణయించుకొంది ప్రథమ ప్రక్రియకు అతనితో వాదన'కు దిగింది ఎంత చెప్పినా గోపాల్రావు భార్యమాట వినలేదు తను పట్టిన పట్టు విడవలేదు తన తండ్రి రక్తం తనలో వుంది కాబట్టి ఆ బాకీలు తను తీర్చాల్సిందే అన్నాడు తన ఒంట్లో రక్తం ఉన్నంతవరకూ దాని రంగూ – పొంగూ తగ్గనంత వరకూ నీకూ నీ పిల్లలకూ భయం లేదని హామీ కూడా యిచ్చాడు భార్యాభర్తలకు వాదన రేగింది మాటా మాటా పెరిగి నువ్వెంతంటే నువ్వెంత అనుకున్నారు నా మాట వినకపోతే విషం మింగి చస్తా నంది ఆవిడ ఆ పని త్వరగా చెయ్యి అన్నాడు గోపాల్రావు అతనికి తెలుసు యీ కలీ యుగంలో విషం తింటే మనుష్యులు చావరని నా ప్రాణం కంటే మీకు మీ మాటే ముఖ్యమా?' అని ఆమె ముక్కు చీదింది వాద ప్రతివాదనలతో యిల్లు అసెంబ్లీ హాలులా భయంకరంగా తయారైంది మాటలు చేతల్లోకి మారేయి కొంత ముదిరి ఊసరవెల్లి అయినట్టుగా చెంబులూ తప్పాలాలూ సొట్టలు పడ్డాయి దుప్పట్లూ – తలగడలూ చిరిగిపోయేయ్ కప్పులూ – సాసర్లూ రూపాంతరం చెందాయి గోపాలరావుకు ఆ రాత్రి కంచం దగ్గర మంచం దగ్గఱ కూడా పస్తే

* * * * *

విజయనగరం చేరుకొనేసరికి మధ్యాహ్నం ఒంటి గంటైంది ఎండ శివుని మూడో నేత్రంలా వుంది కాలేజీ కుర్రాడితో షికార్లు కొట్టి తిరిగొచ్చిన కూతుర్ని చూసి మండిపడి చూచే రిటైరైపోయిన చిరుద్యోగి చూపుల్లా కూడా వుంది ప్రహ్లాదుణ్ణి కొండల మీద నుంచి తోసేసే సినిమా విలన్‌గాడి పోజులా వుంది అంత ఎండలో మిత్రులిద్దరూ పరంధామయ్యగారిల్లు చేరుకున్నారు గోపాల్రావు తండ్రీ – పరందామయ్య చిన్నప్పటి నుంచి ఒకర్నొకళ్ళు అంటిపెట్టుకొని తిరిగేవాళ్ళు తండ్రి ఎవరికెవరి కెంతెంత యివ్వాలో పరంధామయ్యకు తెలుస్తుందని గోపాల్రావు ఉద్దేశ్యం

విషయం విన్న పరంధామయ్యకు నోట మాట రాలేదు తను బ్రతికే వున్నాడో లేదో ఒళ్ళు గట్టిగా గిల్లుకొని తెల్చుకున్నాడు పోలీస్ స్టేషన్‌కు వెళ్ళిన వయసులో వున్న ఆడపిల్ల క్షేమంగా తిరిగి ఒచ్చినట్టు, రేషన్ షాపుల్లో కార్డు మీద బియ్యం, పంచదార దొరుకుతున్నట్టు, హత్యలూ మానభంగాలూ లేని తెలుగు సినిమా చూస్తున్నట్టుగా వుంది అతనికి ఒకటికి రెండుసార్లు చెప్పేక గత్యంతరం లేక నమ్మేరు ఆ తర్వాత పెద్దగా నవ్వేడు ఆ నవ్వు అవసరమున్నా లేకపోయినా కార్యకర్తలను చూచి నవ్వే పార్టీ పెద్దలా వుంది మయసభలో అవసరమున్నా లేకపోయినా నవ్వాలి కాబట్టి నవ్వే దుర్యోధనుడిలా వుంది నీలాటి రేవు దగ్గర పల్లె పడుచుని చూచి మునసబు గారబ్బాయి వూరికే నవ్వే నవ్వులా వుంది ఆ నవ్వులో సొతంత్ర్యం వొచ్చి యిన్నేళ్ళయినా యింకా యింత అమాయకులున్నారా అన్న అర్థం వుంది కాస్సేపు నవ్వి గుండెల్లో నొప్పి వచ్చిన తర్వాత నవ్వు ఆపేడు ఊపిరి పీల్చుకొని అబ్బాయ్! మీ నాన్నా– నేనూ– ఒకే కంచం, ఒకే మంచం, అంటే ఎంగిలి కంచాల్లో తిన్నాం అని కాదు, అంత యిదిగా వుండేవాళ్ళం మీ నాన్న అతి మంచితనానికి పోయి

దెబ్బతిన్నాడు నువ్వు కూడా అదే బాటలో వెళ్ళకు, ఓడిపోయినా అదే పార్టీని అంటిపెట్టుకొని వేళ్ళాడే అమాయకుల్లా కాబట్టి దారి మార్చు యీ రోజుల్లో సత్యహరిశ్చంద్రుడు పుడితే ఏం చేశవాడో తెలుసా, బాకీ వసూలు కొచ్చిన విశ్వామిత్రుడి దగ్గర కమండలం వగైరాలు లాక్కొని, గెడ్డం కూడా పీకించేసి విగ్గుల ఫ్యాక్టరీకి అమ్ముకొనే వాడు కాబట్టి యిలాంటి చెడు ఆలోచన్లు మానుకొని హాయిగా యింటికి వెళ్ళు" పోటీ చేస్తే డిపాజిట్టు కూడా దక్కదు, కాబట్టి విరమించుకో అని సలహా యిచ్చే పార్టీ పెద్దలా బోధించేడు

అయినా వినలేదు గోపాల్రావ్ 'మీకు చేతనైతే సాయం చెయ్యండి, లేకపోతే వేరే మార్గం చూసుకుంటాను అంతేగాని బాకీలు తీర్చకపోవడం అనే సమస్య లేదు" ఖచ్చితంగా చెప్పేడు

"సరే నీ యిష్టం ఉత్తర దిక్కు ప్రమాదం, అటు వెళ్ళకు అంటే అటే వెళ్తాను అనే కాశీ మజిలీ కథలోని రాజకుమారుడిలా వుంది నీ వాలకం అయినా, ఆ బాకీల వివరాలు నాకూ పూర్తిగా గుర్తు లేవు, ఎప్పుడో పదిహేనేళ్ళ నాటి మాట ఒక్క నిముషం ఆలోచించి అన్నాడు ఒక పని చెయ్ ఆ దావా ఫలానా కోర్టులో నడిచింది వివరాలు అక్కడ దొరుకుతాయ్ ప్రయత్నించు

యీ మాటలు గోపాల్రావుకు షుగర్ వ్యాధి వాడి ముందు మిఠాయి లా రుచించేయి ఆనందంతో ఎగిరి గంతెయ్యాలనుకున్నాడు కాని పైన సీలింగు ఫాన్ తిరుగుతుండడంతో ఆ ప్రయత్నం విరమించుకున్నాడు

శలవ్ మళ్ళీ వస్తాను బయల్దేరబోయేడు

బాబూ! ఒక్కమాట! ఆ దావా నడిపేటప్పుడు పెట్టుబడి పెట్టింది నేనే దాదాపు వెయ్యి దాకా వుంటుంది వెదవది వడ్డీ దేముంది గాని అసలు యిచ్చి వెళ్ళు. పరంధామయ్య మాటలు ఐస్ ముక్కల్లా చల్లగా వున్నాయ్

మీకూ బాకీ వుందా? మా నాన్నెప్పుడూ అనలేదండీ! గోపాల్రావులో చిన్న సంశయం ఒచ్చింది

'అనే వుంటాడు నీకు గుర్తుండక పోవచ్చు అయినా అప్పుడు నీ వయస్సెంతని ఏదో పదిహేనో నీకు నమ్మకం వుంటేనే యియ్యి ఏదో పైలోకాల్లో వున్న స్నేహితుడి ఆత్మ ఎలక్షన్లో ఓడిపోయినోడిలా ఎక్కడ గిజగిజలాడిపోతుందో అని బెంగతప్ప వెదవది వెయ్యి రూపాయలేమంత భాగ్యమని నువ్వు నమ్మకపోతే యివ్వొద్దు" పరంధామయ్య కంఠంలో రవంత నిష్ఠుర్యం తొంగి చూసింది

"ఎంత మాటండి, భలేవారే వంద కాగితాలు పది లెక్క బెట్టేడు గోపాల్రావ్ పరంధామయ్య అందుకోలేదు, లాక్కున్నాడు

'ఈయన ఏదో కిలాడీ చేసినట్టు అనుమానంగా వుందిరా నాకు ' పాపారావు మాటలు అర్థమైనా నీరసంతో సమాధానం చెప్పలేదు గోపాల్రావ్

★ ★ ★ ★

కోర్టు ఆవరణ చాలా హడావిడిగా వుంది నల్లకోట్లతో, చెట్ల క్రింద టప టప శబ్దాలు చేసే టైపు మిషన్లతో – పక్క పక్కన ఏడుపు మొగాల్తో నిలబడ్డారు గెలిచినోళ్ళూ–ఓడినోళ్ళూ కూడా ఇవన్నీ చూసుకుంటూ– పార్టీల స్థితికి జాలిపడుతూ–– తమ స్థితిని నిందించుకుంటూ రికార్డు రూము అన్న ప్రదేశాన్ని చేరుకున్నారు మిత్రులిద్దరూ బూజు పట్టిన రికార్డులమధ్య శిదిలమైన కుర్చీలో గబ్బిలంలా వేళ్ళాడుతున్నాడో గుమస్తాజీవి అతనితో తమ వచ్చిన పని చెప్పేరు అంతా వినేసరికి అతనికి కూడా కళ్ళు బైర్లు గమ్మేయి తనున్నది యీదేశంలో నేనా, అందులోనూ కోర్టు ఆవరణలో నేనాఅని తమాయించుకొనేసరికి జిడ్డుమొఖంలో కొత్తకాంతులొచ్చేయి వయసుడిగి పోయిన వేశ్యకు బట్టతల, ఖద్దరు సిల్కు లాల్చీ లాంటి ఖరీదైన బేరం తగిలినట్టుగా వుంది అతనికి కుర్చీ మీద సర్దుక్కూర్చున్నాడు కాస్సేపు పైకి చూచేడు నెమ్మదిగా దగ్గేడు గట్టిగా సకిలించేడు కళ్ళద్దాలు ఒకసారి సర్దుకున్నాడు చొక్కా రెండు సార్లు సర్దుకున్నాడు క్రాపు కూడా సర్దుకో బోయేడు కాని తనది బట్టతల అని గుర్తొచ్చి మానుకున్నాడు

అడిగిందానికి బదులు చెప్పకుండా పీటల మీద కూర్చో బోయే వాడిలా యీ ఫోజేంటో వాళ్ళకు అర్థంకాలేదు అయినా తొందరపడలేదు ఆయన నోట్లోంచి ఏం ఊడిపడుతుందో అని కాచుక్కూర్చున్నారు ఎన్నికల ఫలితాలకోసం జనంలాగే

కాస్సేపు కళ్ళు మూసుకొని, తెరిచి, సగం మూసి, సగం తెరిచి, గుమస్తా నెమ్మదిగా శలవిచ్చేడు

"చాలా పాత రికార్డండి దొరకడం కష్టం అని అదేదో ఏట్లో పారేసుకున్న ఉంగరంలా

"మీరు శ్రమతీసుకోవాలి తప్పదు మానాన్నగారి ఋణం తీర్చాలి గోపాల్రావు నెమ్మదిగానే అన్నా అందులో అర్థింపు వుంది

'మరి నా ఋణం మనసులో మాట బయట పెట్టేడు గుమస్తాబాబు ఎలక్షన్లో నిలబడినోణ్ణి సారా సిసాలడిగే పార్టీ మనుషుల్లా

మీకు కూడా మానాన్న బాకీ వున్నాడాండి?

'నీమొఖం కాగితాలు వెదికినందుకు ఏమిస్తావ్ అని అడుగుతున్నాడు, పాపారావు విడమర్చి చెప్పేడు


అంటే, లంచమా,

తప్పు దాన్ని లంచం' అనకూడదు మామూలు అనాలి అది పార్లమెంటరీ భాష

కాగితాలు చూడ్డవే వాళ్ళపనికదా? వాళ్ళు ఉన్నది అందుకేగా?

నీకు జ్వరవొస్తే ఒచ్చింది అని సర్టిఫికెట్టు యివ్వడానికి డాక్టరు కెందుకు మామూలు?బస్సుల్లో లగేజీ కొట్టించి కూడా కండక్టరుకు 'పైన' ఎందుకివ్వాలి? అంతెందుకు కట్టుకున్న పెళ్ళాం అయినా నిన్ను చూసి నవ్వాలీ అంటే మల్లెపువ్వో– తెల్ల చీరో సమర్పించు కోక తప్పదు గదా! యిదీ అంతే! ముసి ముసినవ్వులో అరటి పండు ఒలిచినట్టు చెప్పేడు పాపారావుకు అరికాలి మంట నెత్తికెక్కింది ఒక అమాయకుడు, ఏచదువూ లేనివాడు, ఏనాడో రద్దయి పోయిన బాకీ తీర్చడానికి నిజాయితీతో ముందుకు వస్తే న్యాయస్థానంలో పని జేసే నువ్వు, నువ్వు చెయ్యాల్సిన పనికి లంచం అడుగుతావా? అందుకే న్యాయదేవత కళ్ళకు గంతలు కట్టు కొని విలపిస్తోంది నాలుగూ దులిపేశేడు

ఏవయ్యోయ్! నీ ఉపన్యాసాలు ఆపు నీ సోదంతా






కొత్త లిరిల్
ఇది తాజాదనపు సరికొత్త అనుభూతి!
లిరిల్ కొత్తదిగా మారింది!
నిలిచి గుబాళించే కొత్త సువాసనతో...
ఆకర్షణీయమైన కొత్త ప్యాక్‌లో!
Liril
THE FRESHNESS SOAP
Liril
లిరిల్
తాజాదనపు సబ్బు
మిమ్మల్ని నవనారిగా రూపొందిస్తుంది

వినడానికి నీ దగ్గరకు పంచదార కార్డు కొచ్చిన పార్టీని కాదు నీకు తెలిసిన 'నీతి చంద్రిక' అంతా నా మీద రుద్దడానికి నువ్వేమీ తాసిల్దారువు కావు నాతో పని కావాలంటే నేను చెప్పినట్లు చెయ్యి లేకపోతే వెళ్ళు అవతల నాకు పనుంది అంటూ బల్లమీద ఒరిగిపోయి కళ్ళు మూసుకున్నాడు

పాపారావు ఆవేశం తగ్గి పోయింది తనున్నది తన దేశంలోనే అని గుర్తొచ్చేసరికి గోపాల్రావు మొగం కూడా నయాపైసా అంత అయింది అదికార్ పార్టీ అభ్యర్థిలా 'గుమస్తా మహాను భావుడు కళ్ళు మూసుకున్నాడు యింకాసేపైతే గురక లోకి జారిపోయి లేపితే నిద్రాభంగం నేరం క్రింద మరింత జరిమానా విధిస్తాడేమోనని భయపడి నెమ్మదిగా లేపి మీదయెుచ్చి నట్లు కానీయండన్నారు బల్ల మీద చేయితీసి కాగితాలు జేబులోకి తోసి రేపు రండి లిస్టు రెడీగా వుంటుందని చెప్పి మళ్ళీ బల్ల మీద ఒరిగిపోయేడు

* * * * *

మొత్తం బాకీదార్లు పన్నెండు మందికి పరంధామయ్య కబురంపేడు కాని వచ్చింది ఇరవైమంది 'ఇదేంటని' మిత్రులిద్దరూ ఆశ్చర్య పోయేరు

మేం కూడా మీనాన్నకు అప్పులిచ్చాం అన్నారు కోరస్ గొంతులో

కోర్టు లిస్టులో మీ పేర్లు లేవు'

మేం కోర్టు కెళ్ళలేదు నమ్మకం మీద అప్పుడప్పుడు బాకీలు పెట్టేం దానికి కాగితం, కలాలూ లేవు యీలోపులే మీ నాన్న దివాళా ఎత్తేసరికి "ముసల్దానికి కన్ను కొట్టినట్లు ఆతన్ని పీడించడం ఎందుకని ఊరుకున్నాం యిప్పుడు నువ్వు బుద్ధి మంతుడివై బాకీలు తీరుస్తున్నావని వచ్చేం"

కోర్టు బాకీలు తప్ప వేరే బాకీలు తీర్చము' పాపారావు ఖండితంగా చెప్పేడు

ఏంటయ్యా మీ ధోరణి, అసలీ బాకీలైనా తీర్చమని

నీతీ! నీ చిరునామా ఎక్కడ?

ఎవడేడ్చేడు ఎవరైనా మీదగ్గరకొచ్చి అఘోరించారా – యింటింటికి తిరిగి ఒట్టదుక్కున్నట్లు ! కోర్టు బాకీలు కూడా ఎగ్గొట్టండి నీతి-- నిజాయితీ వుంది ఆ 'అయ్య' సంతానమైతే మా అప్పులు తీర్చు లేకపోతే మానెయ్ మాకేమైనా లెక్కా, జమా? అవతలి వాళ్ళు కూడా రెచ్చిపోయేరు ఓడిపోయిన ప్రతి పక్షంలా

సుహృద్భావ వాతావరణంలో మొదలైన చర్చలు ఉద్రిక్త వాతావరణంలోకి చేరుకున్నట్లు విషయం ముదిరేసరికి పరంధామయ్య కల్పించుకొని బాబూ గోపీ! విషయాలు ప్రశాంతంగా ఆలోచించి తేల్చుకోవాలి గాని రాజకీయ నాయకుల్లా రోడ్డున పడకూడదు వీళ్ళంతా నాకు తెలిసిన వాళ్ళే మీ నాన్నకు వీళ్ళు బాకీలు పెట్టడం 'ప్రతి పక్షాలు ఏకంకావు' అన్నంత నిజం చివరి రోజుల్లో మీ నాన్నను బాకీల వాళ్ళు కాకుల్లా పొడుస్తుంటే, వీళ్ళు తప్పుకున్నారు పొడవడానికి చోటులేక ఫలానా వాడు బాకీలు ఎగ్గొట్టి చచ్చేడు అనే చెడ్డపేరు రాకుండా వుండాలంటే ఏదో రూపాయ దగ్గర పావలా అయినా యిచ్చి బయట పడ్డం మంచిది లేకపోతే అనవసరంగా అల్లరి పడిపోతావ్ ఎవడి కడుపు మండినా– ఉసురు తగిలినా మనకు మంచిది కాదు పిల్లా– పాపా వున్నోడివి నా మాట విని ఏదో సరిపెట్టు' అని నిర్ణయించాడు

స్నేహితు లిద్దరూ మొఖ మొఖాలు చూసుకున్నారు ఆ తర్వాత జేబులు కూడా చూసుకున్నారు గోపాల్రావుకి జ్వరవొచ్చినంత పనైంది యీ వ్యవహారం యిన్ని మలుపులు తిరిగేసరికి మంచి' లో యిన్ని చికాకులుంటాయని అందుకే 'ప్రజా ప్రతినిధులు' ప్రజా సేవకు చాలా దూరంగా వుంటారని యిప్పుడే అర్థమైంది పెళ్ళాంకు చేయించిన కొత్తనగలు అమ్మి పాత బాకీలన్నీ తీర్చేసి బరువుగా ఊపిరి పీల్చుకున్నాడు గోపాల్రావు

* * * * *

నెల రోజులత్వాత అకస్మాత్తుగా ఊడిపడి 'అన్యాయం జరిగి పోయిందిరా' అన్నాడు పాపారావుతో గోపాల్రావు

ఏమైంది , రైళ్ళుగాని సకాలంలో నడుస్తున్నాయా?' అడిగేడు పాపారావు కాదు; పరంధామయ్య మనల్ని ఘోరంగా మోసం చేశేడు మానాన్న నిజంగా వాళ్ళ కెవ్వరికీ బాకీలేదట పరంధామయ్య ప్రవేశపెట్టిన పాత్రలేనట వారంతా జాయింటుగా మోసం చేసి డబ్బు పంచుకున్నారట

ఇదంతా నీ కెలా తెలిసింది? పాపారావుకు ఆశ్చర్యంగా వుంది


"మావూరతను కలిసి చెప్పేడు పరంధామయ్య వాళ్ళూ తిరుపతెళ్ళి గుండ్లు' కూడా గీయించుకున్నారట '


' ఆపని మనకిక్కడే జరిగిపోయిందిగా' ఒరేయ్ గోపీ! 'నీతి'అనేది 'మైక్రోస్కోపు'కి కూడా అందకుండా పోయిందిరా నీతి అంటే యీ రోజుల్లో 'పిచ్చి' అని అర్థం వెధవడబ్బు పోతే పోయింది బాధపడకు ఎప్పుడైనా సంపాదించుకోవొచ్చు భుజం తట్టేడు పాపారావ్


డబ్బు గురించి కాదురా నాబాధ' అసలు యీ లోకం ఎందుకింతగా దిగజారి పోతోందా? అనే గోపాల్రావ్ నెమ్మదిగా గొణుక్కున్నాడు! □

అంకితం.

నాఊహలేతన ఊపిరిగా జీవిస్తూ
నాలోనే సర్వస్వాన్నీ చూస్తున్న నా
భార్య "జయలక్ష్మి"కి — రచయిత







"సూపర్ నోవా"! లేసర్ ఉత్పత్తి వ్యవస్థ, కిరణ ప్రసార గొట్టాలు, అల్యూమినియమ్ గది!


పరమశివుని మించిన "సూపర్ నోవా!"

శాన్ ఫ్రాన్సిస్కో సమీపంలో ఉన్న లారెన్స్ లివర్‌మోర్ ప్రయోగశాల'కి దగ్గరలో పరమశివుని శిల్పం ఉంది హిందూ సంప్రదాయం ప్రకారం నిఖిల జగాలూ పరమేశ్వరుని కృపాకటాక్షాల పైనే ఆధారపడి ఉంటాయి సృష్టివేత్తగా, సంరక్షణకర్తగా, సంహార క్రియాశీలునిగా శివుని కున్న స్థానం అద్వితీయమైనది ఆనంద తాండవమే కాదు, ప్రళయతాండవం కూడా ఆ దేవదేవుని లీలావిశేషమే!ఇదంతా శివపురాణానికి సంబంధించిన కథ ఈ పరమశివుని శిల్పానికి సమీపంలో నే "సూపర్ నోవా" శిల్పం కూడా (ప్లాస్టిక్ నమూనా!) ఉంది 176 మిల్లియన్ డాలర్‌ల విలువ చేసే లేసర్ ఉత్పత్తి స్థావరమిది! ప్రకాశ వంతమైన నీలిరంగులో ఉండే గొట్టాలు పది ఇందులో ఉంటాయి ఒక్కొక్క గొట్టం 460 అడుగుల పొడవు ఉంటుంది. స్వరూపంలో "నోవా" శివాలాగానే ఉంటుంది. నోవా కూడా మంచీ, చెడూ రెండూ చేయగలదు. వెన్నెలలు కురిపించేంతటి మానవ హితైష కార్యక్రమాలని ఒక వైపు చేపడుతుంది. ప్రళయరుద్ర వీరభద్రానల జ్వాలలతో మరోవైపు విలయ ప్రభంజనాన్ని ద్విగుణీకృతం చేస్తుంది ఇది పరమశివుని కూడా మించిపోతుందేమోనని తోస్తుంది

ఈ నోవా"ని హైడ్రోజన్ పరమాణువులని అతికి హీలియమ్‌గా తయారు చేయటానికి ప్రధానంగా ఉపయోగిస్తారు రెండు పరమాణు కేంద్రకాలని కలపడం (కేంద్రక సంయుగ్మం!) అంత తేలికగా జరిగే పనికాదు ఈ ప్రక్రియలో విడుదలయ్యే ఉష్ణం వంద మిలియన్‌ల సెంటీగ్రేడ్ డిగ్రీల వరకు ఉంటుంది. ఈ ఉష్ణోగ్రత సూర్యగోళపు ఉష్ణోగ్రత కన్నా కొన్ని రెట్లు ఎక్కువ అని తెలుసుకొంటే ఎంతో ఆశ్చర్యం వేస్తుంది. "సూపర్ నోవా" తయారీలో పాత్ర వహించిన జాన్ ఎమ్మెట్ పత్రికల వారితో మాట్లాడుతూ కేంద్రక సంయుగ్మ ప్రక్రియను విజయవంతంగా త్వరితంగా సంతృప్తి కరంగా లేసర్ కిరణపుంజం ద్వారా సాధించ గలిగితే, అవసరాన్ని బట్టి శక్తిని నిలువచేసి, కావలసి వచ్చినప్పుడెల్లా యథేచ్ఛగా వాడుకోవచ్చునని అన్నారు 'సూపర్, నోవా నిర్వహించే కార్యకలాపాలని గురించి ఇంకా స్పష్టమైన అవగాహన రాలేదు ఇంకా ఎన్నో అంశాలు పరిశీలన క్రిందే ఉన్నాయి

థర్మో న్యూక్లియార్ బాంబులని ప్రమాణాల మేరకు అభివృద్ధి పరచటానికి ఈ "సూపర్ నోవా" సహాయ పడుతుందని లేసర్ నిపుణుల అంచనా! సాధారణంగా ప్రతి న్యూక్లియార్ బాంబునీ పరీక్షించటానికి రమారమి 10 మిలియన్ డాలర్‌లు కర్చు అయ్యే పద్ధతి ఉంది ఈ 'సూపర్ నోవా" వల్ల ఆ కర్చు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది నక్షత్ర యుద్ధాలని ప్రతిఘటించటానికి కూడా ఈ నోవా" ఉపయుక్తంగా ఉంటుందని నిపుణులు సెలవిస్తున్నారు


ప్రఖ్యాత శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత అయిన ఆల్‌బర్ట్ అయిన్‌స్టీన్ గణితాత్మకంగా నిర్దేశించిన ద్రవ్య–శక్తి వినిమయ సిద్ధాంతం ఆధారంగానే సూపర్ నోవా" కూడా పనిచేస్తుంది ఉదాహరణకి రెండు హైడ్రోజన్ పరమాణుకేంద్రకాలు సంయుగ్మంచెంది బరువైన హీలియమ్ పరమాణు కేంద్రకంగా రూపొందినప్పుడు, హైడ్రోజన్ పరమాణువులనించి విడిపోయిన సూక్ష్మ ద్రవ్యాంశాలు విఘటనం చెంది ఉష్ణంగా రూపాంతరం చెందుతాయి ఈ ఉష్ణం అత్యంత అధికంగా ఉంటుంది మారణాయుధాలలో అయితే ఈ ఉష్ణశక్తి అదుపులో ఉండదు విధ్వంసక శక్తిగా రూపుదాల్చుతుంది హైడ్రోజన్ బాంబులోని మూలసూత్రం ఇంతేకదా! కాబట్టి అత్యధిక ఉష్ణశక్తిని జనింప జేయడం కోసం



మీకు నచ్చిన రుచినిచ్చే మధుర పానీయం తీసుకోండి.

ఆరెంజ్, పైనాపిల్, లైమ్, కాలాఖట్టా, మిక్స్ ఫ్రూట్, రోజ్, ఖస్, మసాలా మిల్క్, మసాలా సోడా.

తొమ్మిది గొప్ప రుచులు. ఎందుకంటే రుచులు వేరు వేరు, ఈ సారి మీరు సాఫ్ట్ డ్రింక్ తయారు చేసుకోవాలంటే, సులభంగా తయారు చేసుకోగల రసనా ప్యాక్ తీయండి. 1 నుండి 32 గ్లాసుల మధుర పానీయం మజా-మజాగా తయారు చేసుకోండి. ప్లెయిన్ లేక సోడా మరియు ఐస్‌తో ఎలా త్రాగినా మజా. ఇంత రుచికరమైనది, జిహ్వకానందపర్చేది ఇంత వరకు మీరెప్పుడూ త్రాగి వుండరు.



రసనా

సాఫ్ట్ డ్రింక్ కాన్సెంట్రేట్

ఎంతో రుచి
ఎంతో ఆదా
ఇప్పుడు రకరకాల
రుచులు

ఇప్పుడు కూడా లభ్యం: కువైట్, దుబాయి, బహరేన్, మారిషస్, కైరో, ఖార్టూమ్, ఢాకా, నైరోబీ, జెడ్డా, ఆస్లో, లండన్.

తయారుచేయువారు: పియోమా ఇండస్ట్రీస్, అసర్వా, అహమ్మదాబాద్ 380 016.

Mudra:A.P.I. 2119 TEL

తస్మాత్!

ఫాక్టరీలు వెదజల్లే
విషవాయువులు
వేల ప్రాణాలను
బలికొన గలవు!
పార్టీలు వెలిగ్రక్కే
గరళ వీచికలు
యావత్ జాతినే
బస్మం చేయగలవు!

—చలమ్

ఆటంబాంబులని పేల్చడం ఒక పద్ధతిగా పెట్టుకొని ఉండవచ్చునని తోస్తుంది అయితే ఈ పద్ధతి అన్ని వ్యవస్థలకి ఉపకరించదు ఒక్కోమారు ప్రమాదకరంగా పరిణమించవచ్చుకూడా!"సూపర్ నోవా"లోని లేసర్‌ల వల్ల అత్యధికమైన శక్తి విడుదలవుతుంది నూరు ట్రిలియన్ వాట్‌ల శక్తి విడుదలవుతుందని అంచనా!

సూపర్ నోవా ని పర్యవేక్షిస్తూ 50 కి పయిగా కంప్యూటర్‌లు ఉంటాయి లేసర్ కాంతి పుంజాన్ని చుట్టి ఒక ఆసిలేటర్ ఉంటుంది ఈ కాంతిపుంజం పది భాగాలుగా విడివడి 460 అడుగుల పొడవు గల గొట్టాలలోకి ప్రయాణిస్తాయి ఈ గొట్టాలలో ఆంప్లిఫయిర్‌లు, ఫిల్టర్‌లు, నిర్దిష్టమైన నిడివిగల విభాజకాలు ఉంటాయి (బొమ్మలని చూడండి!) ఈ లేసర్ కిరణ రేఖలు మూడు మనిషి వెంట్రుక లంత వ్యాసాన్ని కలిగి ఉంటాయి సూర్యకాంతి కన్నా వెయ్యి ట్రిలియన్‌ల పర్యాయాలు ప్రకాశవంతంగా ఉంటాయి మామూలుగా వీటిని చూడటం కుదరదు ప్రత్యేకమైన పరికరాలు అవసరం! ఈ కిరణరేఖలన్నీ కలసి– ఇంతకు ముందే చెప్పినట్లు– 100 ట్రిలియన్‌ల వాట్‌ల శక్తిని అందిస్తాయి అమెరికా సంయుక్త రాష్ట్రాలలో సాలీనా ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి కన్నా ఇది 200 రెట్లు ఎక్కువ! ఇంత శక్తి విడుదల కావడానికి పట్టే సమయం ఒక సెకనులో బిలియన్ వంతు మాత్రమే! నమ్మ శక్యం కాని వాస్తవమిది!

లేసర్ కిరణ రేఖలని ప్రసారం చేసే గొట్టాలన్నీ గాలి ఏ మాత్రం లేని 16 అడుగుల వెడల్పు గల అల్యూమినియమ్ గదిలోకి దారి తీస్తాయి ఈ కిరణ రేఖలని కేంద్రీకరింప జేయడానికి కటకాలు అమర్చబడి ఉంటాయి డ్యుటీరియమ్, ట్రిటియమ్‌లు (ఇవి హైడ్రోజన్ భార పరమాణువులు!) ఈ కటకాల మధ్య ఇసుక రేణువంత పరిమాణంలో ఉంటాయి లేసర్ కిరణ పుంజం ఈ పరమాణువులని తాకినప్పుడు 100 మిల్లియన్ సెంటీగ్రేడ్ డిగ్రీల ఉష్ణోగ్రత వెలువడు తుంది ఈ ఉష్ణోగ్రత వల్ల అవి ఇగిరి పోయేంతవరకు వేడి చేయబడుతాయి గాలి లేని పరిస్థితి కనుక, పీడనం కూడా ఊహాతీతంగా పెరుగుతుంది ఫలితంగా హైడ్రోజన్ పరమాణు కేంద్రకాలు సంయుగ్మం చెందుతాయి దీని పర్యవసానంగా ధ్వంసమయ్యే ద్రవ్యరాశి బాగాలు ఉష్ణశక్తిగా రూపాంతరం చెందుతుంది ఈ శక్తిని అవసరాలకు తగిన విధంగా నిలువ ఉంచుకొని ఇంధనపు కొరత బారి నుండి తప్పించు కొనే పరిశోధనలు రంగంలో ఉన్నాయి ఈ పరిశోదనల పలితంగా విజయాన్ని గనుక సాధించ గలిగితే ఒక ఘనకార్యాన్ని నిర్వహించినట్లే కాగలదు ఎన్నో విజయాలని సాధిస్తున్న శాస్త్రజ్ఞులకి ఇది మరో విజయం కాగలదు!

సూపర్ నోవా ని విమర్శించే వాళ్లు కూడా ఉన్నారు అదుపుతప్పితే సూపర్ నోవా ప్రళయాంతకమే కాగలదు అందులో సందేహం లేదు అదుపు తప్పుతుందేమోనని అనుకొంటూ కూర్చొంటే విజయసోపానాలని అధిరోహించడం కష్టసాధ్యమవుతుంది పరిశోధనలో ముందు జాగ్రత్త ఉండాలే కాని, భయం పనికి రాదు భవిష్యత్తులో "సూపర్ నోవా" విశ్వరూపాన్ని ప్రదర్శించి, మానవ ప్రయోజనకరమైన కార్యాల నెన్నింటినో చేపడుతుందని ఆశించడం శాస్త్రవంతమే అవుతుంది!

—డాక్టర్ గుమ్మనూరు రమేష్ బాబు



"మహామనిషి" లో రాధ, కృష్ణ,

సినిమా విశేషాలు

-జి.వి.జి.

భానుచందర్ కొత్త చిత్రాలు

జూన్ చివరి వారం నుంచి షూటింగ్ ఉంటుంది హిట్ అయిన తమిళ చిత్రం ఆధారం, అన్నారు మాజీ నటీమణి, నిర్మాత వాసంతి ఈమె లావణ్యా ఆర్ట్స్ బానర్‌లో నిర్మించే చిత్రంలో భానుచందర్, కపిల్‌దేవ్, నూతన్‌ప్రసాద్, వేలు, అన్నపూర్ణ వగైరా నటవర్గం ఆత్రేయ మాటలు, పాటలు రాశారు ఇళయరాజా సంగీత దర్శకుడు

జయకృష్ణ సమర్పించే విష్ణు ప్రొడక్షన్స్ దొంగోడి పెళ్ళాం చిత్రానికి లక్ష్మీదీపక్ దర్శకుడు సుహాసిని నాయిక

సత్యమూర్తి రచన, దర్శకత్వంలో చుక్కపల్లి వేణుబాబు, కామినేని వెంకటేశ్వరరావు నిర్మించే శ్రీ వెంకటేశ్వరా పిక్చర్స్ సరస్వతి చిత్రంలో భానుచందర్ సరసన సుహాసిని నాయిక ఇళయరాజా సంగీత దర్శకుడు

కొన్ని పాటలకు కాశ్మీరులోను, కన్యాకుమారిలోను, క్లయిమాక్స్‌ను అండమాన్‌లోను షూట్ చేస్తాం, అన్నారు జి సి శేఖర్ ఈయన స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కోమల సత్యనారాయణ నిర్మించే చిత్రంలో భానుచందర్ సరసన నళిని నాయిక కొందరు నవ నటీనటులు కూడా పరిచయం గావింపబడతారు వేటూరి గీతాలకు చక్రవర్తి స్వరకర్త ఎస్ గోపాలరెడ్డి ఛాయాగ్రాహకుడు కోమలబాబు సమర్పణ

మల్లాది వెంకట కృష్ణమూర్తి సీరియల్ ధర్మయుద్ధం ఆధారంగా బెనర్జీ సమర్పించే కనిష్కా క్రియేషన్స్ ఇదే నా న్యాయం చిత్రాన్ని నందకుమార్ దర్శకత్వంలో టి వి సుబ్రహ్మణ్యరెడ్డి, ఎం ప్రదీప్‌కుమార్ నిర్మిస్తారు

వంశీ దర్శకత్వంలో సాయికృష్ణ జగన్ నిర్మించే తొలి చిత్రంలో సుహాసిని నాయిక

రవీంద్రబాబు దర్శకత్వం వహించే జయలక్ష్మి ప్రొడక్షన్స్ చిత్రంలో నళిని నాయిక

ఇవికాక వెంకట క్రియేషన్స్, జయలక్ష్మీ మూవీ క్రియేషన్స్ వగైరా సంస్థల చిత్రాలెన్నో ఉన్నాయి


శోభన్‌బాబు, బి. వి. ప్రసాద్ కాంబినేషన్‌లో తారకేశ్వరీ మూవీస్ తొలి చిత్రం

శోభన్‌బాబు సరసన విజయశాంతితో పాటు మరో ప్రముఖ తార ఉంటుంది సెప్టెంబర్‌లో షూటింగ్ పూర్తవుతుంది రాజమండ్రి, విశాఖపట్నం, అరకులోయ ప్రాంతాలలో ఔట్‌డోర్ షూటింగ్ ప్లాన్ చేశాం అక్టోబరులో రిలీజ్, అన్నారు కొడాలి బోసుబాబు ఈయన నిర్మించే తారకేశ్వరీ మూవీస్ తొలి చిత్రం షూటింగ్ జూన్ 1 న ప్రారంభమైంది రాజశ్రీ మాటలు, పాటలు రాశారు చెంగయ్య ఛాయ, సత్యం సంగీతం జయచంద్రారెడ్డి నిర్వహణ బి రామ్‌కిశోర్ సహదర్శకత్వం అశోక్‌కుమార్ ప్రొడక్షన్ రామారావు సహకార దర్శకత్వంలో దవళ చిన్నారావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం బి వి ప్రసాద్

"ముగ్గురు మిత్రులు" జూలై విడుదల

తమలో తమకు అపార్థాలు, ఎలాంటి మనస్పర్థలూ లేక ఎప్పుడూ ఒకరి గురించి ఒకరు ఆలోచిస్తూ, ఒకరి కోసం మరొకరు త్యాగం చేయడానికి సిద్ధపడే ముగ్గురు మిత్రులలో ఒకతనిపై ఒక దుష్టుని కారణంగా నింద పడుతుంది ఆ మిత్రులలో ఒకడైన డాక్టర్ గృహంలో పెద్ద మందుల పెట్టెను పాతి పెట్టించి, అతగాడు మందులను స్మగ్లింగ్ చేస్తున్నట్టుగా పోలీసులకు ఫోన్‌లో రిపోర్ట్ చేస్తాడు విలన్ మరో మిత్రుడైన ఎస్ ఐ వచ్చి, ఆ మందుల పెట్టెను స్వాధీనం చేసుకుని, తన మిత్రుడ్ని అరెస్ట్ చేసి తీసుకెళ్తాడు ఇలా అనూహ్యమైన మలుపులతో, హృదయాల్ని కదిలించి వేసే సంఘటనలతో రాజాచంద్ర స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో మురళీ మోహన్ సమర్పించే 'ముగ్గురు మిత్రులు చిత్రం జూలైలో విడుదలవుతుంది శోభన్‌బాబు- సుహాసిని, మురళీమోహన్ - సుమలత, చంద్రమోహన్ - తులసి, ఇంకా సత్యనారాయణ, గిరిబాబు, నూతన్ ప్రసాద్, ప్రసాద్‌బాబు, ఈశ్వరరావు, చలపతిరావు, అన్నపూర్ణ, అనిత ముఖ్య భూమికలు నిర్వహించారు మహేంద్రన్ కథకు గణేష్ పాత్రో సంభాషణలకర్త వేటూరి గీతాలకు చక్రవర్తి స్వరకర్త కె ఎస్ హరి ఛాయ, తార నృత్యాలు, సాహుల్ సాహసాలు, డి రాజగోపాల్ కూర్పు), సుబ్బారావు ప్రొడక్షన్, కిశోర్ నిర్మాణ సారథ్యంతో మాగంటి వెంకటేశ్వరరావు నిర్మాత

సాంఘిక ప్రయోజన కోసం మా చిత్రంలో సెక్స్ బాగా పెట్టాం! దానిమీద విరక్తి చెంది జనం మోక్షమార్గం వైపు మళ్ళాలని మా ఆశయం!





"కళ్యాణ తిలకం"లో మోహన్ బాబు, జయసుధ

"కుంకుమ రేఖ"

మే 29 నుంచి జూన్ 10 వరకు తణుకు ప్రాంతాలలో జరిగే షెడ్యూల్‌తో షూటింగ్ ముగుస్తుంది, అన్నారు గవిని కృష్ణ ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే చిన్ని కంబైన్స్ కుంకుమ రేఖ చిత్రంలో మురళీమోహన్, రంగనాథ్, నూతన్ ప్రసాద్, రాళ్ళపల్లి, మాడా, శశిధర్, చిట్టిబాబు, కాశీనాథ్ తాతా, ప్రభ, కవిత, జయవిజయ, జయమాలిని, కీలకమైన పాత్రలలో జె వి సోమయాజులు, మాధవి నటిస్తున్నారు ఆదివిష్ణు సంభాషణలు, లక్ష్మణ్ ఛాయ, నారాయణ కూర్పుతో ఐనంపూడి శివరాం, కృష్ణయ్య నిర్మాతలు

"ఉక్కు సంకెళ్ళు"

'వండలూరు, చెంగల్పట్టు అడవులలో, నెరికుంద్రం వద్ద ఓ పెద్ద ఫాక్టరీలో క్లయిమాక్స్‌ను చాలా థ్రిల్లింగ్‌గా పిక్చరైజ్ చేశాం జూన్ ఆఖరి వారంలో జరిగే పాచ్ వర్క్‌తో షూటింగ్ పూర్తవుతుంది తండ్రీ కొడుకులుగా కృష్ణంరాజు అపూర్వంగా నటించారు, అన్నారు పి నారాయణరావు ఈయన నిర్మించే నవశక్తి పిక్చర్స్ ఉక్కు సంకెళ్ళు చిత్రంలో కె ఆర్ విజయ, రాధిక నాయికలు జగ్గయ్య, శరత్‌బాబు, ప్రభాకర రెడ్డి, వంకాయల, పుష్పలత తతిమ్మా నటవర్గం సత్యమూర్తి మాటలు, గోపి పాటలు రాశారు శంకర్ గణేష్ సంగీతం, తార ఛాయ, సి వి రమణ సహదర్శకత్వం, వెళ్ళుస్వామి కూర్పుతో రాజభరత్ కథ, స్క్రీన్‌ప్లే సమకూర్చి, దర్శకత్వం వహించారు



శ్రీ వాణి సినీ ఆర్ట్సు "పున్నమి రాత్రి"

పౌర్ణమికి, డ్రాకులాకి ఈ చిత్ర కథతో సంబంధ ముంది పున్నమి రాత్రి రోజున మొత్తం కథ అంతా జరుగుతుంది మే 31 కి షూటింగ్ పూర్తి చేశాం అన్నారు ఎన్ వి సుబ్బరాజు ఈయన కథ, సమర్పణలో వి ఎస్ రంగనాధవర్మ నిర్మించిన పై చిత్రంలో భానుచందర్, పవిత్ర, స్మిత, గొల్లపూడి మారుతీ రావు, ఈశ్వరరావు, త్యాగరాజు, సాక్షి రంగారావు, భీమరాజు, డాక్టర్ శివప్రసాద్, థమ్, సిలోన్ మనోహర్, సంగీత, సునీత, సూర్యకుమారి, 'డ్రాకు'లాగా హైదరాబాద్‌కు చెందిన బారీ మనిషి నటించారు సాయినాద్. కొంపెల్ల విశ్వం సంభాషణలు రాశారు రాజ్‌కోటి సంగీతం, ఎన్ ఎస్ రాజు చాయ, లీలా కృష్ణ శిల్పం, గౌతమ్‌రాజు కూర్పు, ఎన్ బంగారు రాజు నిర్వహణతో పి చంద్రశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించారు

నటీ నటుల వివాహం

పలు తెలుగు, తమిళ చిత్రాలలో నాయికా నాయకులుగా నటించిన అనితారెడ్డికి, సురేష్‌కు ఇటీవల మద్రాసులోని ఆర్య సమాజంలో వివాహం జరిగింది సురేష్ తండ్రి దర్శక నిర్మాత ఎం ఎస్ గోపీనాద్ అనితారెడ్డి తండ్రి ఉదయకుమార్‌రెడ్డి (మాజీ తాత్కాలిక గవర్నర్ జస్టిస్ బి చంద్రారెడ్డి పుత్రుడు) మద్రాసు బ్లూ స్టార్ కార్యాలయంలో రీజినల్ మేనేజర్

టి. కృష్ణ దర్శకత్వంలో రామోజీరావు నిర్మించే ఉషాకిరణ్ మూవీస్ 6వ చిత్రం.

ప్రతి చోటా విషవృక్షంలా వేళ్ళూనుకుని స్వైర విహారం చేస్తున్న గూండాయిజాన్ని ఎవరికి వారు ఎలా ప్రతిఘటించవచ్చో ఒక నారి నిరూపిస్తుంది ఈ ప్రాతిపదిక మీద అల్లబడిన కథ, అన్నారు అట్లూరి రామారావు ఈయన నిర్మాణ సారథ్యంలో అభ్యుదయ భావుకుడు టి కృష్ణ దర్శకత్వం వహించే ఉషాకిరణ్ మూవీస్ 6వ చిత్రం షూటింగ్ మే 25న విశాఖపట్నంలో మొదలైంది మొత్తం షూటింగంతా ఆ పరిసరాలలోనే జరుగుతుంది విజయశాంతి, చంద్రమోహన్, చరణ్‌రాజ్, రాజశేఖర్, పి ఎల్ నారాయణ, వేలు, కాకినాడ శ్యామల, కొందరు నవ నటీనటులు పాల్గొంటున్నారు. ఎం వి ఎస్ హరనాదరావు సంభాషణలు, వేటూరి గీతాలు, చక్రవర్తి సంగీతం, నవకాంత్ ఛాయ, భాస్కరరాజు శిల్పం, గౌతంరాజు కూర్పుతో రామోజీరావు నిర్మాత

ఉషాకిరణ్ మూవీస్ 5వ చిత్రం 'ప్రేమించి పెళ్ళాడు కు మే 11 నుంచి 24 వరకు పాపి కొండలు వగైరా గోదావరీ తీరంలో జరిగిన షెడ్యూల్‌తో ఒక పాట మినహా మిగతా షూటింగంతా పూర్తయి పోయినట్లే ఇందులో భానుప్రియ, తులసి, సత్యనారాయణ, రాజేంద్ర ప్రసాద్, శుభలేఖ సుధాకర్, రాళ్ళపల్లి, వీరభద్రరావు, ఎర్రంనేని చంద్రమౌళి, జిత్ మోహన్ మిత్రా, హేమసుందర్, వై విజయ, రాధాకుమారి, అనిత పాత్రధారులు జొన్నలగడ్డ రామలక్ష్మి కథకు గణేష్ పాత్రో సంభాషణల కర్త వేటూరి గీతాలకు ఇళయరాజా స్వరకర్త భాస్కరరాజు శిల్పం, అనిల్ మల్నాడ్ కూర్పు, శేషు నృత్యాలతో వంశీ దర్శకుడు.

నూతన కథా నాయకుడు సాయిరామ్ "ఈ పోరాటం మార్పు కోసం"లో



హిందీ చిత్ర విశేషాలు

● మృణాళ్‌సేన్ చిత్రం ఏక్ ఆదూరీ కహానీ చిత్రంలో నటించిన అర్తిభట్టాచార్య త్వరలో దర్శకురాళ్ళ జాబితాలో చేరబోతోంది ఈమె మాఘుక్'అనే చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుందట

● సావ్వి అనే ఆంగ్ల పత్రికలో జీనత్ అమన్ కొన్ని శీర్షికలు నిర్వహిస్తుండేది ఇప్పుడు జర్నలిజానికి దూరమయ్యారా? అని ఒకరడిగితే, జర్నలిజానికేం – శాశ్వతమైనది అందులో ఏ వయస్సులోనైనా రాణించవచ్చు ఎటొచ్చీ సినిమా జీవితమే బుద్బుదప్రాయమైనది కదా? అంచేత. దీపమున్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకోవాలి. అందామె

● బాంకులనుంచి తిరిగొచ్చిన నిర్మాతల చెక్కులను భద్రపరుస్తుంటాడు తమిళ నటుడు జైశంకర్ ఒకసారి ఆయన అవన్నీ లెక్కబెట్టి చూస్తే రావలసిన బాకీ నాలుగు లకారాలను దాటిపోయిందట అయినా, ఆయన ఇంతవరకు ఆ బకాయి రాబట్టుకోడానికి ఏ నిర్మాతమీదా చర్య తీసుకోలేదట

● జనవరి 14 మధ్యాహ్నం 3 గం 35 ని లకి మా నాన్న ఆరోగ్యం విషమించిందని డీల్లీ నుంచి మా అన్న రాకేష్ ట్రంకాల్ చేసినప్పుడే ఆయనిక దక్కడని అనుకున్నాను ఎంచేతంటే వాళ్ళ కుటుంబంలో ఎవ్వరూ 48 ఏళ్ళకు మించి బతకలేదట మా నాన్న సరిగ్గా ఆ వయస్సులో అడుగెట్టబోతున్నప్పుడే అంత పనీ జరిగింది. అంది రతి ఈమె తన తండ్రి అంతిమ కోర్కెలు రెండిటిలో ఒకటి నెరవేర్చింది ఆయన డిల్లీ వెళ్ళడానికి ముందు రతిని త్వరలో వివాహం చేసుకోమనీ, సినిమారంగం నుంచి నిష్క్రమించమనీ కోరాడట ఆయన గతించిన నెల రోజులకు అనిల్‌విర్వాని అనే యువకుని పరిణయ మాడింది ఇంకా సినిమాలలో నటిస్తూనే ఉంది పాత చిత్రాలను పూర్తి చేస్తున్నానంతే కొత్త చిత్రాలేవీ ఒప్పుకోడంలేదు అందామె

● ఉత్సవ్ తర్వాత శశికపూర్ బాలకృష్ణ పేరున శ్రీకృష్ణలీలలను బాపు దర్శకత్వంలో తెరకెక్కిస్తారట కుణాళ్‌కపూరే కాక శశికపూర్ మరో పుత్రుడు కరణ్‌కపూర్ కూడా సినిమా నటుడయ్యాడు ఇతను సుల్తానత్ లో సన్నీ, శ్రీదేవితో పాటు నటిస్తున్నాడు

● ఏవో అభిప్రాయాబేదాలొచ్చి బార్యాభర్తలు విడాకులకు దాఖలు చేశారు బరోడాలో కోర్టులో జడ్జి వారిద్దరినీ ప్యార్ జూటా నహీ చిత్రాన్ని చూడమని సలహా ఇస్తూ, కేసును వాయిదా వేశారు ఆ చిత్రంలో మిథున్‌చక్రవర్తి పేద ఫోటోగ్రాఫర్ పద్మినీకొల్హాపురి కోటీశ్వరుని కుమార్తె ఇద్దరూ మనసులిచ్చి పుచ్చుకుని మనువాడతారు ఐతే, వాళ్ళ వివాహ విచ్ఛేదనకు నాయిక తల్లిదండ్రులు ఎంతో ప్రయత్నిస్తారు అంతిమ విజయం నాయికా నాయకులదే ఈ చిత్రం చూశాక ఆ దంపతులు కన్నీరుమున్నీరుగా విలపించి, ఆ తర్వాత కోర్టులో విడాకులను ఉపసంహరించుకున్నారట

● హమ్‌లోగ్ టి వి సీరియల్‌లో గయ్యాళి కూతురుగా పాల్గొనే కావ్య సినిమారంగంలో కాలూనింది విశ్వాస్ చిత్రంలో రాజ్‌బబ్బర్, స్మితా పాటిల్‌తో పాటు నటిస్తోంది దూరదర్శన్ దర్మమా అని నేను మేకప్ టెస్ట్‌లు లేకుండా, సినిమా కంపెనీల చుట్టూ తిరక్కుండా ఇట్టే సినిమా స్టార్ కాగలిగాను, అంటుందామె

● హిందీ సినిమారంగంలో నెంబర్ 1 అని చెప్పబడే శ్రీదేవికి ఇప్పుడు 20 హిందీ చిత్రాలున్నాయి ఆ తదుపరి స్థానం జయప్రదది స్మితాపాటిల్ 18, మీనాక్షిశేషాద్రి 14, పద్మినీకొల్హాపురి, షబ్నాఆజ్మి, టీనామునీమ్, రేఖలకు తలా 12 చిత్రాలున్నాయి ఈ లిస్ట్‌లో హేమమాలిని, జీనత్‌అమన్‌లు చేర్చబడలేదు ఒకప్పుడు రతికి 24 చిత్రాలుండేవట


—జి. వి జి



"ప్రచండ భైరవి"లో ప్రభ, నరసింహరాజు



"జై భేతాళ" 3–డి చిత్రంలో మాధవి



సినిమా

షూటింగ్ పూర్తి కావస్తున్న "పగటి దొంగ"

"కొద్ది పాచ్ వర్క్ మిగిలి ఉంది. దీని తమిళ వెర్షన్ హిట్ అయింది. త్వరలో తెలుగు వెర్షన్ గోపీకృష్ణ ద్వారా విడుదలవుతుంది," అన్నారు నటుడు హరిప్రసాద్. ఈయన శ్రీమతి పి. జయ ప్రతిభావంతంగా దర్శకత్వం నెరపిన రాజేశ్వరీ ఆర్ట్ పిక్చర్స్ సస్పెన్స్ చిత్రం "పగటి దొంగ"లో హరిప్రసాద్, పూర్ణిమ, సులక్షణ, అనూరాధ, నవనటుడు రాకేష్ పాల్గొన్నారు. గోపి మాటలు, సాహితి పాటలు రాశారు. శ్యామ్ సంగీతం, ప్రభాకర్ ఛాయతో పి. సుధాకర్‌రాజు నిర్మాత. □







సీరియల్

ముసురు వెలిసింది

కళ్యాణీ సోమరాజ్

(గత సంచిక తరువాయి)

విజయవాడలో వున్న రెండు రోజులు చాలా సందడిగా హడావిడిగా గడిచాయి ఒకరోజు అందరూ దుర్గ గుడికి, గాంధీ హిల్స్‌కి వెళ్ళారు రెండో రోజు 'కొండపల్లి' వెళ్ళి వచ్చారు రమ ఎప్పటి నుంచో కోనాలనుకున్న దశావతారాలు కొనుక్కుంది 'ఏనుగు అంబారి' ఒకటి కొని యశోదకి ప్రెజెంట్ చేసింది

రమా వాళ్ళు వచ్చే రోజున రెండు వేళ్ళు వెడల్పున్న 'నెమలి కంఠం' వెంకటగిరి చీర బొట్టుపెట్టి రమకి ఇచ్చింది యశోద రమ మొహమాటంగానే తీసుకుంది

నాకు మీ ఇల్లు చాలా నచ్చింది అక్కయ్యా! ఇలా చీరలు-గీరలు పెట్టనంటే మళ్ళీ రావాలనుంది

ఇది మొదటిసారికేలే! నువ్వు మీ ఇల్లే అనుకొని నువ్వు ఎప్పుడు రావాలనుకుంటే అప్పుడే రావచ్చు' ఆపేక్షగా ఆహ్వానించింది యశోద

కారు తెనాలి వెళ్ళే రోడ్డు వైపు కాకుండా, గుంటూరు దారి వైపు తిప్పాడు మూర్తి

అదేమిటి ఇటు కాదుగా మనం వచ్చింది రమ ఖంగారుగా అంది

వెళుతూ, వెళుతూ, అక్కయ్యను ఒకసారి చూసిపోదాం అసలే అమ్మకి కోపం వచ్చింది కూడాను '

రమ ముభావంగా వూరుకుంది నిజానికి ఆమెకు మనసులో ఎక్కడా వెళ్ళాలన్న కోరిక లేదు అలా అని చెబితే మూర్తి బాధపడతాడని మౌనం వహించింది

మూర్తి వాళ్ళు వెళ్ళేసరికి కాంతం ఇల్లు తాళం వేసి ఎవరింటికో పేత్తనానికి వెళ్ళింది చాలా సేపు ఆ ఎండలో నే నిలబడ్డాక కాంతానికి ఎలాగో ఈ కబురు తెలిసినట్లుంది, హడావిడిగా వచ్చింది

వాళ్ళు విజయవాడ వెళ్ళి వస్తున్నారని తెలిసాక, వెంటనే ఆమె మొహంలో రంగులు మారిపోయాయి

అదేమిటిరా ఇటు వస్తే నేను వచ్చేదాన్నిగా! చిన్నఅన్నయ్య రమ్మనమని ఎప్పటి నుంచో అంటున్నాడు ఈయన నన్నెక్కడికి తీసుకెళ్ళారు '

'ఏమోనే, కుదరలేదు మూర్తి అన్నాడు

రావాలని నీకుంటే రాలేవా! అంది నిష్ఠూరంగా

రమకి దాహంగా అన్పించి చొరవగా లోపలికి వెళ్ళి రెండు గ్లాసులతో మంచినీళ్ళు తెచ్చి ఒకటి తను తీసుకుని, ఒకటి మూర్తికిచ్చింది అప్పుడు కూడా కాంతం నోటి నుండి 'అయ్యో ఎండలో వచ్చిన వాళ్ళకి మంచినీళ్ళైనా ఇవ్వలేదు' అన్నమాట రాలేదు

రమా! ఆ చేత్తోనే కాస్త కాఫీ కలిపి పట్టుకురా పాలు, డికాక్షన్ స్టౌ పక్కనే వున్నాయి " అంటూ ఆడబడచు అధికారం అంతా ప్రకటించింది

రమ 'కాంతం' ప్రవర్తనకి లోలోపల చిరాకు పడుతూనే, కాఫీ కలిపి తీసుకొచ్చింది

ఇల్లు మూడు గదులున్న పోర్షన్! కాంతం భర్తకి టెలిఫోన్ ఎక్స్‌ఛేంజ్‌లో పని జీతం, ఎలవెన్స్‌తో బాగానే ముడుతాయి పిల్లలు ముగ్గురు మంచి కాన్వెంటులోనే చదువుతున్నారు అయితే కాంతానికి పొదుపరితనం, ఒబ్బిడి లేకపోవటం వలన, ఇల్లు, సంసారం తీరుతెన్ను లేకుండా వుంటుంది కాంతానికి తగని బద్ధకం ఇంటి పనుల మీద, పిల్లల చదువు సంధ్యల మీద ఆమెకు శ్రద్ధ లేదు. ఎప్పుడూ ఏవో పుస్తకాలు అద్దెకు తెప్పించి చదవటమో, ఇరుగుపొరుగు వాళ్ళతో వచ్చిన సినిమా కల్లా మార్నింగ్ షోకే వెళ్ళిపోవటమో కాంతం కాలక్షేపాలు మరీ ఇంటి పని చేసుకొనేందుకు బద్ధకం అన్పించినప్పుడల్లా భర్తను ఒప్పించో, నొప్పించో పుట్టింటికి వచ్చేస్తుంది

కాంతం భర్త ఆఫీసు నుండి రాగానే, పది నిముషాలు మాట్లాడి బయల్దేరారు మూర్తి, రమ

"భోజనానికి వుండమనవేం (వాళ్ళని అన్నాడు కాంతం భర్త

"వాళ్ళు మనలాటి వాళ్ళిళ్ళల్లో భోజనం చేస్తారా మీ పిచ్చిగాని' అంటూ తెలివిగా తప్పించుకుంది

రమ మాత్రం 'అమ్మయ్య రక్షించావు తల్లి " అనుకుంది

* * * * * *

4

ఆ రోజు ఇల్లంతా హడావిడిగా వుండటం గమనించింది రమ! ఎప్పుడూ లేంది కోడళ్ళిద్దరూ, ఇల్లు సర్దుతున్నారు తనంతట తాను రమ ఏవిషయాల్లోను తలదూర్చటం మానేసింది ఉతికి ఆరేసిన కర్టెన్స్‌ని ఇస్త్రీ చేసి కిటికీలకు కట్టసాగింది రమ

' రమా! నీ పచ్చల నెక్లెస్ ఒకసారి అడిగి తీసుకు రమ్మన్నారుఅత్తయ్యగారు" అంటూ ధనం వచ్చింది

'వుండండి బీరువాలో వుంది తీసి ఇస్తాను '

"ఈ రోజు ప్రసూనను చూడటానికి పెళ్ళి వారొస్తున్నారు నిన్ను కూడ మంచి చీర కట్టుకుని, రమ్మన్నారు అత్తయ్యా" ధనం నెక్లెస్ తీసుకుని వెళ్ళిపోయింది

రమ ఆర్గండీ ప్రింటెడ్ చీర కట్టుకొని మంచి ముత్యాల దండ వేసుకుని

జరిగిన కథ–2 : కట్నం ప్రసక్తి లేకుండా మూర్తి, రమ రిజిస్టర్ మేరేజి చేసుకుంటారు రమని వెంట పెట్టుకొని వచ్చిన మూర్తిని తల్లి తండ్రి తూలనాడినా పెద్దన్న, వదిన సీత ఆదరిస్తారు రమని చూడటానికని వచ్చిన మూర్తి పెద్దక్కయ్య, చిన్నక్కయ్య రమని ఈటెల లాంటి మాటలతో బాధిస్తారు మర్నాడు మూర్తి చేత, రమ చేత సత్యన్నారాయణ వ్రతం చేయించి, ఆ పీటల మీదే మూర్తి చేత రమకి 'మూడు ముళ్ళు' వేయించారు రమని తీసుకుని మూర్తి తన చిన్నన్నయ్య విశ్వనాథ్ ఇంటికి విజయవాడ వెళుతాడు విశ్వనాథ్, యశోద వీరిని చూడగానే ఎంతో ఆనందపడి పోతారు

వెళ్ళింది క్రిందకు

అప్పటికే పెళ్ళివారు వచ్చారులా వుంది గలగలా మాటలు విన్పిస్తున్నాయి

పెళ్ళికొడుకుతో పాటు అతని తండ్రి, తల్లి, అతని స్నేహితుడు వచ్చారు ప్రసూన వాళ్ళ అమ్మ కంచి పట్టుచీర, ధనం కాశికాయ గుళ్ళ గొలుసు, రమ ఇచ్చిన పచ్చల నెక్లెస్ పెట్టుకుంది కట్టుకున్నది ముదురు నీలం చీర అవటం వలన ప్రసూన ఆ చీరలో మరికొంచెం నల్లగా కనిపిస్తోంది వదినలు చెరో పక్కన రాగా ప్రసూన తెచ్చి పెట్టుకున్న వయ్యారంతో వచ్చి పెళ్ళికొడుకు ఎదురుగా పరచి వున్న చాప మీద కూర్చుంది

అదేమిటే ఏమిలేని దానిలా ఆ చీరేమిటి ఆ మెళ్ళో ఆ గొలుసేమిటి? తీక్షణంగా చూస్తూ అంది, సుందరమ్మ రమను!

రమ ఆవిడ నగల పిచ్చికి జాలిగా నవ్వుకుని 'వాళ్ళు చూసుకోటానికి వచ్చింది ప్రసూనని కాని నన్ను కాదు అంది

"సరేలే! నా మాట నువ్వు ఎప్పుడు విన్నావు గనక! ముందు ఆ కాఫీ అందరికి ఇచ్చిరా!

రమ అందరికి కాఫీ ఇవ్వటానికి హాల్లోకి వెళ్ళేసరికి, పెళ్ళికొడుకుతో సహా అందరి కళ్ళు ఆమె మీద వాలాయి

ఎవరీ అమ్మాయి? అంటూ ఆరాలు తీసింది పెళ్ళికొడుకు తల్లి సుందరమ్మను, దగ్గరకు పిలిచి

ఆ అమ్మాయి మా చివరి కోడలు రమ ఈ మధ్యే పెళ్ళి అయింది

"అలాగా పుట్టిల్లు ఏ వూరు కట్నం ఎంత ఇచ్చారేం (అంతటితో ఆగలేదు ఆమె "ప్రేమ పెళ్ళా రహస్యంగా అంది

'ఆ (ప్రేమ పెళ్ళే! నయాపైసా కట్నం ఇవ్వకుండానే వాళ్ళ అమ్మానాన్న వదుల్చుకున్నారు అందరికి ఆ అదృష్టం పడుతుందా! ఆమె మాటల్లోని హేళన, వ్యంగం రమ మనసులో తూట్లు పొడిచాయి

రమ వస్తున్న కోపాన్ని మునిపంటితో అదిమి పెడుతూ లోపలికి వెళ్ళిపోయింది

పెళ్ళివారు వెళ్ళిన వారానికి 'మాకు మీ అమ్మాయి నచ్చలేదంటూ' ఉత్తరం వ్రాసారు

"పెళ్ళి చూపుల సమయానికి తగుదునమ్మా అంటూ వచ్చింది రమ ఆ రంభను చూసాక మన అమ్మాయి నచ్చలేదు కాబోలు పోన్లే వెధవ సంబంధం ఇంత కంటే రాజా లాంటి సంబంధమే వస్తుంది అంటూ పెళ్ళివారి దగ్గర నుంచి ఉత్తరం వచ్చిందగ్గర నుంచి వాళ్ళను తిట్టిపోయ సాగింది సుందరమ్మ

రమ కర్థం కానిదల్లా ఒకటే ఈ ఇంట్లో ఎవరికేం (జరిగినా అది తన మీదగానే పోతోంది? ఎందుకని? కేవలం తనుకట్నం ఇవ్వని కారణం వల్లనా ఆ రోజు ఆమె కళ్ళు వర్షిస్తూనే వున్నాయి భర్తతో మనసు విప్పి చెప్పుకున్నా అతని నుండి పూర్తి సానుభూతి, స్వాంతన లభించదు

'అమ్మ ఓ పల్లెటూరిది ఆమె మాటలేం పట్టించుకోకు రమా! మాట కరుకు గాని మనసు మంచిది " అంటూ పైగా తల్లిని సమర్థిస్తాడు

ఆ మాటలు విని విని రమకు చికాకు కలుగుతోంది రమ క్రమంగా ఇంట్లో అందరితోనూ చాలా ముభావంగా ప్రవర్తించ సాగింది ఏదైనా పని వుంటే చేయటం లేకపోతే, పైన తన రూమ్‌లో కూర్చుని పుస్తకాలు చదువుకోవటమో, తప్పితే కొత్తగా తాను నాటిన పూల మొక్కల సంరక్షణలో కాలం గడపటమో చేయసాగింది

"గులాబి మొక్కలకి సంగీతం అంటే ఇష్టం మీరు ఎంత మ్యూజిక్ వినిపిస్తే అన్ని ఎక్కువ పూలు పూస్తాయి అంటూ ఆ మధ్య కొత్తగా పరిచయం అయిన ఒక లేడి డాక్టర్ మాటల మీద నమ్మకం వుంచి రోజు టేప్ రికార్డర్ తెచ్చుకొని మొక్కల మధ్య కూర్చుంటోంది రమ

అంతకు ముందే తోట్ల నిండుగా నీళ్ళు పోసిందేమో, డాబా అంతా తడితడిగా వుంది చీర కొద్దిగా ఎత్తి పెట్టి, కాళ్ళు ముందున్న టిపాయి మీదుంచి, కుర్చీలోంచి వెనక్కు జారిగిల పడి ఫెమినా చదువుతోంది!



సీత తన పెద్ద కూతురు 'సుమతి' ని బరబర లాక్కొచ్చి రమ ముందర పడేసింది

ఏమిటక్కయ్యా! ఏమైంది అంది ఖంగారుగా రమ సీతలో అంతటి ఆవేశాన్ని ఎప్పుడూ చూడలేదు

చూడు రమ దీని భాగోతం చదువుకోమని కాలేజికి పంపిస్తే ఇది అక్కడ చేస్తున్న పని ఇంట్లో అందరూ వింటారని ఇక్కడకు తీసుకొచ్చాను

'ఇంతకీ ఏమైంది'

ముసురు వెలిసింది

"నా నోటితో చెప్పాలంటే సిగ్గేస్తోంది ఆడపిల్లకు చదువెందుకని అత్తగారు వాళ్ళు వద్దన్నా వినకుండా, చదువు చెప్పిస్తున్నందుకు నాకు బాగానే గడ్డి పెట్టింది ఎంత తలవంపులు నలుగురిలో! సీత కోపంతో బుసలు కొడుతోంది

"అసలు విషయం ఏమిటో చెప్పు అక్కయ్యా, తిట్లు తరువాత తిడుదువుగాని "

"వెచ్చాలు రాద్దామని కాగితం కావలసి వచ్చి దీని నోట్సు తీసాను అందులోంచి జారి పడింది ఈ ఉత్తరం దీనికి ఉత్తరాలు వ్రాసే వాళ్ళెవరు లేకపోవటంతో అనుమానం కలిగి తీసి చదివాను ఎవడో దీనికి వ్రాసిన ప్రేమలేఖ 'ఏమిటీ? ఇది' అని దీన్ని నిలదీస్తే అప్పుడు బయట పెట్టింది ఎవరో మనం కులం కాదుట ఇదంటే వాడికి చాలా ఇష్టం అట- పెళ్ళి కూడా చేసుకుంటారుట ఎంతవరకు వెళ్ళిందో చూసావా వీళ్ళ వ్యవహారం ఈ విషయం మీ భావగారికి తెలిసిందంటే, దీన్ని, నన్ను పాతేస్తారు "

"అక్కయ్యా! ప్లీజ్ ఆవేశపడకు నేను అన్ని కనుక్కుంటానుగా'

"అందుకే నీదగ్గరకు తీసుకొచ్చాను ఇంక చదివింది చాలు గాని ఇంట్లో పడి వుండమను ఇప్పటికి చేసిన ఘనకార్యాలు చాలు ఇక చదివి మమ్మల్ని ఉద్ధరించక్కర్లేదు ఆడపిల్లలైనా, మొగపిల్లలైనా వీళ్ళే అనుకున్నందుకు బాగానే పాఠం నేర్పింది "అలా సణుక్కుంటూనే సీత వెళ్ళిపోయింది

రమ సుమతి వంక చూసింది సుమతికి నిండా పదిహేడు సంవత్సరాలు వుంటాయో లేవో అన్నట్లు వుంటుంది మొహం లేతగా, అమాయకంగా వుంటుంది ఎప్పుడూ 'పిన్ని-పిన్ని' అంటూ మిగిలిన వాళ్ళందరి కంటే ఆపేక్షగా వుండేది సుమతి ఒక్కతే! తల్లి కోపానికి గురి అయి తల దించుకుని నిలబడి వుంది ఆమె లేత బుగ్గలు కందిపోయి వున్నాయి కన్నీళ్ళు చెంపల మీదుగా జారుతునే వున్నాయి ఆమె దోషియో, నిర్దోషియో కాని 'సుమతి' అలా తల వాల్చుకుని తన ముందు నిలబడటం రమకి బాధగా అన్పించి, చటుక్కున లేచి సుమతి చేయి పుచ్చుకొని లోపలికి తీసుకెళ్ళి మంచం మీద కుర్చో పెట్టింది

'సుమతీ ఇదిగో నీ ఉత్తరం అని ఇంతకు ముందు సీత ఇచ్చిన ఉత్తరాన్ని పదిలంగా సుమతి కిచ్చేసింది.

'అదేమిటి పిన్ని చదవవా! ఆశ్చర్యంగా చూసింది రమ వంక

'ఊహు. ఇంకొకళ్ళ ఉత్తరాలు చదివే అలవాటు లేదు నాకు "

"నువ్వలా అంటుంటే నీ సంస్కారం బయట పడుతోంది కాని రేపు నలుగురిలో నన్ను నుంచో పెట్టి ఈ ఉత్తరం అందరికి చూపిస్తుంది అమ్మ అబ్బ తలుచుకుంటుంటేనే జలదరిస్తోంది

"అంత భయం వున్నదానివి ఎందుకలాటి పని చేసావ్?"

'నువ్వు కూడా అమ్మలా ఆలోచించకు పిన్ని "

'నేను మీ అమ్మలాటి దాననే నమ్మా! మా కందరికి నీ శ్రేయస్సే ముఖ్యం "

"నా శ్రేయస్సు! హు నాకేం హాని జరిగిందని ఇంత గొడవ '

"జరుగుతుందని మా భయం "

చిత్రంగా మాట్లాడుతున్నావు పిన్ని నువ్వు బాబాయి ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు కదా మరి నీకు హాని జరిగిందా?"

'నన్ను ఆదర్శంగా తీసుకోకమ్మా. నా పరిస్థితి వేరు నేను నా తల్లిదండ్రుల్ని ఒప్పించే చేసుకున్నాను అదీకాక ఏది మంచో, ఏది చెడో తెలుసుకోలేని పసిపిల్లవు లోకంలో ఎలాటి ఘోరాలు జరుగుతున్నాయో నీకు తెలియదు సుమతి మేమేం చెప్పినా నీ మంచి కోసమే."

"ఈ లోకం సంగతి నాకు పూర్తిగా తెలియక పోవచ్చు గాని ఈ ఇంటి పరిస్థితి నాకు బాగా తెలుసు పిన్ని అతను మన కులం కాకపోవచ్చు కాని అందంలో, అంతస్తులో, చదువు సంస్కారంలో నా కన్నా ఉన్నతుడే చదువుతున్న ఎమ్ బి ఎ. పూర్తి కాగానే మంచి ఉద్యోగం దొరుకుతుంది లేకపోతే వాళ్ళ నాన్నగారి బిజినెస్ చూసుకుంటాడట అన్నిటి కంటే ముఖ్యం అయింది కట్నం తీసుకోడు!'

నీకు నా పిచ్చె పట్టిందా!' రమ నవ్వుతూ అంది

"తల్లిదండ్రుల పరిస్థితి అర్థం చేసుకోగల ప్రతి ఆడపిల్ల అలాగే ఆలోచిస్తుంది పిన్ని

'కాని నీకు కట్నం ఇవ్వలేని స్థితిలో మీ నాన్న వాళ్ళు లేరమ్మా మనం వున్న వాళ్ళమే కదా! ఆ భయం నీ కెందుకొచ్చింది?

నువ్వు బామ్మ మాటలు వినో, పైపై స్థితిగతులు చూసో, వున్నవాళ్ళమన్న భ్రమలో వున్నావు పిన్ని నువ్వు కిందకొచ్చి మా అందరితో కలిసి గడిపేది చాలా తక్కువ పిన్ని అందుకే ఈ ఇంటి పూర్తి స్వరూపం, ఈ ఇంట్లో వాళ్ళ మనస్తత్వాలు నీకు తెలియదు '

'ఔను నువ్వన్నది నేను కాదనటం లేదు కాని నలుగురులో కలవలేక పోతున్నందుకు నేనెంత బాధ పడుతున్నానో నీకు అర్థం కాదు అందరూ ఏదో సూటి పోటి మాటలనటం తప్పించి, ఆప్యాయంగా ఎవ్వరూ మాట్లాడరు అందుకే నాకై నేను విధించుకున్నానమ్మా ఈ జైలు శిక్ష

'సారీ రమ పిన్ని నిన్ను అనవసరంగా నొప్పించానేమో "

ఫరవా లేదులే నువ్వు అనవసరమైన భయాలు పెట్టుకుని పండంటి జీవితాన్ని పాడు చేసుకోక '

'ఈ ఇంట్లో అమ్మా, నాన్న యంత్రాల్లా పని చేస్తుంటే, మిగిలిన వాళ్ళంతా ఏమి పట్టించుకోకుండా బతుకు తున్నారు తాతయ్యకి పెద్దలు సంపాదించి ఇచ్చిన ఆస్తిలో, అత్తయ్యల పెళ్ళిళ్ళకు, పురళ్ళకు, బాబాయిల చదువులక్కు సగం ఆస్తి కరిగి పోయింది నాన్న వ్యవసాయం చేపట్టాక, ఆస్తి పెద్దగా అమ్మకపోయినా, అప్పులు మాత్రం అవుతూనే వున్నాయి పెద్ద బాబాయి తన ఉద్యోగం ఏమిటో తనేమిటో ఇంటి విషయాలు పట్టించుకోడు ఇక రెండో బాబాయి క్కావలసిందల్లా తన జల్సా ఖర్చులకు కావలసినంత డబ్బు అది ఎలా వస్తుంది అని అనుకోడు కాదంటే ఆస్తి పంపకాలంటాడేమో అని తాతయ్యకి దిగులు తన వున్నంత కాలం ఈ ఉమ్మడి సంసారం ఇలా వుండ వలసిందే నని ఆయన తీర్మానం ఇక బామ్మ కొడుకుల కష్ట సుఖా లెప్పుడు ఆలోచించదు ఆవిడ మనస్సెప్పుడు ఏదో వంకతో కూతుళ్ళ కెలా ముట్ట చెప్పాలా అని ఆలోచిస్తూ వుంటుంది . అంటూ సుమతి క్షణంసేపు ఆగి, మనకు పుట్టిన వాళ్ళంతా అమ్మాయిలే సీతా! వీళ్ళ పెళ్ళిల్లు ఎలా చేయాలో తెలియటం లేదు ఇంక ప్రసూన పెళ్ళి అలాగే వుంది అమ్మ చూడబోతే దాని పెళ్ళికి పాతిక వేలైనా కట్నం ఇద్దాం అంటుంది పైగా పెళ్ళి ఖర్చు ఆస్తి కంటే అప్పులు ఎక్కువగా వున్నాయి " అంటూ చాలా సార్లు నాన్నగారు చెప్పటం విన్నాను పిన్ని అమ్మ చాలా అమాయకురాలు ఆవిడకే విషయాలు అర్థం కావు పట్టించు కోదు మూర్తి బాబాయి వచ్చి ఇక్కడ ప్రాక్టీసు పెట్టాక ఇంట్లో డబ్బు కోసం తడుముకోవటం కొంచెం తగ్గింది ' సుమతి చెప్పటం ఆపినా రమ ఆలోచిస్తూనే వుంది

ఆలోచిస్తున్నకొద్ది ఆమె అవగతమైనవి రెండు విషయాలు సుమతి తన అనుకున్నంత పసిపిల్ల అమాయకురాలు కాదని, రెండవది ఈ ఇంటి ఐశ్వర్యం అంతా ఊహా మాత్రందేనని"

"ఏమిటి పిన్ని ఆలోచిస్తున్నావు నాకు ఎలా నచ్చ చెప్పాలనేనా!

"కాదు సుమతి నిప్పులు కడుక్కున్నే ఆచారం మనింట్లో వుంది నువ్వా పోయి పోయి మరో కులస్థుడిని ప్రేమించావు. నీకు సపోర్టుగా నేను నిలుద్దామన్నా కట్నం లేకుండా పెళ్లి చేసుకున్నామని ఇంట్లో ఎవ్వరికి నామీద సదభిప్రాయం లేదు

'అలా అనకు పిన్ని నువ్వు అంటే అమ్మకి, నాన్నకి చాల గౌరవం బామ్మ, అత్తయ్యల విషయం వదిలెయ్యి "

"సరే ఆ విషయం వదిలెయ్యి మీ అమ్మగారింక నిన్ను కాలేజి మాన్పించే ప్రయత్నంలో వున్నారు అతని కోసం చదువు వదులుకుంటావా!'

'లేదు పిన్ని అతని కోసం చదువు వదలుకోను చదువుకోసం అతన్ని

ముసురు వెలిసింది

వదలుకోను

"మరి ముందు ఏం చేద్దామని నీ ప్లాన్!

'నువ్వు నచ్చ చెబితే అమ్మ కాదందు నన్ను ఇంటర్ పూర్తి చెయ్యనీ!

'సరే! మీ అమ్మని ఒప్పించే బాధ్యత నాది అయితే ఈ లోగా నువ్వు నాకు తెలియకుండా అతన్ని కలుసుకోకూడదు మాట్లాడకూడదు ఓ కే!'

ఓ కే పిన్నీ! ప్రామిస్! అంటూ రమ చేతిలో చేయి వేసింది. సుమతి

★ ★ ★ ★

రాత్రి పదకొండు దాటింది మూర్తి మంచి గాఢనిద్రలో వున్నాడు రమ లైటార్పిందే కాని నిద్రపోవటంలేదు ఆమె మనసులో సుమతి విషయం కదులుతూంది! మాట అయితే ఇచ్చింది కాని సీతక్కయ్య ఒప్పుకుంటుందన్న నమ్మకంలేదు ఎలాగైనా ఆమెను ఒప్పించాలి అవసరమైతే కారులో తనే కాలేజిలో దింపి తీసుకొచ్చే ఏర్పాటుకు తను సిద్ధపడాలి ఒకసారి సుమతి ప్రేమించిన అతన్ని చూడాలి! రమ ఏవేవో అనుకుంటూ ఆలోచిస్తూ అటు ఇటు దొల్లుతోంది ఇంతలో అడుగుల చప్పుడు! మెట్లు ఎక్కుతున్న సవ్వడి ఫాన్ శబ్దంలో లీలగా విన్పిస్తోంది వారం రోజుల క్రితం ఇలాగే అడుగుల చప్పుడు, అది దగ్గరగా తమ రూమ్ వరకు వచ్చి ఆగిపోయినయ్యి అప్పుడు భయంతో బిగుసుకుపోయింది తెల్లారాక మూర్తితో అంటే, అతను నవ్వుతూ తీసిపారేశాడు

అదంతా నీ భ్రమ రమా! బహుశ కలకన్నావేమో!'

దొంగ కావచ్చు కదా!' అంది

నాకు తెలిసినంతవరకు మా ఇంటికి దొంగలెవరూ వచ్చినట్లు గుర్తులేదు క్రింద నమ్మకస్తులైన పాలేర్లు ఇద్దరు పడుకుంటారు అని వాదించాడు

'ఇప్పుడు మళ్ళీ అదే అడుగుల ధ్వని శబ్దం క్రమేపి దగ్గర కొచ్చింది ఇంచు మించు గదివరకు తలుపు ఎవరైనా కొడతారేమోనని చూసింది కాని ఆ జాడ కన్పించ లేదు మూర్తిని లేపుదామన్న ఈలోగా ఆ వచ్చిన దొంగ పారిపోవచ్చు' అనుకుంటు రమ అలాగే చూస్తోంది కిటికి కర్టెన్ మెల్లగా పక్కకి తొలిగింది బయట అంతా చీకటి అవటం వలన రమ కేమీ కన్పించటం లేదు అయితే ఎవరో తమని పరిశీలిస్తున్నారని మాత్రం ఆమె గ్రహించింది రమ ఒక్క ఉదుటన లేచి బయట లైటు వేసింది. అంతే ఆ ఆకారం కర్టెన్ వదిలి మేడ మెట్ల వైపు పరుగు తీయటం, ఆ ఖంగారులో రెండు మూడు మెట్లు జారి క్రిందకు పడటం జరిగింది అయితే రమ ధైర్యం చేసి తలుపు తీసి బయటకు వచ్చి చూసేసరికి ఎవ్వరూ కన్పించ లేదు ఆ వచ్చిన వ్యక్తి దెబ్బ కూడ లెఖ్ఖ చేయకుండా పరిగెత్తుకు పోవటం ఆశ్చర్య పరిచింది రమని

5

రమ కాఫీ కలుపుతున్న సీతని చూస్తూ "అక్కా! నేనొక విషయం చెప్పాలనుకుంటున్నాను అంది

'ఏమిటది!

"సుమతిని కాలేజి మాన్పించ వద్దు అంతగా అయితే రోజూ కారులో సుమతిని డ్రాప్ చేసి సాయంకాలం నేనే తీసుకొస్తాను '

'సరే! మధ్యలో అది ఏం భాగోతాలు వేయదని నమ్మకం ఏమిటి?

ఇంక అతన్ని కలుసుకోనని నాకు మాట ఇచ్చింది!'

'సరే చూద్దాంలే! ముందు ఈ కాఫీ కాశీపతి కిచ్చేసిరా!' అంటూ రమ కిచ్చింది

రమ కాఫీ తీసుకొని వచ్చేసరికి ధనం వేణ్ణీళ్ళు, గుడ్డ తీసుకొని వెళ్ళటం చూసి 'ఎవరి కక్కయ్యా! అవి!' అంది

"మీ బావగారికి రాత్రి ఏదో సైకిల్ కొట్టిందట! కాలంతా వాచింది లేపలేక

ధర్మపథం



డుకృఞ్ కరణే

భజగోవింద ప్రబోధ గీతం ఎరగనివారు ఉండరు. వాటిని రేడియోలో విని గాని, ఎవరైనా పాడుతున్నా వినిగాని ఆనందించని వారు ఉండరు. వానిలోని భావం మీద ఆసక్తి ఉన్నవారికంటే సంగీతానికి ఆనందించే వారే ఎక్కువమంది కానవస్తారు.

వీటిని రచించిన వారు శ్రీ శంకర భగవత్పాదులవారూ, వారి శిష్యులున్నూ. వీని రచనకు గల కారణం కొంత మందికి తెలియక పోవచ్చు.

అతి ప్రాచీన కాలం నుంచీ కాశీ పట్టణం వేద సంస్కృత విద్యలకు నిలయం. అక్కడి మహా పండితులు సమస్త శాస్త్రాలకూ నిధులు. అందరూ అక్కడికే వెళ్లి శాస్త్రాలు నేర్చుకుని, కాశీ పండితులని పేరు పొందేవారు.

ఒకప్పుడు ఒక వ్యాకరణ విద్యార్థి ఒక యింటి అరుగుపై కూర్చుండి పాణినీయ ధాతు పారాన్ని వల్లె వేస్తూ "డుకృఞ్ కరణే" అని పదే పదే అంటున్నాడు. – "చేయుట అనే అర్థంలో కృఞ్ అనే ధాతువు" అని దాని అర్థం. "కరోతి =(చేయుచున్నాడు)" మొదలైనవి దాని రూపాలు. ఆ సమయంలో శిష్యులతో కూడా ఆ మార్గాన గంగానదికి పోతున్న శంకర భగవత్పాదులు వానికి ముక్తి మార్గాన్ని బోధించడానికి "భజగోవింద" ప్రబోధాన్ని ప్రారంభించారు. కొంత ఆదిశంకరులు చెప్పగా, తక్కిన దానిని వారి శిష్యులు పూర్తిచేసినట్టు ప్రసిద్ధి.

"ఓ బుద్ధిలేని వాడా! నీకు మరణ సమయం ఆసన్నమైనప్పుడు ఈ "డుకృఞ్ కరణే" అన్నది నిన్ను రక్షించదు. నీవు నరకంలో పడకుండా ఉత్తమ గతిని పొంద డానికి భగవంతుడైన గోవిందుడే శరణం. అందువల్ల నీవు ఆ గోవిందుణ్ణే యిప్పుడు సేవించు; తప్పక సేవించు" అని శ్రీ శంకరులు ప్రబోధించారు.

తరువాతి గేయాలలో లౌకిక విషయాలపై ఆసక్తి కలిగి, ఆధ్యాత్మికములపై ఆసక్తి లేని ప్రజల స్వభావం బాగుగా వివరించబడింది. భజగోవిందం వినే వారు కేవలం గానం పయినే ఆసక్తి చూపక, అందలి విషయాలను అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి. మనసారా భగవంతుని నామస్మరణం చేస్తూ, ఆ పరాత్పరుని సేవించుటయే ఉత్తమమైన ముక్తి మార్గం.

–బులుసు వేంకట రమణయ్య

పోతున్నారు మూర్తి లేస్తే కాస్త రమ్మను" రమ చేష్టలుడిగి నిలబడింది

"అయితే ఆ వ్యక్తి ఎవరో కాదన్నమాట కాశీపతియేనని తెలుసుకొనే సరికి ఆమెకు అతనంటే వున్న చికాకు రెట్టింపయింది ధనం భర్త కాలికి కాపడం పెడుతోంది గదిలో రమ కాఫీ కప్పు తెచ్చి టేబుల్ మీద వుంచింది

"అయ్యో! పాపం బావగారు ఎక్కడో జారిపడ్డారట బాగా గాయాలు తగిలాయా! అయినా అంత తొందరెందు కండి చీకట్లో చూసుకోకుండా పరిగెత్తారు కాబోలు అంది రమ వ్యంగంగా

"అబ్బ సైకిలు సైకిలు అన్నాడు కాశీపతి

"అదే లేండి సైకిలో గుద్దిందో మెట్ల మీద నుంచి జారి పడ్డారో పాపం దెబ్బ బాగానే తగిలింది ఏం పాపం చేసారని ఈ శిక్ష"

"అయ్యో! ఈయన కల్లో కూడ చీమకైనా హాని తలపెట్టరు రమా! పాపిష్టివాడు చూసుకోకుండా సైకిలు కొట్టి వుంటాడు" ధనం మాటలకు రమ

'ఔనౌను పాపిష్టివాడు కాకపోతే ఆ వెధవ పని లేమిటి అలాంటి వెధవ పనులు చేసే వెధవల్ని గట్టిగా భగవంతుడు శిక్షించక మానడు అక్కయ్యా!"

"అబ్బా ధనం, నొప్పి" అంటూ కాశీపతి ఆ మాటలు వినలేక బాధ ఎక్కువ పడ్డాడు

"మూర్తిని పంపురమా!" అంటూ ధనం మరొకసారి హెచ్చరించింది

రమ మూర్తితో ధనం చెప్పినట్టే చెప్పింది. అస్సలు విషయం చెప్పలేదు ఎంతైనా అతని అన్నగారి మీద అలా చెబితే అతను నమ్ముతాడా! ప్రత్యక్షంగా చూపించాక అసలు విషయం చెప్పాలి " అనుకుంది

(ఇంకావుంది)

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

పి ఆర్ ఎమ్ ఆర్ – సికింద్రాబాదు

★ రచనలు బాగుండి ప్రచురణ యోగ్యమని భావిస్తే ప్రచురిస్తామంటారు సంపాదకులు యోగ్యతకి అర్థం? ప్రచురితమవుతున్న రచనలన్నీ యీ పదాన్ని తృప్తి పరుస్తున్నాయా?

● లేదు x రేటింగ్ సినిమాల్లాంటి సీరియల్స్ సంపాదకులు పత్రిక అమ్మడం కోసం వేస్తున్నారేమో – మానిందే మంధై కూర్చున్నట్టు – అందరు ఆహా' ఓహో అన్న రచన (లేక ఉత్తరాలు) ప్రచురిస్తారు అంతమాత్రంచేత విమర్శ రాలేదని అర్థం కాదు పొగడ్త యిటు సంపాదకుడికీ, అటు రచయితకీ ధూపం వేయడమే కాదు – పత్రిక పిచ్చిగా అమ్మేలా చేస్తుంది ఇదొక విష చక్రం అటు రచయితేనా యిటు సంపాదకులేనా తెగించి ఆపాలే గాని – పాఠకుల ప్రమేయం లేదు యిందులో' ప్రేక్షకులకేం కావలిస్తే అదే సినిమా తీస్తాం అన్నట్టే మంది ఏది పడిపడి చదివితే' అదే వేస్తాం అని నిర్ణయించుకునే సంపాదకులని రాసే రచయితలని మీరూ నేనూ మార్చలేం అమ్మినన్నాళ్ళు వేస్తూనే వుంటారు రాస్తూనే వుంటారు ఐయామ్ సారీ

వి. వి ఆర్ – విజయవాడ

★ శాంతి శాంతి అంటారు అదెలా వస్తుందో చెప్తారా?

● చెడుని దరి చేరనివ్వకుండా వుండకల్గడమే – శాంతిగా వుండడం

కె వి. కె. ఆర్. విశాఖపట్నం

★ ప్రార్థనతో సర్వం సాధ్యపడతాయా?

● ప్రార్థన + కృషి –విజయానికి యీక్వేషన్ దేవుడికి మొక్కి కూర్చుంటే పంట పండదు దున్నుతూ వుండాలి

పి. ఆర్. కడప

★ మన భారత ప్రభుత్వం మైనారిటీలకి దడిసి తిరుపతి వెంకటేశ్వరస్వామి బొమ్మ కనీసం పది పైసల నాణం మీద కూడా ముద్రించలేకపోతూంది మన సంస్కృతిని ఎందుకు అణచి వేస్తున్నారు?

● సంస్కృతి వంగనామాల్లోనూ బోడి గుళ్ళలోనూ లేదు ఇక మనది సెక్యులర్ దేశం ఎవరి మతం, నమ్మకం వారిది అది దేశానికి రుద్దే హక్కు ఎవరికీ లేదు అందుకే మన నాణాల మీద మనిషికి సంబంధించినవే గాని మతానికి సంబంధించినవి వెయ్యరు ఇక మన దేవుళ్ళని వేయడం మొదలు పెడితే ముక్కోటి పైచిలుకు మైనారిటీల వారికి ఒకటో అరో. అప్పుడూ మనకే అన్యాయం జరిగిపోతుంది. అంచేత యిలా వుండడమే మంచిది

జి. జి. ఎస్. రేణిగుంట

★ పిల్లలు కన్న భర్తకు ప్రాధాన్యత నిచ్చే స్త్రీని, పిల్లల మాటకు విలువ యిస్తూ భార్యను చిన్నబుచ్చే భర్తలకు మీ సలహా?

● అసల్లేకుండా వడ్డీ వుండదు! అసలుకి గౌరవం యివ్వకపోతే ఎప్పటికైనా పిల్లలే బుద్ధి చెప్తారు ఈ ప్రపంచంలో పిల్లలకు మించిన అవకాశవాదులుండరు!

పి. ఎస్. విజయనగరం

★ కొందరాడు వారికి ముక్కు మీద కోపం ఉంటుంది అందరికీ వుంటుంది మీకు తెలియదా? అయితే కొంగుముడి, 'ఇల్లాలు-ప్రియురాలు' చూడండి

● ఇది మరీ బాగుంది–'సినిమా చూసి– నానుడి సృష్టిస్తున్నారు! వెనకటికో కుర్రాడు ఎద్దు బండి చూసి–'అరె సరిగ్గా సినిమాల్లోలా వుంది'అన్నాట్ట' సినిమాలని కాదు జీవితాలకి అన్వయించు కోవలసింది ఎందుకో తెలుసా? జీవితం – మూడు గంటల ముచ్చట కాదు

ఆర్. ఎస్. బలిజేపల్లి

★ మీరు ఓపికగా మా పిన్ని వేసిన ప్రశ్నలకి జవాబులు చెప్పారట అంతకు క్రితం రచయిత్రులకు గర్వం ఎక్కువ అనీ అందులోనూ మద్రాసులో వాళ్ళకు మరీ గర్వం అనుకున్నాను క్షమించండి అక్కయ్యా

● తెలియక ముందు తప్పు అంచనా వేసుకున్నా, తెలిశాక తన అంచనా పొరపాటని– గుర్తించడం కూడా కష్టమే తమ్ముడూ థాంక్యూ

కె. ఆర్. ఆర్. విజయవాడ

★ మీ దృష్టిలో నాగరికుడు ఎవరు?

● మాసిన గోడలో ఏ పి టి. రెడ్డినో, పికాసోనో చూడ కల్గినవాడు! లేకపోతే ఏ గారె తింటూనో దౌనట్‌ని జ్ఞాపకం చేసేవాడు?

ఆర్. ఆర్. ఎమ్. ఆర్. కొమరగిరి పట్నం

★ మీరు నవలలు ఎప్పుడు రాయడం మొదలు పెట్టారు? తొలి నవల ఏమిటి? ఇంత వరకు ఎన్ని రాశారు?

● 56లో అనుకుంటా అవతలిగట్టు. లెక్క చూసుకోలేదు– ఓ పాతికపైగా రాశానేమో

బి. ఎస్. వి. ఇచ్ఛాపురం

★ అగ్నిసాక్షి, దేవుడి సాక్షి, సంతకాల సాక్షి– మీరు ఎలాంటి పెళ్ళి చేసుకున్నారు?

● సంతకాల సాక్షి

★ సమాజంలో ఎక్కువగా చెడును సమర్థించే వాళ్ళున్నారు ఈ సమాజం కళ్ళు తెరిచేదెప్పుడు?

● మనం కళ్ళు తెరిచి నప్పుడు!

★ పాఠక లోకానికి మీరిచ్చే సమాధానాలు రెచ్చకొట్టే విధంగా వున్నాయి

● ఇది మరీ బాగుంది! నేటి సినిమా డైలాగుల కంటేనా?! □



ఆంధ్రపత్రిక పాఠకులకి చక్కటి అవకాశం!



కళ్యాణవేదిక
ఉచిత సమాచారం



జీవితానికి వివాహం ఒక మలుపు. 'ఒకరి కొకరు రాసిపెట్టడం' విధి చేతిలోవిదనే నానుడి అందరెరిగినదే. అయితే రాసిపెట్టినవారు చేరువయ్యే క్షణం అంత సులభం కాదు. మానవప్రయత్నం కూడా కావాలి. ఇందుకు ఎంతో శ్రమ, త్రిప్పట, వ్యయం అవుతోంది.

సమాజంలో నెలకొనియున్న ఈ సమస్యకు పరిష్కార మార్గంగా ఆంధ్రపత్రికలో కొంతకాలంగా "కళ్యాణ వేదిక" శీర్షికన తగ్గింపు రేట్లపై ప్రకటనలు వేయడం జరుగుతోంది.

ఈ శీర్షికను మరింతగా ప్రజలకు వుపయోగపడేందుకు వీలుగా విస్తృతపర్చి ప్రతి బుధవారం "కళ్యాణ వేదిక ఉచిత సమాచారం" శీర్షికగా ఆంధ్రపత్రిక దినపత్రికలో ప్రకటించాలనుకుంటున్నాము.

వధూవరులవివరాల వుచిత సమాచారము కోరువారు/యిచ్చేవారు పూర్తివివరములను అంటే వధువు/వధువుకు సంబంధించిన వయసు, చదువు, ఇతర అర్హతలు సుమారు **150** అక్షరాలకు మించనట్లు తెలుగులోనే స్పష్టంగా వ్రాసి, ఈ దిగువ కూపనును జతపర్చి మీ వూరిలోని ఆంధ్రపత్రిక ఏజెంటు ద్వారా పంపాలి. చిరునామా పిన్‌కోడ్‌తోబాటు సమగ్రంగా ఉండాలని మనవి.

ఆ విధంగా మాకు అందిన వధూవరుల సమాచారమును వుచితంగా వారమునకు ఒకసారి ప్రతి బుధవారం వీలువెంబడి ప్రకటిస్తాము.

ఉచిత వధూవరుల సమాచారము యివ్వదలచినవారు ఈ దిగువ నిబంధనలు పాటించాలి.

- ★ వధువు/వరునికి సంబంధించిన వివరాలు సమగ్రంగా, అచ్చులో **150** అక్షరాలకు మించనట్లుగా తెలుగులోనే స్పష్టంగా వ్రాసి పంపాలి.
- ★ వధువు/వరుల తల్లిదండ్రులు, సంరక్షకులు తాము యిచ్చే సమాచారము వాస్తవమని, ఎవరినీ కించపర్చే విషయము అందులో లేదని హామీ ఇవ్వాలి.
- ★ సమాచారం పంపేవారి పేర్లు వగైరా రహస్యంగానే వుంచబడతాయి. ప్రతి ప్రకటనకు ఒక బాక్సు నెంబరు కేటాయించి, వచ్చిన జవాబులు ఉచితంగానే వాటికి సంబంధించినవారికి నెల రోజులలోపు పంపడం జరుగుతుంది.
- ★ ఈ శీర్షికను కుల మత వర్గ భేదాలు లేకుండా అందరూ వుపయోగించుకోవచ్చును.
- ★ అందిన సమాచారము ప్రతి బుధవారం మాత్రమే. అవి అందిన వరుస క్రమంలో ప్రకటించబడతాయి. వీటిని త్రిప్పి పంపే ప్రసక్తి లేదు. కావున స్వంత అడ్రసుగల కవర్లు, లేదా స్టాంపులు జతపర్చకూడదు.
- ★ ప్రకటనకు ఏవైన అనర్హమైనదిగా తోచినపుడు వాటిని వెయ్యకుండా ఆపుచేసే హక్కు పత్రికకు వుంటుంది.
- ★ ఇతర విధములైన వుత్తరప్రత్యుత్తరములకు అవకాశం లేదు. ఫోటోలు పంపకూడదు.

కళ్యాణ వేదిక ఉచిత సమాచార కూపను

పేరు ______________________

చిరునామా ______________________

______________________ పిన్ కోడ్ ______________________

స్థానిక ఆంధ్రపత్రిక ఏజెంటు సంతకం ______________________

పందికొక్కులు కట్టిన సమాధి

సనగరం పార్థసారథి

చిమ్నీకి పట్టిన మసిలా వుంది ఆకాశం మసిపట్టిన చిమ్నీలా వుంది జట్కా రామయ్య మనస్సు అతని మనస్సు నిలకడగాలేదు ఆవేదనల కడలిగా వుంది దుఃఖం ముంచుకొస్తున్నా నిగ్రహించుకొంటున్నాడు

కన్నీటితో అతని కళ్ళు వుబ్బివున్నాయి గట్టిగా ఏడ్చి మనస్సు కుదుట బరచుకోటానికి అది అనువైన చోటనిపించలేదు రామయ్యకు

రామయ్య బండి కిరువైపులా పది పదిహేను వరకు గుర్రబ్బళ్ళున్నాయి అది బస్టాండు కావటంవలన రద్దీ ఎక్కువగా వుంది

కళ్ళ నుండి రాలాల్సిన అశ్రువులు చెంపల నుండి కారుతున్నట్టుగా వుంది అతని ముఖం భుజం మీది చిన్నటవలుతో ముఖం తుడుచుకొంటూ, ఆకాశం వైపు చూశాడు తలెత్తి

నల్లటి మబ్బులు గుంపులు గుంపులుగా పరుగెత్తుతున్నట్టుగా వున్నాయి మబ్బులన్నీ చేరి ముదుసలి అయిపోయిన సూర్యుణ్ణి మింగేశాయి, మృత్యువు దర్మారావు మాష్టార్ని మింగేసినట్టుగా

దర్మారావు మాష్టారు గుర్తుకొచ్చేసరికి రామయ్య ఆగలేక పోయాడు కన్నీరు చెంపల మీదుగా జారింది

చలిగాలి వీచసాగింది

అరె, అప్పుడే తుంపర కూడా పడుతోంది త్వరగా వెళ్ళాలి, అంటున్నాడు ప్రక్కనవున్న జట్కావాడు మరొకనితో

ఉన్నట్టుండి వాన ఎక్కువైనా అవుతుంది గిరాకీలులేవు ఇంటికైనా పోదాం' అంటూ ఒక జట్కావాలా గుర్రాన్ని అదలిస్తూ వెళ్తున్నాడు

ఒక్కొక్కరే వెళ్ళి పోయారు జట్కా రామయ్య ఒక్కడే మిగిలాడు

జట్కా వాళ్ళ మాటలు అతనికి లీలగా వినిపించాయి కానీ అతని ధ్యాసంతా దర్మారావు మాస్టారిమీదే వుంది

అంత మంచి మాస్టారు చచ్చిపోతే భూదేవి కూడా ఏడ్వాల్సిందే, అనుకున్నాడు రామయ్య

ముఖం మీద పడుతున్న వాన తుంపరులు అతని కన్నీటిని తుడిచేస్తున్నాయి

అంతటి చలిగాలిలో కూడా అతని కళ్ళు మండుతున్నాయి ఏదో వెదుకుతున్నట్టుగా అతను శూన్యంలోకి చూస్తుండి పోయాడు

అతని చూపుల్ని చీకట్లు చేస్తూ ఆకాశంలో మెరుపు మెరిసింది

రామయ్య రెప్పపాటున కళ్ళు మూసి తెరిచాడు వెంటనే దర్మారావు మాస్టారన్న మాటలు గుర్తుకొచ్చాయి

రామయ్యా! జీవితానికి మెరపు తీగకు అట్టే వ్యత్యాసం లేదు జీవితం అంతటి క్షణికమన్నమాట

అప్పుడాయన మాటల్ని తను నమ్మలేదు

అవును, దర్మయ్య బాబూ! మీ మాట యిప్పుడు నిజమనిపిస్తోంది మీకూ, మెరపు తీగకు భేదం లేదు

రామయ్యకు, దర్మారావు మాష్టారుకు పదిహేనేళ్ళ అనుబంధముంది అది మట్టిపాలయి పది గంటలయినా కాలేదు

జట్కాబండిలో మోకాళ్ళ మీద తలపెట్టుకొని, ముడుచుకొని కూర్చున్నాడు చెంపలమీదుగా జారుతున్న వెచ్చటి కన్నీరు మోకాటిని తడిపేస్తోంది

ఎక్కడో మెరిసిన మెరుపు, దాన్ని వెన్నంటే వురిమిన వురుముకు రామయ్య వులిక్కిపడ్డాడు ఈదరగాలికి కొద్దిగా వణికాడు

ఎంతగా ముడుచుకొని కూర్చున్నా వర్షపు తుంపరలతో పాటు ధర్మారావు మీది జ్ఞాపకాలు రామయ్యను తాకుతూనే వున్నాయి

★ ★ ★ ★

ఆనాడు బండి దిగుతూనే, వీధి అరుగుమీద కూర్చుని బాధపడుతున్న మాస్టారు దగ్గరకొచ్చి అడిగాడు రామయ్య ఆయన మౌనంగా తలెత్తాడు

ఆయన కళ్ళు నీటి బుగ్గల్లా వున్నాయి తన్ను చూడగానేకన్నీరు బొట బొట కారుస్తూ, రామయ్యా, అన్నాడు

ఆయన గొంతు జీరబోయింది

ఆయన కళ్ళలో నీళ్ళు చూసేసరికి తనలో కలిగిన ఆవేదన కారణం తెలియక చేలరేగిన ఆందోళన కలసిపోగా, ఏం జరిగింది దర్మయ్య బాబూ! అన్నాడు తను

పైనున్న వుత్తరీయాన్ని ముఖం మీద కప్పుకొని, రెండు క్షణాల తరువాత ముఖము, కళ్ళు తుడుచుకొంటూ అన్నాడు

రామయ్యా, నేను పుట్టకపోయి వుంటే ఎవరికీ బాధ వుండేదికాదు పుట్టిన వెంటనే చచ్చిపోయి వుంటే యింత అవమానం కలిగేదికాదు ఇంత జరిగి కూడా నాకు చావు రాలేదంటే నేను పాపమేమి చేసుకొన్నానో

ఏదో తీవ్రమైన సంఘటనే జరిగి వుండాలనుకున్నాడు తను ఆ వివరాలు అడిగి మరింత బాధ పెట్టడం యిష్టంలేక పోయింది తనకు

ఎన్నిసార్లు తుడుచుకొన్నా ఆయన కళ్ళు తడి అవుతూనేవున్నాయి 'ఆయన భార్యను పోగొట్టుకొన్నప్పుడు కూడా యింతగా బాధపడలేదు కానీ యీ వేళ యింతగా కృంగిపోతున్నాడు, అని అనుకున్నాడు తను

రామయ్యా నేను టీచర్‌గా చేరి నలభై ఏళ్ళు కావస్తోంది నేడో రేపో రిటైరు కాబోతున్నాను కొన్ని వేల మందికైనా చదువు చెప్పివుంటాను అయినా ఎవరి మనస్సును నొప్పించి వుండను , అని ఆగాడు మాస్టారు

ఆయన మాటలు తనకేమీ అర్థం కాలేదు

ఆయనే మళ్ళీ అన్నాడు, ఇన్నేళ్ళ అనుబవం, నా సౌమ్య ప్రవృత్తి అన్నీ మట్టిపాలయ్యాయి ఈనాడు ఒక పిల్లవాని తండ్రి నన్ను హీనాతి హీనంగా అవమానించాడు అతను యీ ప్రాంతపు వాడయ్యుంటే నా దగ్గర చదువుకునే వుంటాడు

ఒక్కొక్క మాటే తూచి అన్నాడు

ధర్మారావుతో పాటు పని చేస్తున్న శ్రీపతిరావు ద్వారా తెలిసింది కారణం

ఆ వూళ్ళోనే పని చేస్తున్న బ్యాంకి మేనేజరు కొడుకు దర్మారావు మాస్టారు క్లాసులో చదువుతున్నాడట హోమ్ వర్క్ చేసుకురాకపోతే, 'యికమీదటయినా తప్పక చేసుకురా,' అని మాస్టారు అన్నాడట అంతే! ఆ పిల్లవాడికి అవమానమనిపించి ఏడుస్తూ వెళ్ళిపోయాడు వాని తండ్రి వచ్చి మాస్టార్ని హీనంగా నానా మాటలు అని, వెళ్ళిపోయాడట తను అంతా విని, 'మీరంతా చూస్తూ వుండిపోయారా? అని అడిగాడు శ్రీపతిరావును

మాస్టారి సంస్కారం మా చేతుల్ని కట్టేసింది, అన్నాడు శ్రీపతిరావు

ఆయనంతే బాబూ! నోట్లో నాలిక లేనివాడు ఏమైనాఅడిగితే 'పేదవాడికి నోట్లో నాలిక వున్నా వొకటే లేకున్నా వొకటే' అని అంటాడు

★ ★ ★ ★

గతానికి వర్తమానానికి మధ్య వూగిసలాడుతూ, అంతే అంతే! అలాంటి ధర్మయ్య బాబు మళ్ళీ పుట్టడు, పిచ్చివాడులా పైకి అన్నాడు మెల్లగా

వాన అదికం కాసాగింది విపరీతమైన వురుములు మెరుపులతో వాతావరణం బయంకరంగా వుంది

రామయ్య యింటికి వెళ్దామనుకుంటున్నా

మనస్సు ఎదురు తిరుగుతోంది

దర్మారావు మాస్టారు యింటి ప్రక్కనే రామయ్య వేసుకున్న గుడిసె మాస్టారులేక బోసిపోయిన యింటి ముందునుంచీ వెళ్ళి, రామయ్య భరించలేడు అందుకే ఎంత కష్టంగా వున్నా అక్కడనుండి కదలడం యిష్టంలేదు రామయ్యకు

ఎదురుగా వున్న హోటల్‌లోని గోడ గడియారం పదిగంటలు కొట్టింది

ఏయ్, జట్కా' అని అరుస్తున్నారెవరో

ఆ పిలుపు నిద్రనుండి మేల్కొన్నట్టయింది తన పేరు 'జట్కా' కాకపోయినా ఆపిలుపుకు అలవాటు పడి, కళ్ళు నులుముకొంటూ చూశాడు

ముగ్గురు నిలబడి వున్నారు

రామయ్యనుండి జవాబు ఆశించకుండా జబర్దస్తీగా జట్కాలో కూర్చొన్నారు

నాకు ఆరోగ్యం బాగాలేదు ఈ బండి ఎక్కడికీ వెళ్ళదు వారు అంత దురుసుగ బండి ఎక్కడం కష్టం కల్గించింది రామయ్యకు

'అదేం కుదరదు వెళ్ళి తీరాల్సిందే, ఆ ముగ్గురిలో ఒకడన్నాడు

అతడి గొంతు గరగర మంటోంది అందరు తాగినట్టు వున్నారు ఒక్కటే కంపు తాగిన వారితో వాదించి లాభం వుండదనుకున్నాడు

ఎక్కడికి? అడిగాడు రామయ్య

ఊరవతల పాత బంగళాకు, మరొకడు జవాబుగా అన్నాడు

ఆ ముండల సత్రానికా?' ఈసడింపుగా అన్నాడు రామయ్య

ఏధైతే నీకేం? నీక్కావలసింది కూలి డబ్బులు పద మాట్లాడక, అతడి మాటల్లో అధికారం ధ్వనిస్తోంది

రామయ్య అతడి వైపు చూశాడు అతడి వయస్సు పాతికేళ్ళయినా వుండవనుకున్నాడు

గుర్రాన్ని అదలించాడు

బండిలో ముగ్గురు మత్తులో అసభ్యంగా ఏవేవో మాట్లాడుకొంటున్నారు

బయట వర్షం లోపల వాసన భరించలేనిదిగా వుంది రామయ్యకు

'అధః పతనము చెందేవాడికి మొదటి మెట్టు, అఖరిమెట్టు త్రాగుడే దాని జోలికి నువ్వెప్పుడు పోవద్దు రామయ్యా, ధర్మారావు మాస్టారు ఒకనాడన్న మాటలు గుర్తుకొచ్చాయి

చలికి, వానకు గుర్రం సకిలించింది

బండీలో నున్నవారు గట్టిగా నవ్వుకొంటున్నారు వెర్రిగా మాట్లాడుకొంటున్నారు

చలికి తట్టుకోలేను రామయ్యా, అని చిరుగులు పడిన రగ్గును నిండుగ కప్పుకునేవాడు ఇప్పుడీ చలికి ఏలా అయితున్నాడో మరచిపోదామని ఎంతగా ప్రయత్నించినా వీల్లేక పోతోంది రామయ్యకు

సంవత్సరం క్రితమే రిటైర్ అయ్యాడు దర్మారావు మాస్టారు ఆనాడు అతని ముఖంలో ఏ మాత్రం సంతోషం కన్పించలేదు రామయ్యకు ఈనాటినుండి నా జీవితం అఖరి దశకు వచ్చేసింది ఇంతవరకు నేనెవరికీ సాయం చేయలేని స్థితిలో వున్నా,



ఆకాశం

నిరుపేద గుండెల్లో గూడుకట్టుకున్న దైన్యంలా
ఆకాశంలో మబ్బు కమ్మింది
జీతాల రోజున ఉద్యోగి నవ్వే నవ్వులా
ఆకాశంలో మెరుపు మెరిసింది
కాలుజారిన కూతురిపై విరుచుకుపడే తండ్రిలా
ఆకాశంలో ఉరుము ఉరిమింది
అవినీతి అధికారుల జేబుల్లో కురిసే రూకల్లా
ఆకాశం నుండి వాన కురిసింది

– సురేంద్రరావ్ నిమ్మల

పందికొక్కులు కట్టిన సమాధి

యితరులకు బారం కాకుండా జీవించాను నాకు పిల్లల్లేకపోయినా యితరుల పిల్లలతో ఆనందం పంచుకున్నాను ఇక రేపటినుండి ఎలా జీవిస్తానో ఏమో ఎంతో నిరాశగా అన్నాడు

అంత దిగులెందుకు దర్మయ్య బాబూ! అడిగాడు రామయ్య

వస్తున్న జీతం యికమీదరాదు ఎలా గడపాలో తెలియడం లేదు

ఉద్యోగం అయిపోయిం తరువాత యిస్తారే, అది రాదా దర్మయ్య బాబూ!

ప్రావిడెంటు ఫండ్ కొంత రావాలి పెన్షన్ కూడా యిస్తారు ఎప్పుడు యిస్తారో ఏమో?

మీ దగ్గర చదువుకున్నోళ్ళు యిందరున్నారు గదా! మీరు ప్రయత్నం చేస్తే త్వరగా రాక పోతుందా?

నువ్వు అమాయకుడవు రామయ్యా! యీ లోకం తీరువేరు. నిరాశ దర్మారావు మాస్టార్ని వదల్లేదు

కానీ ఆయన ప్రయత్నం మానలేదు

ఆరునెలల్లో కొన్ని వందలసార్లు ఆఫీసు చుట్టూ తిరిగాడు ఆయన ఫైలు కదల్లేదు

రామయ్యా! దరిద్రం మహా శాపం మనిషికి అది అతన్ని సగం చంపేస్తుంది మిగిలిన సగం దరిద్రం పోగొట్టుకోడానికి చేసే ప్రయత్నంలో చస్తాడు అయినా మనిషి ప్రయత్నం మానలేదు, అతని మాటల్లాగే మనిషి కూడా దీనంగా కనిపించాడు రామయ్యకు

అది సరే మీ సంగతేమయింది దర్మయ్య బాబూ!"

ఏమీ కాలేదు ఏమీకాదు, నిర్లిప్తంగా అన్నాడు దర్మారావు మాస్టారు, ఇంతవరకు ఆ సెక్షనులో వున్నతను మరో సెక్షనుకు బదిలీ అయ్యాడట క్రొత్తగ మరో కతను ఆ సీటుకు వచ్చాడు నాకు సంబందించిన ఫైలు ఎక్కడుందో వెదకాలట వారం పదిరోజుల తరువాత రమ్మన్నాడు చూశావా! ఆరు నెలలుగా కానిది పదిరోజుల్లో అవుతుందా? అతను చేస్తాడా?

చేస్తాడేమో?

వేయగలడు కాని వేయడు ఈ వాతా పరణానికి ఎప్పుడో మార్పు రావాలి అంతవరకు ఆశతో జీవించాలి

దర్మారావు మాస్టారు వద్దకు ఒకటి రెండు తరగతుల విద్యార్ధులు ట్యూషన్‌కు వస్తున్నారు వారివద్ద డబ్బు తీసుకోడం ఆయన కిష్టం లేదు కానీ జీవించడానికి మరో ఆదారం లేదు ఆ డబ్బు కూడా పాతిక రూపాయలకు మించడం లేదు ఆదాయం చాలక ఒకోపూట ఒకోరోజు వుపవాసం చేసేవాడు

ధర్మారావు మాస్టారుకి రాను రాను బలహీనత ఎక్కువైపోయింది పెరుగుతున్న వయస్సు పోషణ లేకపోవడం అతనికి శతాదిక వృద్ధునిలా చేశాయి

నీరసం ముంచు కొస్తున్నా ఆఫీసుకు వెళ్ళి ప్రావిడెంటు ఫండుకోసం ప్రయత్నం చేస్తూనే వున్నాడు

కడుపు కట్టి నేను కూడబెట్టుకొన్న డబ్బులు రావాలంటే ఎన్ని బాదలో చూశావా? మొదటి తారీఖున వస్తే చెక్కు యిస్తామన్నాడు గుమాస్తా

పోనీలే దర్మయ్య బాబూ! యిప్పటికైనా కష్టాలు తీరినట్టే, సంతోషం వ్యక్తం చేశాడు రామయ్య

లేదు, రామయ్యా! మన కష్టాలు తీరేటివికావు పని త్వరగా అయ్యేందుకు ఫైవాడికి సర్దాలని రెండువందలు తెమ్మన్నాడు ఆ మాట విని నిరుత్తరుడైపోయాడు రామయ్య

ఈ వేళ తారీఖు పది ఇక యిరవై రోజులే గడువు రాత్రి పగలు కూలినాలి అయినా చేసి సంపాదిద్దామంటే, నాకు శరీరంలో శక్తి ఎక్కడుంది ఆ గుమాస్తాకు రెండు వందలెలా యివ్వగలను నా ప్రావిడెంటు ఫండు ఎలా తెచ్చుకోగలను ఈ జన్మలింతే , అని అంటూండగ ధర్మారావు మాస్టారి కళ్ళలో నీళ్ళు తిరిగాయి

మీరేం అధైర్య పడకండి నాబండి గుర్రం అమ్మి డబ్బు తెచ్చియిస్తాను

వద్దు, రామయ్యా! అలాంటి పని చెయొద్దు నీకున్న జీవనోపాధి పోగొట్టుకోవద్దు రుచి మరగిన పందికొక్కులు యీ రెండు వందలే సరి పోతాయా? అన్నిటినీ నిర్ణయించేది ఆ దేవుడే

తరువాత వారం రోజులకు మాస్టారుకి జ్వరం వచ్చింది 'లంఖణం చేస్తే పోతుందిలే,' అని ఒకపూట నిరాహారంగా వున్నాడు వస్తులకు అలవాటు పడిన అతని దేహం జ్వరాన్ని వదలకపోగా మరింత విషమింప జేసింది

రామయ్య తన శక్తికి మించే వుపచారాలు చేశాడు మందు లిప్పించాడు అయినా జ్వరం ఏమాత్రం తగ్గలేదు చాలా బలహీనంగా అయిపోయాడు

రేపే మొదటి తారీఖు ఈ వేళ జ్వరం తగ్గితే రేపుదయం ఆఫీసు కెళ్ళి చెక్కు తెచ్చుకోవాలి."

అలాగే బాబూ!, రామయ్యకు దర్మారావు మాస్టారుకు బ్రతుకుతాడన్న నమ్మకంలేదు

ఆ మాట అన్న తరువాత దర్మారావు మాస్టారు రెండు గంటలన్నా బ్రతకలేదు ఆయనకు అయిన వారు, ముందు వెనుక వున్నవారు అంతా కలసి రామయ్యే ఒక్కడే రామయ్యే సమాదిచేసి వచ్చాడు తనకు దర్మారావు మాస్టారుకు వున్న అనుబంధాన్ని సమాది చేసి వచ్చి చిన్న 'పిల్లాడిలా ఏడ్చాడు

* * * *

వర్షంలో ప్రకృతి బీబత్సంగా వుంది ఎక్కడో పిడుగు పడ్డట్టు బయంకరమైన శబ్దమయ్యింది

ఆ శబ్దానికి రామయ్య ఆలోచనలనుండి తేరుకున్నాడు

బయటి వాతావరణంతో తమకేమీ పట్టనట్టు జట్కాలో వున్న ముగ్గురు వుత్సాహంగా గోలగోలగా మాట్లాడుకొంటున్నారు

సాంబయ్యా! యీ వేళ నువ్విచ్చిన పార్టీ కన్నా పెద్ద పార్టీ నేను యిస్తాను రేపు ఆ ముగ్గురిలో ఒకడంటున్నాడు

నువ్వా, అంజనేయులు! పార్టీ యివ్వడం , కిచకిచమని నవ్వాడు సాంబయ్య

ఏం నేనైతే యివ్వలేననా? రేపు రెండొందలు ఒక టీచర్ తెచ్చియిస్తాడు ఆయన పి ఎఫ్ నేనే చూస్తున్నా అన్నాడు ఆంజనేయులు హుషారుగా

వారి మాటల్ని వినసాగాడు రామయ్య

ఆంజనేయులు యింతకే ఎవరో ఆటీచర్ అడిగాడు సాంబయ్య ఎవరో ఒక అమాయకుడు పేరు దర్మారావు తాపీగా అన్నాడు ఆంజనేయులు

రక్కున ఆగిపోయింది జట్కా

వర్షం పడుతూనే వుంది మెరుస్తూనే వుంది ఆకాశం అంజనేయులు బయటకు తొంగి చూసి, ఇదేంటి స్మశానం దగ్గర నిలిపావు ఇది దాటి వెళ్ళాలి బంగళాకు, అన్నాడు

రామయ్య మనస్సు స్థంభించి పోయింది

ఏంటయ్యా, అలా చూస్తావు? బండిపోనీ, అరిచాడు సాంబయ్య

దర్మారావు మాస్టారు యింకలేడు, బాబూ! గద్గద స్వరంతో అన్నాడు

ఏం? ఎందుకు ఆంజనేయులు కంగారుగా అడిగాడు తనకు వస్తాయనుకున్న రెండు వందలు రాకపోతాయేమోనని

మీరందరు కలసి అతన్ని సమాది చేశారు, అని చేతితో బాట కటువైపు చూపించాడు

అంతలో మెరుపు మెరిసింది

ఆ కాంతిలో ఆంజనేయులుకు సమాది కనిపించింది ఆ షాక్‌కు తట్టుకోలేక ముందుకు తూలి పడబోయాడు పడకుండా సాంబయ్య పట్టుకున్నాడు

నిర్వికారంగా రామయ్య బండిని ముందుకు తోలాడు □

పాఠకుని పేజీ

అడ్డం పోయి అసువులు బాసిన తండ్రి!

మెదక్ జిల్లా ఔరంగాబాదులో 50 సంవత్సరాల తేర్యా అనే అతను తన ఇద్దరు సుతులూ అనవసరంగా ఘర్షణపడి, వాగ్వాదన మీదుగా కేశాకేశి, ముష్టాముష్టికి తలపడేసరికి చూడలేక, వొద్దురా బాబూ అని మధ్యకు వెళ్ళాడట పోట్లాటలోని అంతరాయాన్ని భరించలేని చిన్నకొడుకు అమాంతం తన తండ్రిని ఎత్తి విసిరేశాడట ఆ తేర్యా దెబ్బకు ఆసుపత్రి పాలై, మర్నాడు చనిపోయాడట

పాఠశాల పక్కన శవ పరీక్షలు!

ఖానాపూరుకు చెందిన ఒక బుజ్జి పాఠశాల పక్కన వో చక్కని శవపరీక్ష శాల వున్నదట ఈ శాలకు శవాలు అనేక రూపాలతో, వాసన, కంపు, దుర్గంధాలతో రాపడం చూసిన పిల్లలు మధ్యాహ్న ఉచిత బోజనాలు కూడా ముట్టలేక, ముట్టితే వాంతులు చేసుకుని, ఇళ్ళకు పారిపోతున్నారట ఈ కారణంగా ఆ శాలకు శవాలు వస్తే ఆ స్కూలుకు శలవు ప్రకటిస్తున్నారట ఈ రెంటినీ విడదీయమని ప్రభుత్వానికి స్కూలు, ప్రజలు విన్నవించు కుంటున్నారట

పిల్ల నచ్చక ఆత్మహత్య!

వేలూరుకు చెందిన కరిగిరి అనే వూరిలో వో ప్రభుత్వ ఆసుపత్రిలో మేల్ నర్సుగా పని చేస్తున్న 28 ఏళ్ళ పరశురామన్ తన మేనమామ యింట్లో వుండేవాడట మేనమామ కూతురు తవమణి అనే ఆమెను అతని కిచ్చి పెళ్ళి చేయాలని ఇరుపక్షం వారూ నిర్ణయించి నిశ్చయించుకు తాంబూలాలు పుచ్చుకున్నారట పిల్ల బాగుందా అని తనని అడగలేదని తన మనస్సుకు నచ్చని ఆమెను చేసుకోడం యిష్టం లేని ఆ పరశురామన్ విషం త్రాగి ఆత్మహత్య చేసుకున్నాడట – చావు పరిష్కార మగునా!

బ్యాంక్ సొమ్ముని స్వాహా చేసిన స్వామీజీ!

బీహారుకు చెందిన ఎస్వాన్ అనే వో గ్రామంలోని వో బ్యాంకుకు ఒక స్వామి వారు వేంచేసి తన మహామలు చూపుతూ బ్యాంకు సిబ్బంది నంతటినీ తన చుట్టూ చేర్చుకున్నారట ఆనక తన చేతిలో లడ్డూలను సృష్టించి కాశీ ప్రసాదం తినుడు అని అందరికీ తినిపించారట వారు ఆ లడ్లు తిని మైకంలో పడిపోతే స్వామిజి క్యాష్ బాక్సుతో ఉడా యించారట

వివాహానికి అడ్డం వచ్చిన అంతస్తు!

మద్రాసుకు చెందిన మహమ్మద్ హాయన్ జలాలుద్దీన్ రస్ ఆల్ ఖైమస్ అనే ఇస్లామిక్ నగరంలో స్థిరపడి, అక్కడ స్థిరపడిన హైదరాబాదు వాసిని డాక్టర్ మహమ్మదియా బేగం అనే ఆమెను ప్రేమించాడట ఆమె కూడా అపని చేసి తీరా వివాహం ప్రసక్తి వచ్చేసరికి ఆవిడ తన స్థితి గతుల కాతను తగడని నిరాకరించిందట అతను వో సంస్థలో ఎక్కవుంట్స్ అసిస్టెంటట ఆవిడ గైనకాలజిస్ట్ అట ఆవిడ నిరాకరణ సహించలేని జలాలుద్దీన్ ఆమెను హత్య చేశాడట ఈ నేరం రుజువైనందు వల్ల ఇస్లామిక్ చట్టప్రకారం జలాలుద్దీనుకు శిరశ్ఛేదన శిక్ష చట్టం విధించిందట

పోలీసు స్టేషనులో అంధత్వం!


హైదరాబాదు అమీర్‌పేటలోని వో షాపులో పని చేస్తున్న శంకర్ అనే వో కుర్రాడు, మరో కుర్రాడు పోట్లాడుకున్నారట శంకర్ తండ్రి మల్లేష్‌యాదవ్ యింటికి తీసుకుపోతే ఆ రెండో వ్యక్తి పోలీస్టేష నుకు వెళ్ళి శంకర్ మీద రిపోర్టిస్తే వాళ్ళాతని యింటికి వెళ్ళారట శంకర్ తండ్రి తన కొడుకు అమాయకుడని వాదిస్తే వారు అతన్ని పోలీస్టేషనుకు లాక్కుపోయి అక్కడతన్ని కుళ్ళ పొడిచి, కళ్ళ మీద బలంగా కొట్టడం వల్ల కళ్ళల్లోంచి నెత్తురు కారి కళ్ళు కనబడకుండా పోయాయట


శీలాన్ని శంకించి భార్య హత్య!

ఆంబూరుకు చెందిన అణ్ణాన్ అనే అతను తన బార్య 30 ఏళ్ళ నవనీతం మీద ఎప్పుడూ సందేహపడుతూ, పోట్లాడుతూ వుండేవాడట ఈ బాధ భరించలేని నవనీతం తన 10 ఏళ్ళ కూతురు సుమతిని తీసుకుని పుట్టింటికి వెళ్ళిపోయిందట పెళ్ళాంలేక అణ్ణాన్ రామాపురం వెళ్ళి బార్యతో అత్తారింట్లోనే కాపురం పెట్టాట్ట వోరోజు రాత్రి పొలంలో పని ఎక్కువగా వుండడం వల్ల అర్ధరాత్రి వరకూ ఆ పని చేసి నవనీతం తన తల్లితో యిల్లు చేరిందట ఇంత రాత్రి వరకూ ఎవడి పక్కలో పడుకునొచ్చావే పాపిష్టి దానా అని అణ్ణాన్ తన బార్యను చావగొట్టి, అంతతో ఆగక కొడవలితో తల నరికి చంపేసి పారిపోయాట్ట

భార్యపై అనుమానం – కుమార్తెకి విషం!

రాణిపేటకు చెందిన శెట్టు అనే సుబ్రమణికి మూడేళ్ళ క్రితం జయలక్ష్మి అనే ఆమెతో వివాహం అయిందట అతనికి తన భార్య మీద పుట్టిడు అనుమానమట ఈ అనుమానాన్ని అతడు భరించలేక తమ ఒక ఏడాది పసిపిల్ల కింత విషం యిచ్చి చంపేసి, దాన్ని తానూ మరింత త్రాగాడట విషమ స్థితిలో అతన్ని వాలాజాపేట ప్రభుత్వ అనుపత్రిలో చేర్చారటయిన వారు □







సీరియల్

మల్లిక

(గతసంచిక తరువాయి)

ఇల్లంతా చూసి మళ్ళీ క్రింద హాల్లోకి వచ్చారు హాల్లో ఒకప్రక్క బార్ వుంది అక్కడికి వెళ్ళి డ్రింకులు తెచ్చుకుంటున్నా రందరూ

బార్గవ్ మల్లిక కూడా వెళ్ళారు కాక్టైల్స్ లిస్ట్ ఇచ్చాడు బార్ అటెండర్

మార్టినీ, పీన్యకొలాడా, రమ్ అండ్ కోలా, టామ్‌కాలిన్స్, స్క్రూడ్రైవర్, బ్లడీమేరీ, మన్‌హాటన్ మార్గరీటా డాకరీ జిన్ అండ్ టానిక్, సదరన్ కంఫర్ట్ వగైరా లున్నాయి ఇవికాక రకరకాల వైన్‌లు, షాంపేనులు వున్నాయి లిక్కర్స్ తీసుకోని వాళ్ళకు కోకాకోలా, క్లబ్‌సోడా, మినరల్ వాటర్ మొదలైన సాఫ్ట్ డ్రింక్స్ కూడా వున్నాయి

మల్లిక వైన్, బార్గవ్ సదరన్ కంఫర్ట్ తెచ్చుకుని కూర్చున్నారు వెయిటర్లు రకరకాల ఆర్డర్స్ తెచ్చి సర్వ్ చేశారు

ఇంకా జిమ్ వచ్చినట్లు లేదే? చుట్టూ చూస్తూ అన్నాడు బార్గవ్

వచ్చినా ఇల్లంతా తిరిగి చూస్తున్నాడేమో! అది సరే, డేవిడ్ ఎంతలో ఎంత ఎదిగిపోయాడో చూశావా?

అవును మొదట్లోనూ డబ్బున్నవాడే గాని ఇంత డాబు వుండేది కాదు అతను కెమికల్ శాంపిల్స్ తీసుకుని లాబ్ లాబ్‌కీ తిరగటం నాకిప్పటికీ గుర్తే! ఆలోచిస్తూ అన్నాడు బార్గవ్

వాళ్ళు మన్‌హాటన్ అపార్ట్‌మెంటులో వున్నప్పుడు చాలాసార్లు వెళ్ళాంగదూ? కాస్త ఖరీదైన అపార్ట్‌మెంటు, ఖరీదైన పర్నిచరేగాని ఇంత దర్జా ఏది? పార్టీలప్పుడు మనలాగే వచ్చేచెడీ అన్ని పనులూ వాళ్ళే చేసుకునే వాళ్ళు బార్యాబర్తలు ఇప్పుడు చూడు, కాటరింగ్ సర్వీస్! వెయిటర్లు బట్లర్లు, వంటవాళ్ళు!

ఈ ఇల్లు మాత్రం? ఎంత గట్టిగా బాంక్ వాల్ట్‌లాగా వుందో! ఇంతవరకూ అమెరికాలో ఇళ్ళు డబ్బాల్లాగా దడదడలాడతా యనుకునే వాళ్ళం కాలనీలో ఇళ్ళలాగా బైటా లోపలా ఒక్కలాగే వుంటాయనుకునే వాళ్ళం ఇక్కడ కార్లూ, ఇళ్ళూ, ఫర్నిచరూ– అన్నీ అందరికీ వుంటాయి కాబట్టి ఇంచుమించుగా అందరి జీవన పరిమాణం ఒక్కటే అనే జనరల్ అబిప్రాయం వుండేది కానీ ఈ ఇల్లు, ఈ పరిస్థితి చూస్తుంటే ఆ అబిప్రాయం ఎంత తప్పో అర్థమౌతోంది!

నవ్వాడు బార్గవ్ తాడి తన్నేవాడుంటే వాడి తల దన్నేవాడుంటాడని వినలేదా? దనవంతుడు ఎక్కడైనా ధనవంతుడే!

అమెరికా వచ్చినవాళ్ళంటే మన దేశంలో చాలా మందికి అసూయగా వుంటుంది– ఇక్కడ ఇంటికి రెండు మూడు కార్లు ఇంట్లో అన్ని పనులూ సులబంగా చేసుకోడానికి పరికరాలు, టి వి లు, స్టీరియోలు, వాల్ టు వాల్ కార్పెట్లు వుంటాయని

అక్కడి దనవంతుడు కూడా ఇక్కడి సామాన్యుణ్ని చూసి ఈర్ష్యపడటం కద్దు

ఎందుకంటే, అక్కడి దనవంతుడికి ఒకటి రెండు గదుల్లో ఏ సి వుంటే ఇక్కడి సామాన్యుడికి ఇల్లంతా సెంట్రల్ ఎయిర్ కండిషనింగ్, సెంట్రల్ హీటింగ్ వుంటుంది

అక్కడి దనవంతుల్లో కొందరికి మాత్రమే కార్పెట్ వుంటే ఇక్కడ కూలి చేసుకునే వాడిక్కూడా వాల్ టు వాల్ కార్పెట్ వుంటుంది

అక్కడ కొందరు మాత్రమే విమానాల్లో తిరిగితే ఇక్కడ అందరూ తిరగ గలరు

అయితే వాళ్ళకు తెలియని దేమిటంటే, అక్కడ లగ్జరీ అయినది ఇక్కడ కనీసావసరమని! ఇక్కడ వాతావరణాన్ని బట్టి కార్పెట్ కావాలనీ, ఇక్కడ వేరే వాహనా లుండవు కాబట్టి కార్లు అవసరమనీ చాలా మందికి తెలియదు

వాళ్ళకి తెలియంది ఇంకొకటి కూడా వుంది అది బాంక్ బాలన్స్‌లో తేడా! అక్కడి దనవంతులకు బాంకుల్లోనూ, వేరే విధంగానూ దనం మూలుగుతుంటే ఇక్కడి సామాన్యుడికి చిల్లిగవ్వ కూడా వుండదు ఇక్కడా సామాన్యుడికీ, ధనవంతుడికీ ఆ తేడా వుంది! కాకపోతే అక్కడిలాగా హండ్రడ్ పోల్చులో వుండదు ఇంకా ఏదో చెప్పబోతూ జిమ్ రావటం చూసి ఆగాడు

ఏమిటో డిష్కషన్‌లో వున్నట్లున్నారు! చాలాసేపైందా వచ్చి? అంటూ కూర్చున్నాడు జిమ్

అరగంట పైనే అయ్యింది నువ్విప్పుడే వస్తున్నావా?

అవును అంటూ మల్లికవైపు తిరిగి, హలో మల్లికా! చాలా రోజులకు చూస్తున్నాను ఎలా వున్నావ్? అని అడిగాడు

మల్లిక సమాదానం ఇచ్చేలోపలే అతని కళ్ళు విశాలంగా అయ్యాయి వ్వావ్! వౌ లవ్‌లీ యు లుక్!

చాల్లే! మీ అమెరికన్లకు పొగడ్తలు మంచినీళ్ళ ప్రాయమని ఎవరికి తెలియదూ? గొంగళి పురుగును చూసి శీతాకోక చిలకలా వున్నావంటారు

అలాస్, మల్లికా! వూరికే నన్నపార్థం చేసుకుంటున్నావ్ బార్గవ్ నడుగు నేనెంత బోళామనిషినో! వున్నదున్నట్లు మాట్లాడటం నా నైజం కావాలంటే నిన్ను మొదటిసారీ పరిచయం చేసినప్పుడు ఏమన్నానో తర్వాత బార్గవ్ నడుగు

తర్వాతెందుకు, ఇప్పుడే చెప్పవచ్చుగా?"

ఇప్పుడైతే నాకేం ఫరవాలేదు గాని నీకే అసౌకర్యంగా వుండొచ్చు లేచి డ్రింక్ తెచ్చుకోవటానికి వెళ్ళాడు

క్రేజీ పెలో! అతను వెళ్ళినవైపే చూస్తూ అన్నాడు భార్గవ్

అది సరే, మొదటిసారి నన్ను చూసినప్పుడు అతనేమన్నాడు? జిమ్ అన్న

జరిగిన కథ–9 : బార్గవ్ అమెరికాలో ఒక చిన్న ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు బార్గవ్‌కి మల్లిక పరిచయం అయ్యింది ఆమె ఉద్యోగంలో చేరినాక వారిద్దరు పెళ్ళి చేసుకున్నారు వారి జీవితం సాఫీగా సాగిపోతున్నా పిల్లలు మాత్రం కలుగలేదు అందుకై ఆ దంపతులు డాక్టర్ల చుట్టూ తిరగటం ప్రారంభించారు వారికి పిల్లలు పుట్టక పోవడానికి కారణాన్ని ఏ డాక్టరూ చెప్పలేక పోయాడు కానీ భార్గవ్‌కి మాత్రం తమకు తప్పక పిల్లలు పుడతారని నమ్మకం ఒంటరి తనంతో బాధ పడుతున్న మల్లికకి చిన్ననాటి స్నేహితురాలు అంజలి తారస పడటం ఆనందాన్నిచ్చింది ఎదురింటి పాప స్టెఫనీ అంటే మల్లికకు తగని ప్రేమ పిల్లల్ని పెంపకం తీసుకునే విషయంలో తమకి ఆసక్తి లేదని డాక్టరుతో చెపుతాడు బార్గవ్ డాక్టరు మాటలు విన్న భార్గవ్‌కి తనింట్లో చిన్నప్పుడు పాలేరుగా ఉండిన చిట్టిగాడు, వాడి పిల్లలు జ్ఞప్తికి వచ్చారు చిట్టిగాడి పిల్లలకు ఏదో ఒక దారి చూపించాలనుకుంటాడు చిట్టిగాడి భార్య చనిపోయిందని, వాడు క్షయతో బాధ పడుతున్నాడని తండ్రి ఉత్తరం ద్వారా తెలుసుకున్న భార్గవ్ ఆవేదన చెందుతాడు డేవిడ్ తన ఇంట్లో కంపెనీ తరపున ఇచ్చే 'క్రిస్ మస్' పార్టీకి మల్లిక, భార్గవ్ వెళతారు

తీరునిబట్టి ఏమని వుంటాడో వూహించటం కష్టంగా వుంది మల్లికకు

"ఇప్పుడేగా వీళ్ళవి పట్టి మాటలన్నావు?"

"చెబుతావా చెప్పవా" కోపంగా చూసింది

"సరే ఏమన్నాడబ్బా" "ఆఁ! నాది మంచి టేస్ట్ అన. నీలో పాయింట్ వుందని ఏదో ప్రత్యేకతా వుందనను చాలా? ఇంకా చెప్పాలా" కొంటెగా చూశాడు

"నామీద అంత మంచి అభిప్రాయం వెలిబుచ్చితే నాకు చెప్పనైనా లేదు" చిరుకోపంగా అంది

"చూశావా అప్పుడే ఎంత గర్వం వచ్చేసిందో! అందుకే చెప్పలేదు"

ఇంతలో జిమ్ వచ్చాడు

"ఇంతకు ముందు నన్ను కాంప్లిమెంట్ చేసినందుకు థాంక్స్ జిమ్! ఇంకొక విషయం ఇక నుంచి ఎప్పుడూ కావాలంటే అప్పుడు నన్ను పొగడవచ్చు" వుదారంగా అంది

"అయితే హాంప్ చెప్పేవాడు [illegible]" నవ్వుతూ అన్నాడు జిమ్

"చూశావా నా పొగడ్త [illegible] బుట్టలో [illegible] [illegible]



మల్లిక

నవ్య, మల్లికకు

మనవాడు పార్టీ కాస్త బాగానే అరేంజ్ చేసినట్లున్నాడు ఇల్లూ నాట్ బాడ్! చుట్టూ చూస్తూ అన్నాడు జిమ్

అప్పుడే ఏంచూశావ్? ఇల్లంతా చూసిరా

చూసింది చాలులే! ఇంకా లేనిపోని డిప్రెషన్ తెచ్చుకోవట మెందుకు?" కుర్చీ లాక్కుని కూర్చున్నాడు

వచ్చి గంటయ్యింది డేవిడ్ భార్య కనబడనే లేదు వీళ్ళను దాటి అటువైపు వెళ్తున్న డేవిడ్‌ని చూస్తూ అంది మల్లిక

మీకు తెలియదా? ఆవిడ మొగుణ్ణొదిలేసి, పిల్లల్ని తీసికెళ్ళిపోయి నెలదాటింది భార్గవ్! నేన్నీకు చెప్పలేదా? ఆశ్చర్యంగా అడిగాడు లాబ్‌లో ఎవరి గురించైనా ఏ పర్సనల్ విషయమైనా తెలుసుకోవాలంటే జిమ్ నడిగితే చాలు ముఖ్యంగా డేవిడ్ విషయాలు క్షుణ్ణంగా అతనికి తెలుసు ఎందుకంటే, డేవిడ్ పర్సనల్ సెక్రటరీ అతని గాళ్‌ఫ్రెండ్!

'త్వరలో నే డివోర్సుక్కూడా ఫైల్ చేస్తుందట ' జిమ్ కొనసాగించాడు, "కంపెనీలో సగం పెట్టుబడి ఆవిడదే బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్‌లో ఆవిడా ఒకతె! కంపెనీ స్ప్లిట్ అవుతుందేమోనని డేవిడ్ భయం బ్రతిమాలో బామాలో ఆవిణ్ని వెనక్కి రప్పించాలని ప్రయత్నిస్తున్నాడు

' అది సరే, ఒక్కడివే వచ్చావ్ నీ డేట్ ఏదీ?'

అంతలో డేవిడ్ సెక్రటరీ అటువైపు వెళ్తూ వీళ్ళ టేబుల్ దగ్గర ఆగి భార్గవ్‌కి హల్లో చెప్పి జిమ్ వైపు చూడకుండానే వెళ్ళిపోయింది జిమ్ జవాబు చెప్పనవసరం లేకపోయింది

'పోట్లాడుకున్నారా?' మామూలుగా అడిగాడు భార్గవ్.

యా."

"ఏ విషయం మీద?'

"నాకే గుర్తు లేదు '

ఇంతలో డిన్నర్ ఎనౌన్స్ చెయ్యటంతో అందరూ లేచారు బఫే పద్ధతిలో ఎవరికి కావల్సినవి వాళ్ళు తెచ్చుకున్నారు చాలా పదార్థాలున్నాయి "ఆర్‌డర్వ్స్" తినటంతో అప్పటికే కడుపు నిండుగా వుంది

మల్లిక శాలడ్, క్రీమ్డ్ ష్రింప్, ఫ్రైడ్ రైస్ తెచ్చుకుంది భార్గవ్, జిమ్ ప్లేట్లల్లో అన్ని పదార్థాలూ కొంచం కొంచంగా పెట్టుకున్నారు

డిన్నర్ తర్వాత వాల్ట్జ్!

లైవ్ ఆర్కెస్ట్రాకి అనుగుణంగా అందరూ డాన్స్ చెయ్యటం మొదలుపెట్టారు

భార్గవ్ మల్లికలు కూడా ఆ మధ్య నేర్చుకున్న డాన్స్ గుర్తు తెచ్చుకుంటూ స్టెప్స్ వేశారు

ఆ వినోద కార్యక్రమం ఎంతసేపు కొనసాగిందో తెలియదు గాని మల్లిక భార్గవ్‌లు మాత్రం ఒంటి గంట ప్రాంతంలో ఇంటికి వెళ్ళిపోయారు

* * * * * *

భార్గవ్ ఇంటికొచ్చేసరికి ఎనిమిది దాటింది. మల్లిక 'అగతా క్రిస్టీ" పుస్తకం చదువుతూ కూర్చుంది

'ఆకలిగా వుంది. అన్నం పెట్టేయ్ " బట్టలు మార్చుకోవటానికి పైకి వెళ్తూ అన్నాడు

వంటకాలన్నీ వేడిచేసి టేబుల్ మీద పెట్టింది మల్లిక

నైట్‌డ్రెస్ వేసుకుని క్రిందకు వచ్చాడు భార్గవ్

నువ్వు తినలేదా? టేబుల్ మీద రెండు ప్లేట్లు, గ్లాసులు చూసి అడిగాడు

వుహూ

ఇందాక ఫోన్ చేసినప్పుడు తినెయ్యమని చెప్పానుగదా? అన్నం వడ్డించుకుంటూ అన్నాడు

మాట్లాడకుండా తనూ వడ్డించుకుంది

ఇద్దరూ అన్నం ప్లేటులు పట్టుకుని డెన్‌లో కొచ్చి కూర్చున్నారు

భార్గవ్ టి వి అన్ చేశాడు తనకు కావల్సిన చానల్ తిప్పాడు నైట్‌టైం వాల్ స్ట్రీట్ రిపోర్టు అప్పుడే మొదలయ్యింది అన్నం తింటున్నంత సేపూ అతను చూస్తూనే వున్నాడు

మౌనంగానే భోజనం పూర్తయ్యింది

టి వి కట్టేసి ఆ రోజు మెయిల్‌తీసి చూశాడు భార్గవ్ వాళ్ల నాన్న వ్రాసిన వుత్తరం వుంది

చింపి చదవసాగాడు

నువ్వు పంపిన డబ్బు చిట్టిగాడికిచ్చాను నువ్వు చెప్పినట్లుగానే వాడు మొన్ననే టి బి శానిటోరియంలో చేరాడు నువ్వు అక్కడికే నెలనెలా డబ్బు పంపుతానని వ్రాశావు అదిగాక ఇంకా వాడి ఆఖరి కొడుకుని మెట్రిక్ కట్టించమని వ్రాశావు ఇదంతా నాకేమి అర్ధం కావటంలేదు అకస్మాత్తుగా చిట్టిగాడి కుటుంబం మీద ఇంత శ్రద్ధ ఏందుకు పుట్టుకొచ్చినట్లు? ఇంత డబ్బు ఎందుకు ఖర్చు పెడుతున్నట్లు? చిన్నప్పుడు మీ ఇద్దరూ కలిసి తిరిగేవాళ్ళు నిజమే! కాని, వాడొట్టి పాలేరువెధవేకదా? నీకంత డబ్బు ఎక్కువగా వుంటే నాకు పంపు మన పక్క పొలం అమ్మకానికొచ్చింది అది కొంటే ముందు ముందు నీ పిల్లలకుంటుంది

అది సరే, ఇంకా ఎంత కాలం పిల్లాజెల్లా లేకుండా రిసర్చి రిసర్చంటూ కూర్చుంటావు? ఇక్కడ నీ తోటివాళ్లకప్పుడే పెళ్లీడుకొచ్చిన పిల్లలున్నారు ఎంత పైకొచ్చి, ఎంత పేరు తెచ్చుకున్నా బిడ్డలుంటేనే జీవితానికి నిండుదనం, నువ్వు, కోడలూ ఆ విషయం మర్చిపోకండి

నవ్వొచ్చింది భార్గవ్‌కి, పిచ్చి నాన్న! కావాలని పిల్లలు పుట్టించుకోవటం లేదనుకుంటున్నాడు

ఈ మధ్య లాబ్‌లో కూడా ఒకళ్లిద్దరు అలాగే అడిగారు

"ఏం భార్గవ్! ఇంకా ఎంతకాలం ఫ్రీబర్డ్‌లాగా తిరుగుదామని? పిల్లలు బాదరబందీ అని, లేనిపోని బాధ్యత అని భయపడుతున్నావా? ఒక విషయం చెప్పనీ! వాళ్ళు మనకిచ్చే ఆనందంతో పోలిస్తే ఆ సమస్యలు సముద్రం ముందు నీటిబొట్టు లాంటివి ఇక ఆలస్యం చెయ్యకు, తొందరలో సిగార్స్ పంచకపోతే వూరుకునేదిలేదు '

ఇంత బ్రతుకూ బ్రతికి ఇంటినకాల చచ్చినట్లు, ఈనాడు ఎందుకూ కొరగాని ఈ వెధవలతో చెప్పించుకోవల్సి వచ్చింది కదా అనుకున్నాడు భార్గవ్.

"సిగార్‌ల దేముంది? అంత మనసుగా వుంటే ఇప్పుడే కొనుక్కొచ్చి ఇస్తాను బైటికి మాత్రం జోకింగా అన్నాడు–

వుత్తరం మల్లికకిచ్చాడు ఆమె చదివి టేబుల్ మీద పెట్టింది

'సంగతి మీ నాన్నకు వ్రాసెయ్యగూడదూ?'

'మనకొకటి తెలిస్తే గదా ఆయనకు వ్రాయటానికి?"

'మనకు తెలిసినంతవరకో డాక్టర్ చెప్పిన విషయమే ఆయనకు వ్రాయొచ్చుగా?'

'చూద్దాంలే "

(7)

భార్గవ్ ఎనిమిదికి ముందు ఇంటికి రావటం అరుదుగా జరుగుతోంది మల్లిక ఇంటికొచ్చి వంట, స్నానం ముగించి, రెండు మూడు గంటలు ఎదురుచూసినాకగాని అతను రావటం లేదు

పోస్ట్‌డాక్‌గా వున్నప్పుడూ, కంపెనీలో చేరిన కొత్తలోనూ అతను పగలనక, రాత్రనక అలా కష్టపడి పని చేశేవాడు. కెరీర్‌లో నిలదొక్కుకునే టైం గనక మల్లిక పెద్దగా పట్టించుకునేది కాదు. కానీ ఇప్పుడు? అప్పుడప్పుడూ అయితే ఫరవాలేదు రోజూనా?

అస్తమానం టి వి. చూస్తూ కూర్చోవటం ఆమెకు చెప్పలేని విసుగు.

పుస్తకాలు మాత్రం ఎన్నని చదువుతుంది?

చాలా రోజులు ఓపిక పట్టింది కానీ రోజులు గడిచిపోతున్నా భార్గవ్ వర్క్ స్కెడ్యూల్లో మార్పే లేదు ప్రొద్దున్న ఏడు గంటల కెళితే రాత్రి ఎనిమిది దాటాకే ఇల్లు చేరేది వీకెండ్సు కూడా వెళుతున్నాడీ మధ్య

ఒక శనివారం భార్గవ్ ఆఫీసు కెళ్ళాక ఏమీ తోచక అంజలికి ఫోన్ చేసింది. అదృష్టవశాత్తూ అంజలి ఇంట్లోనే వుంది మామూలుగా ఆమెది ఈవెనింగ్ షిఫ్ట్! చాలావరకు వీకెండ్సు కూడా పని చెయ్యాల్సి వుంటుంది అందుకే వాళ్ళని ఎక్కువసార్లు కలుసుకోవటం పడలేదు

చాలా రోజులైంది కలిసి సాయంత్రం భోజనానికి రండి ఆహ్వానించింది మల్లిక

సాయంత్రం డ్యూటీకి వెళ్ళాలి భోజనానికి కుదరదు వచ్చి కాస్సేపుండి వెళతాలే అంది అంజలి

ఒంటి గంట ప్రాంతంలో అంజలి ఒక్కతే వచ్చింది

రాజభూషణంగారు, పిల్లలూ ఏరి? అడిగింది మల్లిక

ఆయన కాలేజీలో పనుండి వెళ్ళారు పిల్లలు విడియో గేమ్స్‌లో పడ్డారు. చెవి మెలేసినా అవి విడిచిపెట్టి రారు కంపెనీ లేకపోతే పిల్లలు రారని అంజలి స్నేహితురాలితో చెప్పలేక పోయినా ఆ విషయం మల్లికకూ తెలుసుగాబట్టి మాట్లాడకుండా వూరుకుంది

విడియోలో ఇండియన్ మూవీ ఏదైనా చూద్దామా?

ఒద్దు బాబూ! సినిమాలు చూసి చూసి విసుగెత్తి పోతోంది కబుర్లు చెప్పుకుందాం మళ్ళీ నేను త్వరగా వెళ్ళాలి కూడా

సరే చెప్పు ఏమిటి నీ విశేషాలు?

నావేముంటాయ్? ఇంటి పని, బైటిపని, మొగుడూ పిల్లల పని! నేనింట్లో వున్నప్పుడు ఆయనా, పిల్లలూ వుండరు వాళ్ళున్నప్పుడు నేనుండను త్వరలో డ్యూటీ డేటైంకి మార్చుకోవాలను కుంటున్నాను సరే, నీ విషయాలు చెప్పు. ఇంకా గోరింకల్లా ఎన్నాళ్ళు తిరుగుదామని? ఇంకా పిల్లలకి ముహూర్తం కుదర లేదా? చిన్నప్పుడు అన్నది అక్షరాలా జరుపుతున్నట్లున్నావ్!

చిన్నప్పుడు – పెళ్ళయిన సంవత్సరం లోపునే బిడ్డ నెత్తుకోవాలనేది అంజలి కోరికైతే, అన్ని విధాలా అనువైన ఇల్లు ఏర్పడినాక గాని పిల్లల్ని కనగూడదనేది మల్లిక సిద్ధాంతం

అది తలుచుకుంటే నవ్వొచ్చింది మల్లికకు

శాస్త్ర ప్రకారం చేస్తే కుక్కపిల్లలు పుట్టాయన్నట్లు, అంతా ప్లాన్ ప్రకారం చేసినందుకేనేమో మా కసలు పిల్లలే పుట్టటం లేదు

నవ్వుతున్న మల్లిక ముఖంలోకి చూసింది అంజలి

అంటే, ట్రయ్ చేస్తున్నా అంటూ ఆగింది

కరెక్ట్! ఒకటి కాదు రెండుకాదు, ఏడు సంవత్సరాల నుంచి ప్రయత్నించటమూ, డాక్టర్లకు చూపించుకోవటమూ కూడా అయ్యింది

తెలుసుకోకుండా హాస్యంగా ఏదో అనబోయాను అయామ్ సారీ మల్లీ!" బాధగా అంది అంజలి

డోంట్ బి సిల్లీ! నీకు మాత్రం ఎలా తెలుస్తుంది?'

'ఏమన్నారు డాక్టర్లు?

ఎవ్రీథింగ్ ఈజ్ పర్‌ఫెక్ట్లీ ఆల్‌రైట్ అని'

ఇద్దరూ చాలాసేపు మాట్లాడలేదు

మల్లికే మొదట నిశ్శబ్దాన్ని ఛేదించింది నేనెప్పుడూ పిల్లల గురించి తపించి పోలేదని నీకూ తెలుసు బాధ నా గురించి కాదు భార్గవ్‌కి నీలాగే పిల్లలంటే ప్రాణం! చిన్నప్పుడు నువ్వన్నట్లే డజనుమందైనా కావాలనే వాడు. అట్లాంటి వాడికి అసలు పిల్లలే లేరనుకుంటే నాకు చాలా బాధగా వుంటుంది అంజలీ! ఇదంతా నా మూలానేనేమో అనిపిస్తుంది జీవితంలో కావాలనుకున్నవన్నీ లభించాయి పిల్లలు కావాలనుకోక పోవటం వల్లనే పుట్టటం లేదేమో! నావల్ల భార్గవ్‌కి ఎంత పెద్ద శిక్షో చూడు!

'చాల్లే, నీ పిచ్చి ఆలోచనలూ నువ్వూను! కావాలనుకుంటే పుట్టటానికి వద్దనుకుంటే లేకుండా పోవటానికీ– అదంతా నీ చేతుల్లో వుందనుకుంటున్నావా? అసలు, పిల్లలు ఒద్దుబాబో అనుకున్నవాళ్ళకే ఎక్కువ

స్మృతులు

– వసంతరావు వేంకటరావు

నీవు జనించింది మొదలు
ఏవేవో యోచించుచు,
ఈ ఉదయం వరకు నీవు
ఏమేమో చేసినావు,
ఏదో సాధించినావు,
ఎంతో ఆర్జించినావు,
ఎన్నెన్నో సౌఖ్యాలును,
ఎన్నెన్నో దుఃఖాలను,
ఎనలేని విలాస మదం,
ఎంతో హృదయారాటం,
ఎదలో అనుభవమవగా
ఎగెరినావు, క్రుంగినావు!

* * * *

ఎన్ని వత్సరాలీ గతి
సన్న సన్న జారినవో,
జారి ఎందు దాగినవో
జారిపోయి పోయినవో
భారమైన హృదయంతో
పరామర్శ చేసితివా?

* * * *

ఏమైనది గతమంతా?
ఎందైనా కనగలవా?
ఏదో స్మృతి రూపంలో
ఎదలో నిక్షిప్తమయ్యె!
స్మృతిగానే నిలిచిపోయె,
స్మృతి తప్ప మరేమి లేదు
ఇంద్రియాల కందదు గత
మెంత విచారణ చేసిన
కనిపించదు నేత్రాలకు,
వినిపించదు కర్ణాలకు,
స్పర్శ నిడదు చర్మానికి,
వాసన చూపదు ముక్కుకు

* * * *


గతమంతా స్మృతులే, స్మృతి
కంటె యథార్థమ్ము కాదు
స్మృతులు పదిలపరచి గతం
స్మరియించుటె కాని, మనకు
గతం తిరిగి అనుభవించ
గల సామర్థ్యం ఎక్కడ?

* * * *

గత మంతా స్మృతుల మయం,
స్మృతులే జీవిత సారం!


సుభాషితాలు

గురుపత్నీ రాజపత్నీ
జ్యేష్ఠపత్నీ తథైవచ
పత్నీమాతా స్వమాతాచ
పంచైతాః మాతరః స్మృతాః



గురువు భార్య, రాజు భార్య, అన్న భార్య, తన భార్య తల్లి (అత్తగారు), తన్ను కన్నతల్లి ఈ ఐదుగురూ తల్లులే (గురువు భార్య మొదలగు నలుగురు గూడ తల్లితో సమానమైన వారేయని భావము)

ఛిన్నోఽపి రోహతి తరుః
క్షీణో ప్యుపచీయతే చంద్రః
ఇతి విమృశంతః సంతః
సంతప్యంతే న తే విపదా



చెట్టు నరికి వేయబడినప్పటికీ మరల చిగుర్చుతుంది కదా! దినం దినం క్షీణించిన చంద్రుడు గూడా మరల పెరుగుచున్నాడు కదా! అని విమర్శ చేయుచూ సత్పురుషులు విపత్తు సంభవించినప్పుడు (వెనక సంపత్తు రాగలదని తలచి) మరీ పరితపించరు

— ఆయుర్వేద శిరోమణి రాజరాజేశ్వర శర్మ

మల్లిక

మళ్ళీ పుడతారు అయినా నీకేమంత వయస్సు ముదిరిపోయిందని నిరాశపడటానికి" నా మాట విని లేనిపోని దిగుళ్ళు పెట్టుకోకు ఒక్కొక్కసారి ఏదైతే కావాలని ఆదేపనిగా ఎదురు చూస్తామో అదంత దూరంగా పోతుంటుంది అదేం పట్టనట్టు కులాసాగా వుంటే అదే జరిగి తీరుతుంది' ఖచ్చితంగా అంది అంజలి

నువ్వు భార్గవ్‌లా మాట్లాడుతున్నావు అంజలీ' ఇది నువ్వన్నంత తేలికైన విషయం కాదు ఈ లోపల ఎమోషనల్‌గా సైకలాజికల్‌గా చాలా సమస్యలొస్తాయి అసలిప్పటికే మొదలయ్యాయని నా అనుమానం ఇదివరకు ఆఫీసెప్పుడైపోతుందా ఇంటికెప్పుడొచ్చి పడతానా అన్నట్టుండే వాడు ఇప్పుడు ఆఫీసే ఇల్లుగా మార్చుకున్నాడు ఆఫీసు నుండి లేటుగా రావటం వచ్చినాక కూడా వాల్‌స్ట్రీట్ జర్నల్స్ బిజినెస్ రిపోర్ట్స్ న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజి వివరాలు– ఇవే

ఇదివరకు వీకెండొస్తే బైట డిన్నర్లనీ బ్రాడ్‌వే షోలనీ సంపనీలన వెళ్తుండే వాళ్ళం ఇప్పుడా సరదాలు లేవు సరికదా ఇంటి పనుల్లోనూ చిన్నమెత్తు సాయం చెయ్యటం మానేశాడు ఇక ప్రతి చిన్న విషయానికీ అర్థం లేని వాదులాటలు'

ఓస్ అంతేకదా" మధ్యలోనే అందుకుంది అంజలి ఇంకా ఎట్లాంటి సమస్యలో అనుకున్నాను నేనొకటి చెప్పనా"

మీ జీవితాల్లో ఇప్పుడిలా మార్పొచ్చిందేమోగాని మా జీవితం ముందునుండీ ఇంతే మల్లీ' మొదట నుండీ ఈయనకు కాలేజీ స్టూడెంట్లు రిసర్చి గ్రాంట్లు కాన్ఫరెన్సులు ఇవే తప్ప ఇల్లనీ సరదాలనీ ఏం లేవు నేనూ జాబ్ చేస్తున్నా ఇంట్లో పనంతా ఒక్కదాన్నే చేసుకోవాలి ఆఖరికి మంచినీళ్ళు కూడా తీసికెళ్ళి ఇవ్వాలి వంటింట్లోకి రావటమంటే నామోషీ' అచ్చం మన పల్లెటూరి మోతుబరి రైతుల్లాగా నన్నమాట' చాలా మంది ఈ దేశం వచ్చినా పరిస్థితులను బట్టి మారతారు ఈయన మాత్రం అలాకాదు పెళ్ళాం బైట వుద్యోగం చెయ్యొచ్చు గాని తను మాత్రం ఇంటి పనుల్లో సహాయం చెయ్యకూడదు' ఒక్కొక్కసారి విసుగొచ్చి వుద్యోగం మానెయ్యాలనిపిస్తుంది కానీ పెరిగిన పిల్లలతో పెరిగే అవసరాలతో తప్పటం లేదు

ఇక మాకు వాదనలు రాని విషయం వుండదు నేను ఎడ్డెం అంటే ఆయన తెడ్డెం, ఆయన తెడ్డెం అంటే నేను ఎడ్డెం– తర్వాత ఆలోచిస్తే వాదించుకున్న విషయమేమిటో కూడా గుర్తు రాదు ఒక్కొక్కసారి ఈ మనిషితో ఇన్ని సంవత్సరాలిలా కాపరం చేశానా అని విస్తుబోతుంటాను కూడా' కానీ ఏం చేస్తాం" ఇది జీవితం' అన్నీ మనం అనుకున్న ప్రకారమే జరగవు వి హావ్ టు యాక్సెప్ట్ ది వే ఇటీజ్'

ఇంతకీ నేను చెప్పొచ్చేదేమిటంటే– చిన్న చిన్న విషయాలకే అప్‌సెట్ అవుతుంటారు చాలా మంది అలాంటిది, జీవితంలో వూహించని ఒక కఠోరసత్యాన్ని అంగీకరించవల్సి రావటం అనేది అంత తేలికైన విషయం కాదు ఈ పరిస్థితిలో భార్గవ్ గారి ప్రవర్తన సహజమైందేనని నా అభిప్రాయం నువ్వే ఓపిక పట్టాలి

ఓపిక పట్టటానికి నాకేం అభ్యంతరం లేదు అంజలీ' కాని ఈ బాధ దానంతటది పోయేది కాదు కొంత బైటి సహాయం కూడా కావాలి మనస్సు విప్పి చెప్పుకోవాలి ఓపెన్‌గా మాట్లాడ గలగాలి భార్గవ్ ఆ విషయం ఎప్పుడూ మాట్లాడడు లోపల అలా బాటిలప్ అయితే ఏదో ఒకనాడు బళ్ళున బద్దలవుతుందని నా భయం'


నువ్వే ఒకనాడు బలవంతానా అయినా సరే అతన్ని కూర్చోబెట్టి మాట్లాడు విచారపడకు మల్లీ' విచారపడుతూ కూర్చుంటే చెయ్యాల్సింది చెయ్యలేం సరే, టైమయినట్లుంది వెళ్తానిక లేచింది అంజలి

కాస్సేపు కూర్చో, కారెట్ కేక్ బేక్ చేశాను తిని వెళ్ళువుగాని కిచన్‌లోకి వెళ్ళింది మల్లిక

(ఇంకావుంది)

ఎరవు సొమ్ము

"లక్ష్మీశ్రీనివాసన్"



"అరుణా! నా మాట విను వాళ్ళు మనల్నెంతో ఆప్యాయంగా ఆహ్వానించారు అటువంటప్పుడు మనం వెళ్ళకపోతే బాగుండదు' అన్నాడు శర్మ

మీరు వెళ్ళండి, నేను రాను' అంది ఖచ్చితంగా అరుణ

మనిద్దర్నీ రమ్మని చెప్పినప్పుడు నేనొక్కడినే వెళితే ఏం బాగుంటుంది? వాళ్ళు మరోలా అనుకోవచ్చు నా మాట విని తొందరగా తయారవ్వు!" అన్నాడు బ్రతిమలాడుతూ శర్మ

అబ్బబ్బ రాను రాను అని నా నోటితో ఎన్ని సార్లు చెప్పిస్తారు ఈ పసుపు తాడుతో నేను నలుగుర్లోకి రాలేనండీ! అంది మెడలో పసుపుతాడు వైపు చూసుకుంటూ అరుణ

'అక్కడ ఎవరి హడావిడిలో వాళ్ళుంటారు నువ్వు పసుపుతాడు వేసుకొచ్చావో – పచ్చని బంగారం గొలుసు వేసుకొచ్చావో ఎవరూ చూడరు కాని బయల్దేరు!" అన్నాడు శర్మ

పెళ్ళయి ఇన్నేళ్ళయింది వున్నది పోగొట్టారే తప్ప వీసమెత్తు బంగారం కొనలేకపోయారు మీకేం తెలుసు ఆడవాళ్ళ సంగతి! ఇలాంటి పెళ్ళిళ్ళలో – పేరంటాలలో కట్టుకున్న చీరల మీదా – పెట్టుకున్న వస్తువుల మీదే వుంటాయి వాళ్ళ కళ్ళు అంది మొహం చిట్లించుకుని అరుణ

"అయితే నన్నిప్పుడేం చెయ్యమంటావ్? అసహనంగా అన్నాడు శర్మ

'నేను రావడం తప్పదనుకుంటే మీ మిత్రుడు గోపాల్‌గారి దగ్గరకెళ్ళి, ఆయన భార్య వస్తువేదైనా ఇవ్వమని అడిగి తీసుకురండి' అంది అరుణ

'ఏమిటీ, వాళ్ళ నడిగి వస్తువు తెమ్మంటావా నన్ను? పెళ్ళికి వెళ్ళడమైనా మానేద్దాం గాని చస్తే నేనలాంటి పని చెయ్యను!" అన్నాడు కోపంగా శర్మ

మరీ మంచిది వూరుకోండి! అంది నిర్లిప్తంగా అరుణ

అరుణ మొండితనం చూస్తుంటే శర్మకు ఒళ్ళు మండుకొచ్చింది అయినా అరుణ నేమనలేకపోయాడు తమ పరిస్థితి తెలిసీ అరుణ ఎందుకింత పట్టుబడుతుందో అతడికి అర్థం కాలేదు గోపాల్ కుటుంబంతో తమకు పరిచయం వున్నా వస్తువు ఎరువు కావాలని ఎలా అడగటం? తీరా వాళ్ళు కాదంటే ఎంత బాధ! ఇంత హైరానపడ్డం కంటే పెళ్ళికి వెళ్ళడం మానుకుంటే మంచిదన్న నిర్ణయానికి వచ్చి, ఏదో పుస్తకం తీసి తిరగేస్తూ కూర్చున్నాడు శర్మ ఆ ప్రసక్తి వదిలిపెట్టి తన పన్లు చూసుకోసాగింది అరుణ

ఇంతటికీ కారణం – ఆ వూళ్ళోనే వున్న శర్మ ముఖ్య బంధువులింట్లో పెళ్ళి రాత్రి పదకొండు గంటలకు ముహూర్తం! పెళ్ళికి రెండు రోజుల ముందే రమ్మని చెప్పారు వాళ్ళు. ఏదో మాట వరసకన్నారనీ, పెళ్ళి రోజు వెళ్ళొచ్చునీ మాట్లాడక వూరుకున్నాడు శర్మ అయితే వాళ్ళు వూరుకోకుండా ఆ రోజు ఉదయం మళ్ళీ మనిషిని పంపించారు ఆఫీసుకు సెలవు పెట్టేందుకు వీలుగాక పోవడంతో సాయంత్రం అరుణా, తనూ వస్తామని కబురు తెచ్చిన మనిషితో చెప్పాడు శర్మ అతను తప్పనిసరిగా రమ్మని మరోసారి చెప్పి – శర్మ పిల్లలిద్దర్నీ వెంటబెట్టుకొని వెళ్ళిపోయాడు – శర్మ ఆఫీసుకెళుతూ సాయంత్రం తనొచ్చేసరికి సిద్ధంగా వుండమని అరుణకు చెప్పాడు

తీరా సాయంత్రం శర్మ ఇంటి కొచ్చేసరికి చాలా ముభావంగా వుంది అరుణ అడగ్గా, అడగ్గా అసలు కారణం బయటపెట్టింది కనీసం మెళ్ళోకి చిన్న గొలుసైనా లేకుండా వెళితే తననంతా చిన్న చూపు చూస్తారని అరుణ బాధ! ఆ మాట నిజమే అయినా ఆ లోటు పూడ్చగలిగేది కాదు ఏదో చిన్న ఉద్యోగంతో సంసారం నెట్టుకొస్తున్న శర్మ ఇకముందు కూడా ఆ లోటు పూడ్చగలడన్న నమ్మకమూ లేదు ఇంట్లో అప్పుడప్పుడ ఏర్పడ్డ ఇబ్బందులకు అరుణ ఒంటి మీదుండే కొద్దిపాటి బంగారం ఏనాడో హరించుకుపోయింది. ఆ విషయం జ్ఞాపకొచ్చినప్పుడల్లా శర్మకెంతో బాధ కలుగుతుంది ఇలాంటి శుభకార్యాలు వచ్చినప్పుడు ఆ బాధ రెట్టింపు అవుతుంది అయినా అతడు చెయ్యగలిగింది లేదు సామాన్యుడు 'బంగారం' అనేదొకటుందని మర్చిపోవాల్సిన రోజులివి

–పుస్తకం తిరగేస్తున్నాడే కాని శర్మ దృష్టి దాని మీద లేదు వస్తామని చెప్పి వెళ్ళకపోతే పెళ్ళి వారేమనుకుంటారో నన్న ఆలోచన అతడి మనస్సును తొలుస్తోంది

ఇంతలో పెళ్ళివారింటి దగ్గర్నుంచి ఉదయం వచ్చినతను మళ్ళీ వచ్చాడు,

'ఇదేమిటి మీరొస్తారని ఎదురు చూస్తుంటే ఇక్కడ స్థిమితంగా కూర్చున్నారు? అన్నాడతను లోపలికొస్తూనే

మళ్ళీ కబురు రావడంతో సిగ్గుపడ్డాడు శర్మ అతడికేం చెప్పాలో తోచలేదు

ఇంకా టైముంది కదా అప్పుడే తొందరెందుకని . ." అన్నాడు కొన్ని క్షణాల తర్వాత ఏదో కటనకపోతే బాగుండదని

'భలేవారే నలుగురూ ఉంటే అదో సందడి!

ఏమ్మా మీరింకా అలాగే వున్నారు? తొందరగా బయల్దేరండి' అన్నాడతను అరుణను చూస్తూ

"అలాగేనండీ అలాగే అంది ముభావంగా గుమ్మంలో నిలబడ్డ అరుణ

'వచ్చేస్తారు కదూ! నాకింకా బజార్లో పనుంది నేను మళ్ళీ రాకుండా రావాలి మీరు" అంటూ నవ్వుతూ వెళ్ళిపోయాడతను

ఇక మనం వెళ్ళకపోతే సభ్యతగా వుండదు అరుణా! ఈసారికి నీ పట్టుదల సడలించుకొని నా మాట దక్కించు! అన్నాడు ప్రాధేయ పూర్వకంగా శర్మ

మీ మాటేగాని నా మాట వినిపించుకోరా మీరు? నలుగుర్లోనూ నన్ను చిన్నబుచ్చడం మీకు సరదాగా వుందా? మీరెన్ని చెప్పినా ఏదొక వస్తువు లేకుండా నేను రాలేనండీ!" అంది నిష్కర్షగా అరుణ

నీకిది న్యాయంకాదు అరుణా! మనకు లేనివి ఇప్పుడు కావాలంటే ఎలా వస్తాయి చెప్పు? అన్నాడు దీనంగా శర్మ

రావు గనకే గోపాల్‌గారింట్లో ఏదైనా అడిగి తీసుకురమ్మంటున్నాను

నేనేమంటూ వెళ్ళి అడగను? ఆవిడ నీకూ తెలుసు కదా నువ్వెళ్ళి అడిగి తెచ్చుకోకూడదూ! అన్నాడు రాజీకొస్తూ శర్మ

మీరు అడగలేరు కానీ నేను వెళ్ళి అడగాలా? ఈ గొడవంతా దేనికి మీరెళ్ళి వచ్చేయండి పెళ్ళికి!" అంది కుండబద్దలు కొట్టినట్టు అరుణ

'ఈ బోడి సలహా నువ్వు చెప్తావని కాదు అయిదు నిముషాల క్రితం కూడా వస్తామని వాగ్దానం చేసి ఇప్పుడు నేనొక్కణ్ణే వెళ్ళడం ఏమంత మర్యాద? సరే నువ్వు తయారవ్వు నేనే వెళ్ళి తెస్తాను! అని విస విస లాడుతూ బయటికొచ్చాడు శర్మ

వెళ్తున్న శర్మను చూస్తూ తన పట్టుదల నెరవేరినందుకు చిన్నగా నవ్వుకొని స్నానం చేసేందుకు పెరట్లోకి నడిచింది అరుణ

అరగంట తరువాత తిరిగి వచ్చిన శర్మ – ఇదిగో గొలుసు అప్పుడే ఏడైంది టైము తొందరగా కదులు! అన్నాడు కోపంగా

నాదేం ఆలశ్యంలేదు పదండి!" అంది. శర్మ

ఎరువు సొమ్ము

తెచ్చిన రెండు పేటల గొలుసు మెళ్ళో వేసుకొని, ఓసారి అద్దంలో చూసుకొచ్చి అరుణ

తలుపు తాళం వేసి, రోడ్డు మీదికొచ్చి రిక్షాలో పెళ్ళి వారింటికి బయల్దేరారు అరుణా, శర్మలు - వాళ్ళక్కడకు చేరుకునేసరికి పావు తక్కువ ఎనిమిదయింది

అప్పటికే భోజనాల కార్యక్రమం జోరుగా సాగుతోందక్కడ శర్మ బందువులకు ఒకే ఒక ఆడపిల్ల అవడంచేత అన్ని ఏర్పాట్లూ బారీఎత్తున చేశారు వచ్చిన చుట్టాలతో, స్నేహితులతో చాలా సందడిగా వుంది పెళ్ళి వారిల్లు ఎంత హడావిడిగా వున్నా అరుణా, శర్మలను సాదరంగా ఆహ్వానించారు వారు ఆలశ్యంగా వచ్చినందుకు మెత్తగా చివాట్లు కూడా పెట్టారు

అరుణ వూహించినట్టుగానే చాలా మంది ఆడవారు విలువైన నగలతో, ఖరీదైన చీరలతో పెళ్ళికి హాజరయ్యారు తమ తమ ఆడంబరాల్ని, అతిశయాల్ని ప్రదర్శించుకోడానికి ఆడవారి కంతకన్నా మంచి సమయం వుండదేమో!?

ఎనిమిదిన్నరయేసరికి బోజనాలు పూర్తయి– పెళ్ళి తతంగం మొదలైంది అంతా కల్యాణ మండపం దగ్గర చేరారు పెళ్ళిళ్ళు చెయ్యడంలో అనుబవజ్ఞులైన పేరయ్య శాస్త్రిగారు తన గంబీర కంఠంతో మంత్రాలు చదువుతూ పెళ్ళి కార్యక్రమాన్ని చాలా నిష్ఠతో జరిపిస్తున్నారు మంగళ సూత్ర దారణ పూర్తయ్యాక ఉత్సాహంతో ఉద్వేగంతో వధూవరులు పోటా పోటీలుగా తలంబ్రాలు పోసుకుంటున్నారు తమ పెళ్ళినాటి ఆ ముచ్చటను తల్చుకుంటూ అక్కడున్న ఆడా, మగా ఆ దృశ్యాన్ని ఆసక్తిగా చూస్తున్నారు

చటుక్కున అప్పుడే కరెంటు పోయింది అంతా చీకటిమయం పెట్రొ మాక్సు లైటు వెలిగించండి! అన్నా రెవరో కంగారుగా ఈ కరెంట్ ఎప్పుడూ ఇంతే ముందు లైటు వెలిగించి వుంచుకోవడం తెలియదూ? అన్నారు మందలిస్తున్న దోరణిలో మరెవరో మొత్తాని కైదు నిమిషాల్లో పెట్రొ మాక్సు లైటు వెలిగించారు– ఆ వెంటనే కరెంటూ వచ్చింది

మరి కాస్సేపట్లో వివాహ కార్యక్రమం పూర్తయింది వూళ్ళో వాళ్ళంతా ఎవరింటికి వాళ్ళు వెళ్ళిపోసాగారు అరుణా శర్మలు కూడా పెళ్ళివారితో చెప్పి, పిల్లల్ని తీసుకొని బయల్దేరారు

సగం దూరం వచ్చాక ఎందుకో మెడ చూసుకున్న అరుణ, అయ్యో నా మెడలో గొలుసేదండీ? అంది హడిలిపోతూ

ఉలిక్కిపడి శర్మ ఏమైంది గొలుసు? ఇంతవరకూ నిద్రపోతున్నావా? అన్నాడు కోపోద్రేకాలతో

లేదండీ, పెళ్ళి పందిట్లో నాలుగు సార్లు చూసుకున్నప్పుడు కూడా గొలుసు మెళ్ళోనే వుంది ఇంతలోనే ఏమైంది? ఇప్పుడెలాగండి బాబూ!" అంది ఏడుపు గొంతుతో అరుణ

ఎలా అనే నిన్నడుగుతున్నాను? నువ్వంత జాగ్రత్తగా వుంటే గొలుసెలా పోతుంది? తీవ్ర స్వరంతో అడిగాడు శర్మ

అంటే నేను అజాగ్రత్తగా వున్నానని మీ ఉద్దేశ్యమా నా మాట నమ్మండి! నేను చూసుకున్న నాలుగు సార్లు గొలుసు మెళ్ళోనే వుంది ఇంత చిత్రంగా ఎలా మాయమైందో అంటూ కొన్ని క్షణాలపాటు ఆలోచించి, బహుశా కరెంటు పోయినప్పుడే నా మెడలో గొలుసు పోయి వుండాలి కరెంటు వచ్చాక నేను చూసుకో లేదు ఒక్కసారి రిక్షా వెనక్కి తిప్పించండి అక్కడి కెళ్ళి అడుగుదాం! అంది కళ్ళలో నీళ్ళు సుడులు తిరుగుతూండగా అరుణ

పెళ్ళికొచ్చిన సగం మంది పైగా వెళ్ళిపోంచూ ఇప్పు డెవర్నడుగుతాం? కావాలని గొలుసు దొంగిలించిన వాళ్ళు తిరిగి ఇస్తారా? వద్దు వద్దు అంటున్నా నాచేత బలవంతంగా గొలుసు తెప్పించి– ఎంతపని చేశావ్ అరుణా! అన్నాడు శర్మ

ఎందుకైనా మంచిది ఒక్కసారి పెళ్ళివారింటి కెళ్ళి చూద్దామండీ! అంది ఏదో ఆశతో అరుణ

ఏమిటి చూసేది నీ మొహం నా మొహం!

అదేమిటండీ అలా అంటారు! గొలుసు మన స్వంతమా పోతే పోయిందని వూరుకోడానికి పోనీ మనకు కొనిచ్చే స్తోమతైనా వుందా? వెళ్ళి చూడకపోతే ఎలాగండీ?

నీకన్నీ తెలుసు అరుణా! మనకు లేనిది

గమనిక

వ్యక్తులపేర మీ రచనలు పంపితే వాటి పరిశీలనలో ఆలస్యం జరిగే ప్రమాదాలెక్కువ కనుక మీ రచనలన్నీ కూడా శీర్షిక పేరు కవరుపైన లేదా కార్డుపైన ఉదహరిస్తూ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ — 520 003 అన్న చిరునామాకి పంపండి.

—సం.

కావాలనడం తెలుసు పోతే కొనిచ్చే స్తోమత లేదనీ తెలుసు అన్నీ తెలిసే గొలుసు పోగొట్టావ్! నీ పిచ్చిగాని ఆ గొలుసు దొరుకుతుందన్న నమ్మకం లేదు సరే, అదీ చూద్దాం! అంటూ రిక్షా వెనక్కి తిప్పించాడు శర్మ

అక్కడికి వెళ్ళి బంధువులతో విషయం చెప్పాక శర్మ అనుకున్నట్టుగానే అన్నారు వాళ్ళు తమ ఇంట్లో అలా జరిగినందు కెంతగానో నొచ్చుకొని, కొంత సేపు పెళ్ళి పందిట్లో వెదికారు గొలుసు కనిపించలేదు చేసేది లేక బరువెక్కిన హృదయాలతో బాధతో అరుణా, శర్మలు ఇంటి కొచ్చారు

ఇంటి కొచ్చి రావడంతోనే విపరీతమైన తలపోటు ప్రారంభ మైంది శర్మకు ఆ బాధ భరించలేక తలకు అమృతాంజనం పట్టించి కళ్ళు మూసుకు పడుకున్నాడు పిల్లలు కూడా వెంటనే నిద్రలో పడ్డారు

అరుణ మాత్రం నిద్ర సంగతి మర్చిపోయింది ఆమె మనసు మనసులో లేదు భర్త కంత తలనొప్పి ముంచుకు రావడానికి కారణం తనే కాస్సేపటి భాగ్యం కోసం బలవంతంగా వస్తువు తెప్పించి భర్త నెంత ఇరుకున పడేసింది తను తెల్లవారితే గోపాల్ వాళ్ళకేం సమాధానం చెబుతాడు శర్మ! గొలుసు పోవడం నిజమైనా ఆ విషయం వాళ్ళు నమ్ముతారా? నమ్మినా తమ వస్తువు ఖరీదు ఇవ్వమని పట్టుబడితే తన భర్త ఏం చెయ్యగలడు? ఏ నెల కానెల సంసారం గడపటానికే కష్టపడుతున్న శర్మ ఇంచు మించు మూడు వేలు ఎక్కడ నుంచి తెస్తాడు?? ఇలాంటి ఆలోచనలతో ఆమెకు మతి పోతోంది పొంగు కొస్తున్న దుఃఖాన్ని బలవంతాన నిగ్రహించుకునే ప్రయత్నం చేస్తోంది

* * * * *

తెల్లవారి శర్మ కళ్ళు తెరిచే సరికి, సర్వమూ పోగొట్టు కున్న దానిలా ఎదురుగా కూర్చొని వుంది అరుణ

'నువ్వసలు నిద్రపోలేదా?' అన్నాడు లేచి కూర్చొని శర్మ

సమాధానంగా పెదవి విరిచి; ఇప్పుడేం చేద్దామండీ? అంది హీన స్వరంతో అరుణ

ఏం చెయ్యాలో నువ్వే చెప్పు? అన్న మాట ప్రకారం ఇప్పుడు గొలుసు పట్టుకెళ్ళి ఇవ్వకపోతే ఇంకాస్సేపట్లో గోపాల్ ఇక్కడి కొస్తాడు ఉద్యోగం రిజైన్ చేసి ఆ వచ్చిన డబ్బుతో వాళ్ళ వస్తువు ఖరీదు ఇచ్చివేయడం తప్ప మరో మార్గం కనిపించడం లేదు అన్నాడు ఒక నిశ్చయానికి వచ్చిన వాడిలా శర్మ

అతడికా ఉద్యోగం కూడా లేక పోతే తామెన్ని బాధలు పడాలో తెలిసిన అరుణ భయంతో కంపించి పోయింది చేతులారా చేసిన పొరపాటు కామె తల్లడిల్లి పోసాగింది అంతవరకూ దిగ మ్రింగుతున్న దుఃఖం ఆనకట్ట తెగిన నదిలా పొంగి పొర్లింది



ఆమె అవస్థ గ్రహించిన శర్మ, బాధపడకు అరుణా! ఒక విధంగా చెప్పాలంటే మనం చాలా అదృష్ట వంతులం! గోపాల్ వాళ్ళని వస్తువు అడగ లేక- అతని దగ్గరే అరవై రూపాయలు బదులు తీసుకొని, నిన్నెలా అయినా పెళ్ళికి తీసుకెళ్ళాలన్న ఉద్దేశ్యంతో రోల్డ్ గోల్డ్ గొలుసు కొని తెచ్చాను నువ్వు పొరపడినట్టే అది బంగారపు గొలుసని పొరపడి ఎవరో నీ మెడలోది దొంగిలించారు అదే గోపాల్ వాళ్ళ దగ్గర వస్తువు ఎరవు తీసుకునుంటే ఇప్పుడు నేను చెప్పినట్టు ఉద్యోగం రిజైన్ చెయ్యడం తప్ప మరో మార్గంలేదు మనకు ఇదీ ఒకందుకు మంచిదే అయింది ఇక వూరుకో!" అన్నాడు చిన్నగా నవ్వుతూ

ఆశ్చర్యంతో ఉక్కిరి బిక్కిరైన అరుణ, "ఎంత చల్లని మాట చెప్పారు ఇంకెప్పుడు ఎరవు సొమ్ముకోసం ఆశించనండీ! నాకు బుద్ధొచ్చింది వున్నదానితో తృప్తి పడ్డం కన్నా మించిన ఆనందం మరొకటి లేదని తెలిసొచ్చింది!" అంది తేలికపడ్డ హృదయంతో ★ □

హైదరాబాదు నోట్‌బుక్

త్యాగరాజ విగ్రహ ప్రతిష్ఠ:–

మే 27 28 29 తేదిలలో త్యాగరాజ గానసభలో జరిగిన సాంస్కృతికోత్సవాలు 29న త్యాగరాజస్వామి విగ్రహ ప్రతిష్ఠతో మరింత నిండుదనాన్ని పొందాయి త్యాగరాజ గానసభలో ప్రత్యేకంగా నిర్మించిన మండపంలో త్యాగరాజస్వామి, సీతా రామలక్ష్మణాంజనేయ విగ్రహాలు ప్రతిష్ఠించారు సుప్రభాత, వేదపారాయణ మోష మధ్య సంప్రోక్షణ విధిపూర్వకంగా ప్రతిష్ఠ జరిగింది ప్రతిష్ఠా సమయంలో త్యాగరాజ కృతులను కూడా పాడారు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ స్థపతి శ్రీ పెరుమాళ్ ఆచారి విగ్రహాలను సిమెంటు వేసి బిగిస్తున్నప్పుడు అందరూ సంతోషంతో జయ జయ నినాదాలు చేశారు శ్రీ చెరువు పార్థసారథి, ఆయన సతీమణి శ్రీమతి సుందరమ్మ సీతారామ కల్యాణం జరిపారు తర్వాత జరిగిన సమావేశంలో రాష్ట్ర హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ అల్లాడి కుప్పుస్వామి ప్రసంగిస్తూ, విగ్రప్రతిష్ఠ విశిష్టతను వివరిస్తూ, త్యాగరాజ మందిరమూ, గానసభ ప్రత్యేకమైన గౌరవం పొందగలవన్నారు ఇకమీద త్యాగ రాజస్వామి ఆరాధనోత్సవం ఇక్కడ ఏటా జరుగుతుంది రాష్ట్రంలోని సంగీత విద్వాంసులందరూ ఆనాడు వచ్చి గానం చేస్తారు శ్రీ నూకల చినసత్యనారాయణ ఆధ్వర్యంలో పలువురు పండితులు పంచరత్న కీర్తనల కచ్చేరీలు జరిపారు దాతలయిన భక్తుల విరాళాలతో ఆనాడంతా అన్నదానం జరిగింది మే 29 సాయంకాలం జరిగిన సమావేశంలో ప్రఖ్యాత మార్దంగికులు శ్రీ కోలంక వెంకటరాజుకు సన్మానం జరిగింది ఈయన త్యాగరాజస్వామి విగ్రహం చెక్కాడు ఆయన గొప్ప మార్దంగికుడుగా విఖ్యాతుడే గాని శిల్పిగా కాదు కాని, ఈ విగ్రహాన్ని గండరించడంతో ఆయన శిల్ప కళాకౌశలం అందరికీ తెలిసింది ఈ సమావేశంలో శ్రీయుతులు ఈమని శంకర శాస్త్రి, నూకల చిన సత్యనారాయణ, హరికథా విద్వాన్ శ్రీ సచ్చిదానంద భాగవతార్‌లను సన్మానించారు డాక్టర్ దివాకర్ల వెంకటావధాని త్యాగరాజ సాహిత్య సౌరభాన్ని గురించి ప్రసంగించారు ఈ సమావేశానికి ఆంధ్ర ప్రభ సంపాదకులు శ్రీ పొత్తూరి వేంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు మే 30న కూడా అన్నదానం జరిగింది సర్వీశాయి ప్రేమమందిర్ ఈ అన్నదానం నిర్వహించారు

విద్యార్థులకు ఖద్దరు దుస్తులు:–

తక్కువ రాబడి గలవారి 1 2 తరగతుల పిల్లలకు ఒక జత స్కూలు దుస్తులు, పాఠ్య పుస్తకాలు సరఫరా చేయాలనే ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని రద్దు చేయడం దాని స్థానంలో దుస్తులు, పాఠ్యపుస్తకాలు సరఫరా చేయడానికి నిర్ణయించడం జరిగాయి ఈ సందర్భంగా రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ డైరెక్టరు డాక్టర్ ఎం వి రాఘవరావు, తదితరోద్యోగులు ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టి రామారావును కలుసుకుని, ఈ దుస్తులకు అవసరమైన ఖద్దరు గుడ్డను తాము సరఫరా చేయగలమని, దానిని వివిధ మహిళా మండలులు దుస్తులుగా తయారు చేయగలవని వివరించి పిల్లల కోసం తయారు చేసిన ఖద్దరు దుస్తులు ఆయనకు చూపించారు ముఖ్యమంత్రి విద్యార్థులకు ఖద్దరు దుస్తులను సరఫరా చేయాలనే సూచనను ప్రశంసించారు రాష్ట్రంలో ఆరు కోట్ల రూపాయల విలువగల ఖద్దరు గుడ్డ, కోటి రూపాయల విలువగల ఖద్దరు సిల్కు గుడ్డ తయారవుతున్నదని తెలుస్తున్నది

అశ్వమేధయాగం:–

పూర్వం చక్రవర్తులు, తమ సార్వభౌమాధికారాలకు సామ్రాజ్య సమగ్రతకు చిహ్నంగా అశ్వమేదయాగం జరిపేవారు ఇప్పుడు రాజులు లేరు ప్రజలే రాజులు కనుక, అశ్వమేదార్థమూ మారింది రాజకీయ శక్తిని పరిశుద్ధం చేసి, శక్తిమంతం చేయడానికి అశ్వమేధం మేనెల 27 నుంచి జూన్ 3వ తేదీవరకు ఏడు రోజులపాటు ఎగ్జిబిషన్ మైదానంలో వైభవోపేతంగా జరిగింది దేశం నలు మూలల నుంచి ప్రజలు విశేషంగా వచ్చారు శ్రీ పండరిపురం బాళావార్ వర్క్యేడ్కర్ ప్రధాన యాజకులు ఆయనకు 20 మంది యాజ్ఞికులు సహాయపడ్డారు కాశీ వాసులగు జగద్గురు రామానుజస్వామి ఈ అశ్వమేధానికి మూలస్తంభం సుప్రసిద్ధ వేద వేదాంత శ్రౌతాగమ విద్వాంసులు, కంచి కామకోటి పీఠం ఆస్థాన విద్వాంసులు శ్రీ అగ్నిహోత్రం రామానుజ తాతాచార్యులు యాజ్ఞికమంతా నిర్వహించారు వేదం ప్రకారం అశ్వం శక్తికి రాజకీయ భావానికి సంకేతం గుర్రాన్ని వదలడ మనేది రాజకీయ సర్వాధికారానికి లక్షణం అశ్వమేద యజ్ఞం కేవలం శ్రౌత యజ్ఞం అంటే శ్రుతి - వేదంలో ప్రోక్తమయింది అశ్వమేద మంత్రాలు అన్ని వేదాలలోను వున్నాయి ఈ యజ్ఞం ప్రత్యేకతను శ్రీ అగ్నిహోత్రం రామానుజ తాతాచార్యులు వివరిస్తూ, పరిణతి చెందిన భావాలన్నీ యజ్ఞ యాగాది క్రతువుల వల్లనే కలుగుతున్నాయని, అశ్వమేదం సకల పాపక్షయకరమని, రాజకీయ అవినీతి వినాశకరమని అన్నారు యజ్ఞ ప్రారంభ దినాన ఒక గుర్రాన్ని అలంకరించి వదలారు ఇది ఎగ్జిబిషన్ మైదానం నుంచి మోజంజాహి మార్కెట్టు అఫ్‌జల్‌గంజ్, దివాన్ దేవిడీ, గాంధీ బజార్, హైకోర్టు రోడ్డు, ముస్లిజంగ్ వంతెన, బేగం బజార్, పీర్‌ఖానా, సిద్ది అంబర్ బజార్, ఉస్మాన్‌గంజ్‌లలో పర్యటించి ఎగ్జిబిషన్ మైదానం చేరింది గార్హపత్య, దక్షిణ, ఆహవనీయాలనే మూడు అగ్నులకు మూడు ప్రదాన కుండాలు నిర్మించారు ఈ కుండాలు మూడునాళ్ల వరకే నాల్గవ రోజున మహాహవనీయ, అగ్నిధుర్య అనే మరి రెండు అగ్నుల కుండాలు త్రవ్వారు గుర్రాన్ని చంపలేదు పిష్ట పశువు– పిండితో గుర్రం రూపం– చేసి దానిని విశసనం చేశారు ఈ సందర్భంలో సహస్రకుండ శ్రీ లక్ష్మీనారాయణ మహాయజ్ఞాన్ని ఏడు రోజులపాటు జరిపారు సాయంకాలాలలో రామాయణ, గీతాదులపై ఉపన్యాసాలు జరిగాయి ఈ సందర్భంలోనే సంస్కృత సమ్మేళనం, శ్రీ వైష్ణవ సమ్మేళనం, సనాతన ధర్మ సమ్మేళనం, గోరక్షా సమ్మేళనం వేద వేదాంత సమ్మేళనం, యజ్ఞ సమ్మేళనం, సనాతన హిందూ సమ్మేళనం జరిగాయి

ఉపశ్రుతి :

ఏం చేస్తున్నాడు మీ కుమారుడు?– అనడిగాను చాలాకాలం తర్వాత కనిపించిన ఒక మిత్రుణ్ణి సర్కారు బస్సులో కాజువల్ కండక్టరుగా ఉంటున్నాడు– అన్నారు ఆయన అదేమిటి అంత చదువు చదివి?– అన్నాను కంగారుగా అదే బాగుందటవాడికి జీతం రోజుకు 20 రూపాయలు టికెట్టుకు పోగా మిగిలిన చిల్లర ప్రయాణికులకు తిరిగి ఇవ్వడమనేది లేదుగదా! ఆ విధంగా రోజుకు 10 గిడతాయట కంగారెందుకు?– అన్నారు ఆ తండ్రి

–తిరుమల రామచంద్ర

Printed and Published for Nageswara Rao Estates Private Ltd , by S Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3, Editor S Radhakrishna, Phones P B X 61247, 61248 & 75667

మీ పాపాయికి
సిరిలాక్ ప్రేమను అందివ్వండి!



...మారు 4వ నెల నుంచి, మీ పాపాయికి పాలతోపాటు, ఘనపదార్థాలు కూడా అవసరమవుతాయి. బాబుకు సిరిలాక్ ప్రేమను అందించడానికి తగిన సమయం ఇదే.

పోషకాహారపు లాభం : ప్రతి సిరిలాక్ ...హారు, మీ పాపాయికి కావలసిన పోషకాహా–...మాంసకృత్తులు-కార్బోహైడ్రేట్లు-కొవ్వు-...టమిన్లు-ఖనిజాలను సమకూరుస్తుంది. మీ పాపాయి ప్రత్యేక అవసరాలకు తగినట్టు సమపాళ్లలో తయారయింది

త్వరితగతి లాభం : మీ పాపాయికి ఎప్పుడు ...కావాలంటే, అప్పుడు, సెకన్లలో సిద్ధమవుతుంది. ...లో పాలు, పంచదార ఉండనే ఉన్నాయి. ఇక, ...ముందు మరిగించి వుంచుకున్న నీటిలో ... కలపాలి-అంతే!

రుచి లాభం : మొదటి ఘన ఆహారం, కొత్త గమ్మత్తు రుచిని అనుభూతిని ఇస్తుంది. పాపాయిలకు దీని రుచి ఎంతో నచ్చుతుంది. ఇది, శుభ్రంభం కూడా. మీ పాపాయికి సమపాళ్లలో పోషకాహారాన్ని అందచేసేందుకూ, తయారీలో శుభ్రతను పాటించేందుకూ, డబ్బా మీది సూచనలను అనుసరించండి.

పెరుగుదల పట్టిక ఉచితం !
మీ పాపాయికి తన స్వంత పెరుగుదల పుస్తకం కోసం రాయండి. సిరిలాక్, పోస్టుబాక్సు-3 ...ఢిల్లీ-110008



Regd. No. H/VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

5-11, జూలై, '85